# ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక

గురువారం, మార్చి 20, 2025 | సంపుటి - 20 | సంచిక 169 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## క్షేమంగా భూమ్మీదకు సునీతా విలియమ్స్

### ఫ్లోరిడా సముద్ర జలాల్లో దిగిన డ్రాగన్ క్రూ కాప్సూల్

### వైద్య పరీక్షల కోసం తరలింపు



ఫ్లోరిడా : ఇన్నాళ్లుగా యావత్ ప్రపంచం ఎదుర్కొన్న ఉత్కంఠకు శుభం కార్డు పడింది. 9 నెలలు గా అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ సురక్షితంగా భూమి మీద దిగారు. భారత కాలమానం ప్రకారం తెల్లవారు జామున 3.27 గంటల సమయంలో వారు ప్రయాణిస్తున్న డ్రాగన్ క్రూ కాప్సూల్ ఫ్లోరిడా తీరానికి సమీపంలోని సముద్రజలాల్లో పారాషూట్‌ల సాయంతో సురక్షితంగా దిగింది. సునీతా, బుచ్‌లతో పాటు మరో ఇద్దరు వ్యోమగాములు కూడా వచ్చారు. తొలుత సునీతా, బుచ్‌ను నాసా సిబ్బంది జాగ్రత్తగా క్యాప్సూల్ నుంచి బయటకు తీసుకొచ్చారు. మిగతా 2లో

# రూ. 3,04,965 కోట్లతో తెలంగాణ వార్షిక బడ్జెట్

### ఎస్సీ సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి పెద్దపీట

### వ్యవసాయం, విద్యారంగాలకు భారీగా కేటాయింపులు

### ఆరు గ్యారెంటీలకు భరోసానిస్తూ నిధులు





### తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు
### రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
### మూల వ్యయం రూ.36,504 కోట్లు

**మూడోసారి బడ్జెట్ ప్రవేశపెడుతున్నందుకు సంతోషంగా ఉంది**

**కాంగ్రెస్ ప్రభుత్వం జవాబుదారీతనంతో పనిచేస్తుంది**

**బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపట్టించింది: భట్టి**

**2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. మొత్తం రూ. 3,04,965 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు. అలాగే 2024-25 తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లుగా ఉంది. మూల వ్యయం రూ.36,504 కోట్లుగా ఉంది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది ఫిబ్రవరిలో తొలిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అయితే ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసింది. అన్ని సంక్షేమమే తమ ధ్యేయంగా ముందుకు సాగింది. రాష్ట్రంలో రైతులకే కాకుండా ఇతర రంగాల వారికి కూడా అధిక బడ్జెట్‌ను కేటాయించినట్లు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తన ప్రసంగంలో వెల్లడించారు.**

హైదరాబాద్ : మరి ఈ బడ్జెట్‌లో ఏ రంగానికి ఎంత బడ్జెట్ కేటాయించారో చూద్దాం.. రెవెన్యూ విభాగంలో 10,954 గ్రామస్థాయి పోస్టులు, జనవరి 26 నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీప్రక్రియ మొదలు, 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, హాస్టళ్లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ చార్జీలు 200 శాతం పెంపు, ఎకరానికి రైతుభరోసా రూ.12వేలు, రైతు భరోసా: రూ. 18,000 కోట్లు. వ్యవసాయ రంగానికి : రూ.24,439 కోట్లు, రైతుకూలీ సంక్షేమానికి ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద రూ.12 వేలు, సన్నవడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నాం, ఆయిల్‌పామ్ సాగు పెంచేందుకు సబ్సిడీలు, త్వరలో 14,236 అంగన్‌వాడీల పోస్టుల భర్తీ, గృహజ్యోతి పథకంతో 50 లక్షల కుటుంబాలకు లబ్ధి, రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, నియోజకవర్గానికి కనీసం 3500 ఇళ్ల నిర్మాణం, అనుకుని హైదరాబాద్ నాలుగువైపులా శాటిలైట్ టౌన్‌షిప్‌లు, రూ.2 లక్షలలోపు రైతురుణాలు మాఫీ చేశాం, 25.35 లక్షల మంది రైతులకు 20,616 కోట్లు మాఫీ, క్రీడలు రూ.465 కోట్లు, అడవులు.. పర్యావరణం రూ.1023 కోట్లు, దేవదాయ శాఖ రూ.190 కోట్లు, హోంశాఖ రూ.10,188 కోట్లు, చేనేత రూ.371 కోట్లు, మైనారిటీ సంక్షేమం రూ.3591 కోట్లు, పరిశ్రమల శాఖ రూ.3527 కోట్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూ.774 కోట్లు, విద్యుత్ శాఖ రూ.21,221 కోట్లు, వైద్యం, ఆరోగ్యం రూ.12,393 కోట్లు, మున్సిపల్ పట్టణాభివృద్ధి 17,677 కోట్లు, నీటి పారుదల శాఖ రూ. 23,373 కోట్లు. రోడ్లు, భవనాల శాఖ రూ. 5907 కోట్లు, పర్యాటక శాఖ రూ.775 కోట్లు, ఎస్సీ సంక్షేమం రూ.40,232 కోట్లు, మిగతా 2లో



## ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

### నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది

### అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్ప

### బడ్జెట్‌పై ఘాటు విమర్శలు చేసిన కెటిఆర్

**ఒక్క మాటలో ఈ బడ్జెట్ గురించి చెప్పాలంటే.. ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌లా ఉందని అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు గుప్పించారు. నీ తెలివి తక్కువ తనం వల్ల, నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయిందని సిఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నేరుగా విమర్శలు చేశారు.మీడియా ముందు రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు. గత బడ్జెట్ సందర్భంగా చెప్పినట్లు మీ బడ్జెట్ అంచనాలకు ఎందుకు చేరుకోలేకపోయింది. నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది అంటూ విమర్శలు చేశారు..**

హైదరాబాద్ : పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది. రేవంత్ రెడ్డి అసమర్థతకు, చేతగానితనానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. వీరి అసమర్థతత, చేతకాని తనం వల్ల ఆకాశం నుంచి పాతాళం వైపు ఆర్థిక వ్యవస్థ పోతున్నదంటే కచ్చితంగా బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలి. కేసీఆర్ ఏడాదికి రూ. 40 వేల కోట్ల అప్పు జేస్తే రంకెలు వేశారు. కానీ ఇవాళ ఒక్క ఏడాదికి లక్షా 60 వేల కోట్లు- అప్పు చేసి కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఒక్క ఇటు-క పేర్చలేదు. ఒక్క గ్యారెంటీ- కూడా పూర్తిగా అమలుకు నోచుకోలేదు. ఈ బడ్జెట్‌ను చూస్తుంటే లక్షల కోట్ల అప్పు టార్గెట్ కనబడుతున్నట్టు- ఉందని కేటీ-ఆర్ పేర్కొన్నారు. తొండ ముదిరితే ఊరసవెల్లి అవుతదని పెద్దలు చెబుతారు. కానీ ఊరసవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అయితడని ఈబడ్జెట్ చూసిన తర్వాత అర్థమవుతుంది. సంక్షేమానికి సమాధి.. మిగతా 2లో

## అనర్హులకే బిపిఎల్ ప్రయోజనాలు

**రేషన్ కార్డు పాపులారిటీ కార్డుగా మారింది**

**సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు**



2

## బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం

### పొంతనలేని కేటాయింపులతో గారడీ

### 6 గ్యారంటీలకు పాతరేసేలా బడ్జెట్ రూపం

### కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు



హైదరాబాద్ : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను పరిశీలిస్తే... డొల్ల అని తేలిపోయింది. ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని తేలిపోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ఎసంజయ్ అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైందని, మొత్తంగా బడ్జెట్ తీరును విశ్లేషిస్తే... అబద్దాలు...అంకెల గారడీ...6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందన్నారు బండి సంజయ్. ఓం భూం బుష్ అంటూ మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు- స్పష్టంగా కన్పిస్తోం దన్నారు. అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు పెంచి తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్ ను సాధనంగా ఉపయోగించుకోవడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. పైగా 10 సార్లు చెబితే అబద్ధమే నిజమైతుందనే నానుడిని బడ్జెట్ లో ప్రస్తావించిన కాంగ్రెస్ ప్రభుత్వం.... మిగతా 2లో

## రైళ్లపై దాడుల్లో 7,971 కేసులు నమోదు

### ధర్మపురి అర్వింద్ ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ జవాబు

న్యూఢిల్లీ : వందేభారత్ సహా ఇతర రైళ్లపై రాళ్ల దాడులకు సంబంధించి 2023 నుంచి ఫిబ్రవరి 2025 వరకు మొత్తం 7,971 కేసు లు నమోదైనట్లు- రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. వీటికి సంబం ధించి 4,549 మందిని అరెస్టు చేశామని చెప్పారు. రాళ్ల దాడుల ఘటనల వెనక ఉన్న కారణా లను తెలుసుకోవడం కోసం నిజనిర్ధరణ కమిటీ నుంచి నివేదిక కోరిందా? అని భాజ పా ఎంపీ ధర్మపురి అర్వింద్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి ఈ సమాధానం ఇచ్చారు. 2లో

## ఎస్సీవర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం

**సిఎం రేవంత్‌ను సన్మానించిన మాదిగ సంఘాలు**

**సుప్రీం తీర్పును తొలిసారిగా అమలు చేసిందే తెలంగాణ**

**సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**



2

## పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

### గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల కేటాయింపు

### అసోంలో రూ. 10,601 కోట్ల పెట్టుబడితోయూరియా కాంప్లెక్స్

### మహారాష్ట్రలో ఆరులేన్ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణం

### కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

**పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులను కేటాయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పాడి పరిశ్రమ, ఎరువుల పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు- డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ.16,000 కోట్లకు పైగా పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.**

న్యూఢిల్లీ : కేబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. దేశంలో పాల ఉత్పత్తిని పెంచడంతో పాటు- దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద 2లో

## హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

### 2వేల మంది ఉద్యోగులతో ప్రారంభించేందుకు నిర్ణయం

### తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం

### సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ



హైదరాబాద్ : అమెరికాకు చెందిన మల్టీ నేషనల్ సంస్థ మెక్ డోనాల్డ్‌తో తెలంగాణ ప్రభుత్వం తో కీలక ఒప్పందం చేసుకుంది. సంస్థ విస్తరణలో భాగంగా మెక్ డోనాల్‌డ్ ఇండియా గ్లోబల్ ఆఫీస్ ను హైదరాబాద్ లో నెలకొల్ప నున్నట్లు ప్రకటించింది. త్వరలో 2,000 మంది ఉద్యోగులతో మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఇండియా ఆఫీసును నగరంలో ప్రారంభించనుంది. బుధవారం ఉదయం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెక్ డోనాల్డ్ ఛైర్మన్, సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కీతో పాటు సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తమ గ్లోబల్ ఆఫీస్ ఏర్పాటు-కు సంబంధించి మెక్ డోనాల్డ్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పెట్టు-బడుల ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ హైదరాబాద్లో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటంపై మిగతా 2లో

# క్షేమంగా భూమ్మీదకు సునీతా విలియమ్స్

అనంతరం వారిని వైద్య పరీక్షల కోసం స్ట్రెచ్చర్లపై తరలించారు. ఐఎస్ఎస్‌లోని సూక్ష్మస్థాయి గురుత్వాకర్షణ శక్తిలో ఎక్కువ సమయం గడిపినందుకు ఇద్దరు వ్యోమగాములు బలహీనంగా మారారని నిపుణులు చెబుతున్నారు. కండరాలు క్షీణించడం, సరిగా నిలబడలేక బ్యాలెన్స్ కోల్పోవడం వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. సునీతా విలియమ్స్ ల్యాండింగ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. ఇక సునీతా విలియమ్స్ ల్యాండింగ్‌కు సంబంధించి 2013లో వచ్చిన హాలీవుడ్ మూవీ గ్రావిటీ- సినిమాకు గుర్తుకుతెచ్చింది. 2013లో హాలీవుడ్ నుంచి వచ్చిన సైన్స్ ఫిక్షన్ చిత్రం గ్రావిటీ. ఈ సినిమాలో హాలీవుడ్ హీరోయిన్ సాండ్రా బుల్లక్ కథానాయికగా నటించగా.. అల్ఫోన్సో కారోన్ దర్శకత్వం వహించాడు. అయితే ఈ సినిమా క్లైమాక్స్‌లో సాండ్రా బుల్లక్ అంతరిక్షం నుంచి భూమికి ల్యాండ్ అయిన సన్నివేశం ప్రస్తుతం సునీత విలియమ్స్ ల్యాండింగ్‌ను గుర్తుకుతెస్తుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక ప్రాథమిక వైద్య పరీక్షల అనంతరం వారిని హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలిస్తారు. అక్కడ కొన్ని రోజుల పాటు వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిశితంగా గమనిస్తారు. వ్యోమగాముల ఆరోగ్య పరిస్థితిని నానా వైద్యులు క్షుణ్ణంగా పరిశీలించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాకే కుటుంబ సభ్యులు వారిని కలుసుకునేందుకు అనుమతిస్తారు. ఇక అంతరిక్షంలో వ్యోమగాముల అనుభవాలను కూడా నాసా రికార్డు చేయనుంది. సుదీర్ఘకాలం అంతరిక్షంలో ఉన్న సమయంలో ఎదురైన సవాళ్లు, అనుభవాలు వంటివన్నీ తెలుసుకుని నాసా అధికారులు రికార్డు చేసుకుంటారు. చివరిగా వ్యోమగాములను తమ కుటుంబసభ్యులను కలుసుకునేందుకు అనుమతి ఇస్తారు. భూమ్మీదకు వచ్చాక తాను ముందుగా కుటుంబసభ్యులతో పాటు పెంపుడు శునకాలను కూడా చూడాలనుకుంటున్నట్టు- సునీతా విలియమ్స్ ఇటీవల పేర్కొన్నారు. గతేడాది బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌకలో ఎనిమిది రోజుల అంతరిక్ష యాత్ర కోసం వెళ్లిన ఇద్దరు వ్యోమగాముల సాంకేతిక సమస్యల కారణంగా అక్కడే తొమ్మిది నెలల పాటు- చిక్కుకుపోయిన విషయం తెలిసిందే.

# రైళ్లపై దాడుల్లో 7,971 కేసులు నమోదు

ఫిబ్రవరి 2025 వరకు వందేభారత్ సహా వివిధ రైళ్లపై 7,971 రాళ్ల దాడుల ఘటనలు చోటుచేసుకున్నాయి. నిబంధనల ప్రకారం ప్రతికేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నాం. ఈ ఘటనలకు పాల్పడిన వారిలో ఇప్పటివరకు 4,549 మందిని అరెస్టు చేశాం‘ అని రైల్వే మంత్రి వెల్లడించారు. ఈ దాడుల వల్ల దెబ్బతిన్న రైళ్ల మరమ్మతుల కోసం రూ.5.79 కోట్లు- ఖర్చు చేశామన్నారు. ఈ తరహా ఘటనలు నియంత్రించేందుకు జీఆర్పీ, జిల్లా పోలీసులు, స్థానిక అధికారులతో కలిసి ఆర్పీఎఫ్ పని చేస్తోందని రైల్వే మంత్రి పేర్కొన్నారు. రాళ్ల దాడుల వల్ల కలిగే పర్యవసానాలను తెలియజేస్తూ ట్రాకులకు సమీపంలోని నివాస ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. సంఘ వ్యతిరేక శక్తులపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఇప్పటికే మార్గదర్శకాలు జారీ చేశామన్నారు. అన్ని రాష్ట్రాల్లో రాష్ట్రస్థాయి భద్రతా కమిటీలు కూడా ఏర్పాటు-చేశామన్నారు. రవాణా రంగానికి సంబంధించి హైపర్‌లూప్ అనేది ఇప్పుడే అభివృద్ధి చెందుతోన్న సాంకేతికత అని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం ఇది ప్రారంభ దశలో ఉందని, సాంకేతిక, భద్రతాపర ప్రమాణాలను అంతర్జాతీయంగా రూపొందించాల్సి ఉందని చెప్పారు. ‘హైపర్‌లూప్ ఇతర రవాణా వ్యవస్థల కంటే వేగంగా మరింత శక్తి సామర్థంతో, స్థిరంగా ఉంటుందని అంచనావేస్తున్నారు. హైపర్‌లూప్ -టె-క్నాలజీలో ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు- చేసేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ పరిధిలోని రిసెర్చ్ డిజైన్స్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్,ఐఐటీ- మద్రాస్‌తో ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేసిందని చెప్పారు. ఇందుకోసం రూ.20.89 కోట్ల నిధులను కేటాయించినట్లు- తెలిపారు. హైపర్‌లూప్ ను అయిదో రవాణా విధానంగా అభివర్ణిస్తారు. ఇది సుదూర ప్రయాణాలకు ఉద్దేశించిన హైస్పీడ్ రవాణా వ్యవస్థ. ఇందులో శూన్యంతో కూడిన గొట్టాలు ఉంటాయి. వీటిలో రైలు బోగీలను పోలిన పాడ్‌లు ప్రయాణిస్తాయి. ఈ విధానంలో మ్యాగ్నెటిక్ లెవిటేషన్ సాంకేతికతను ఉపయోగిస్తారు. ఫలితంగా పాడ్‌ల దిగువ భాగం.. పట్టాలను తాకకుండా దాదాపు అంగుళం మేర గాల్లో ఎగురుతుంటాయి. దీనికితోడు ఇవి ప్రయాణించే గొట్టాల్లో గాలి దాదాపుగా లేకపోవడం వల్ల రాపిడి, వాయు నిరోధకతకు తావుండదు. గంటకు వెయ్యి కి.మీ. వేగాన్ని ఈ పాడ్‌లు అందుకునే వీలుందని వివరించారు.

# ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్ : ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఎస్సీ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపాయి. వర్గీకరణ పోరాటంలో అమరులైన వారికి నివాళిగా 2 నిముషాలు మౌనం పాటించారు సీఎం, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు. పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రికి మాదిగ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేసినందుకు అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం రేవంత్ కి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. నన్ను ఒక్కడినే కాదు.. రాహుల్ గాంధీని... కేబినెట్ ని అభినందించాలి.. రాహుల్ గాంధీ నేనున్న అని చెప్పడంతో ధైర్యం వచ్చింది.. దామోదర రాజనర్సింహ కేబినెట్ సబ్ కమిటీ- ఛైర్మన్ తీసుకో అంటే నాకు వద్దు అన్నారు.. నా పనే నేను ఎక్కువ చేసుకున్న అనుకుంటారు అని వద్దన్నారు.. 199 పేజీల విశ్లేషణ ఇచ్చారు కమిషన్ ఛైర్మన్. ఇప్పటి వరకు ఉద్యోగాలు రాని.. వర్గాలను కూడా గుర్తించాం.. ఇప్పుడు తొమ్మిది కాదు..పావు తక్కువ పది మీ రిజర్వేషన్. ఇది ఎవరికి వ్యతిరేకం కాదు.. మీకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడం.. నేను ఉన్న కాబట్టి వేగంగా సుప్రీం కోర్టు తీర్పు అమలు చేశా.. నాకు మొదటి నుండి మాదిగ పిల్లలే నా వెంట ఉన్నారని అన్నారు. మీకు సహనం ఎక్కువ.. పదేళ్లు వేచి చూశారు.. నాకు అవకాశం ఇచ్చారు.. సుప్రీం కోర్టులో కేసులు వాయిదా పడుతున్నాయి.. అందుకే నేనే మంచి అడ్వకేట్ నీ పెట్టి- పంపిన.. మందకృష్ణతో నాకేం విభేదం లేదు.. కానీ ఆయన నా కంటే... కిషన్ రెడ్డిని ఎక్కువ నమ్ముతున్నాడు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ఇప్పటి వరకు అమలు చేయలేదు.. మీ జాతికి న్యాయం చేయాలని అనుకున్న.. బిల్లుకు ప్రాసెస్ ఉంటది.. అందుకే పకడ్బందీగా చేశాం.బిల్లు అమల్లోకి వచ్చేంత వరకు నోటిఫికేషన్ ఇవ్వను అని చెప్పినా.. ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు.. పదేళ్లు నాతో జాతి నడుస్తుంది.. పొలం కాదా మీకు.. మాకే కదా సంబంధం.. మార్చిపోతమా.. ఓయూకి వీసీ ఇచ్చినా.. బాసర ఐఐటీకి వీసీగా మాదిగకు అవకాశం ఇచ్చాం.. ఉస్మానియా ప్రిన్సిపాల్ మాదిగ నీ వేశాం.. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మన అమ్మాయే.. మా వాళ్ళను పక్కన పెట్టీ కూడా మీకు అవకాశం ఇచ్చిన.. మీకు అన్యాయం అయ్యింది అని.. అవకాశం ఇచ్చాం..ఇవాల్టి తో ఐపోలేదు. నేను ఉన్నంత వరకు మీ వాడే కుర్చీలో ఉన్నాడు అనుకోండి.. నాకు పేరు తప్పా.. ఇంకేం ఆలోచన లేదు.. చిలక్కి చెప్పినట్టు- చెప్పినా.. చింత స్వామి నాకు కాలేజి నుండి తెలుసు.. ఆవేశం తగ్గించి..ఆలోచన పెంచుకోండి. బుడగ జంగాలు ఇండ్లు ఇచ్చే బాధ్యత నాది.. కొంత ఆలస్యం అవ్వచ్చు..ఓపిక గా ఉండండి.. మీరు ఎవ్వరితో కొట్లాడకండి.. మీకేం కావాలో చేయాలో చేయడానికి మేము ఉన్నాం. ఇకపై వరుసగా నోటిఫికేషన్ లు.. పిల్లల్ని చదివించండి.. రాహుల్ గాంధీ కోసం ఓ సభ పెట్టండి.. మీరు ధర్మ యుద్ధం సభ పెట్టినప్పుడు నేను అండగా ఉన్న.. మీరు కూడా అండగా ఉండండి.. అభినందన కంటే గాంధీ కుటు-ంబానికి ఏం కావాలి అని ఉండదు‘ అని సీఎం రేవంత్ అన్నారు.

# రూ. 3,04,965 కోట్లతో తెలంగాణ వార్షిక బడ్జెట్

ఎస్టీ సంక్షేమం రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమం రూ.11,405 కోట్లు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రూ. 31605 కోట్లు, మహిళా శిశుసంక్షేమం రూ.2862 కోట్లు, పశుసంవర్ధక శాఖ రూ.1674 కోట్లు, పౌరసరఫరాల శాఖ రూ.5734 కోట్లు, విద్యాశాఖ రూ.23,108 కోట్లు . 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టారు. మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు భట్టి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా.. పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాళల్లో రంగరించి జోడు గుర్రాల తరహాలో సుపరిపాలన రథాన్ని పరుగులు పెట్టించడంతో సఫలీకృతమయ్యామన్నారు. అంబేద్కర్ సూచనలను అనుసరిస్తూ ప్రజాపాలన చేస్తున్నామన్నారు. అధికారాన్ని హోదాగా భావించకుండా ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. గత పదేళ్లలో విధ్వంస పాలన సాగిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. తమ ప్రభుత్వంపై నిరాధార విమర్శలు చేస్తున్నారన్నారు. సొంత మీడియాలో అబద్ధపు వార్తలతో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు వాస్తవాలను తెలియజేయడం తమ బాధ్యత అని చెప్పుకొచ్చారు. సమ్మిళిత అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్నామని మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వరి బోనస్ కింద రూ.1,206 కోట్లు చెల్లించామన్నారు. ధాన్యం కొనుగోళ్లకు రూ.12,511 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. త్వరలో 14,236 అంగన్వాడీ పోస్టుల భర్తీ చేస్తామని ప్రకటించారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చామని. విద్యావ్యవస్థ బలోపేతానికి యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని తీసుకొస్తున్నామన్నారు. 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని.. కులమతాలతో సంబంధం లేకుండా ఇంటిగ్రేటెడ్ సూళ్లలో బోధన ఉంటుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఉండనున్నట్లు తెలిపారు. ప్రతి సాయంత్రం విద్యార్థులకు స్నాక్స్ పథకం అమలులోకి తీసుకొస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల కోసం రూ.11,600 కోట్లు కేటాయిస్తున్నట్లు మంత్రి భట్టి వెల్లడించారు.

# ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

అభివృద్ధికి అడ్రస్ గల్లంతు.. ప్రజలకు ఇచ్చిన హామీలకు ఘోరీ కట్టి.. పార్టీ కార్యకర్తలకు మాత్రం వీళ్ల అబ్బ సొత్తు.. పప్పుబెల్లం లాగా 6 వేల కోట్లు- పంచి పెడుతారట. కార్యకర్తలకు ఇస్తామంటే చూస్తూ ఊరుకోవడానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరు. పప్పుబెల్లంలాగా పంచి పెడుతామంటే.. అది యువ వికాసం కాదు కాంగ్రెస్ వికాసం అయితది అని కేటీఆర్ మండిపడ్డారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ విమర్శలు గుప్పించారు. బడ్జెట్‌లో తెలంగాణ ఆడబిడ్డకు తీరని అన్యాయం చేశారని ఆయన అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ-లు గోవిందా అని అర్థమైందని పేర్కొన్నారు. ఏడాది దాటిన ఉద్యోగాల ఊసే లేదని.. బిఆర్ఎస్ హయాంలో వచ్చిన నోటిఫికేషన్లు తామే ఇచ్చినట్లు- కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2వేలు, రూ.4వేలు పెన్షన్లు ఇస్తామన్న పాతరేశారని మండిపడ్డారు. కులగణన సర్వే పేరుతో వెనుకబడిన వర్గాలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎజెండా నెరవేర్చాల్సిన సమయం 40 శాతం గడిచిపోయిందని గుర్తు చేశారు. ప్రభుత్వం అందమే సక్కగా లేదు కానీ.. అందాల పోటీ-లు పెట్టేందుకు సిద్ధమవుతున్నారని విమర్శించారు. రంకెలు కాదు రేవంత్ రెడ్డి.. అంకెలు ఎక్కడ పోయినాయి అని ప్రశ్నించారు. ఆకాశం నుంచి బడ్జెట్ పాతాళానికి పడిపోతుందని.. పాలన చేతకాని ప్రభుత్వం.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.

# బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం

అదే ఒరవడిని కొనసాగించడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఆచరణకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్ ఇదని, 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారని ఆయన విమర్శించారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు- తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం భారీగా పెరిగినట్లు- బడ్జెట్ లో గొప్పలు చెప్పిన ప్రభుత్వం... అప్పుల వివరాలను కూడా బడ్జెట్ లో పొందుపరిచి ఒక్కో తెలంగాణ పౌరుడిపైనా, చివరకు పుట్టబోయే బిడ్డపైనా ఎంత అప్పు భారం ఉందో వాస్తవాలను వివరిస్తే బాగుండేదని ఆయన వ్యాఖ్యానించారు. మేనిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొన్న హామీలను పూర్తిగా గాలికొదిలేసినట్లు- ఈ బడ్జెట్ తో తేటతెల్లమైంది. మహిళలకు నెలనెలా రూ.2,500లు, తులం బంగారం, స్కూటీ- ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ గత బడ్జెట్ లోనూ నయాపైసా కేటాయించలేదు. ఈ బడ్జెట్ లోనూ ఆ ప్రస్తావన తీసుకురాకపోవడం దుర్మార్గం. 2 లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు నెలనెలా రూ.4 వేల నిరుద్యోగ భ్రుతి ఇచ్చే అంశంపై బడ్జెట్ లో కేటాయింపులు జరపకపోవడం సిగ్గు చేటు-. ఇక విద్యా భరోసా ప్రస్తావనే లేదు. వృద్ధుల పెన్షన్ పెంపును ప్రస్తావించకుండా వారిని గాలికొదిలేసింది. నేటి బడ్జెట్ కేటాయింపులను చూస్తుంటే...కాంగ్రెస్ తిరోగమమన పాలనకు నిలువుటద్దం ఈ బడ్జెట్ అని తేలిపోయింది. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న 420కిపైగా హామీల్లో 10 శాతం కూడా అమలయ్యే అవకాశం కన్పించడం లేదన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 91 వేల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆచరణలోకి వచ్చేసరికి రూ.2 లక్షల కోట్లు- కూడా ఖర్చయిన దాఖలాల్లేవు. కోతలు కోయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్ ను మించిపోయింది. గతంలో దళిత బంధు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం 2023లో రూ.17 వేల కోట్లకు పైగా కేటాయించినా....ఆచరణలో మాత్రం నయాపైసా ఖర్చు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే దారిన నడుస్తోంది. గత బడ్జెటట్ లో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున నిర్మిస్తామని పేర్కొంటూ ఇందిరమ్మ ఇండ్ల కోసమే రూ.7,500 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఆచరణలోకి వచ్చే సరికి నయా పైసా ఖర్చు చేయలేదు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యలేదు. గత ఆర్థిక సంవత్సరంలో వైద్య రంగం అస్తవ్యస్తంగా మారింది. ఆసుపత్రుల్లో మందులిచ్చే పరిస్థితి లేదు. నేతన్నలను పూర్తిగా వంచించేలా బడ్జెట్ లో కోత విధించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం ఏర్పాటు- ఊసు లేదు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం స్విగ్గీ, జొమాటో, అమెజాన్ వంటి సంస్థల్లో పనిచేసే గిగ్ వర్కర్స్ కు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని నిర్ణయిస్తే.... తెలంగాణలో గిగ్ వర్కర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు- చేసి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకపోవడం సిగ్గు చేటు-. ఇక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఈ బడ్జెట్ లో పూర్తిగా విస్మరించింది. ఉద్యోగుల డీఏలు, పెండింగ్ సమ్యలు, పీఆర్సీ ప్రస్తావనే లేదన్నారు. కులగణన పేరుతో బీసీ రిజర్వేషన్లలో కోత విధించిన పార్టీ బడ్జెట్ కేటాయింపుల్లోనూ బీసీ కులాల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో దళితులకు రూ.12 లక్షల చొప్పున ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ... బడ్జెట్ లో కనీసం ఆ ప్రస్తావన కూడా తీసుకురాకపోవడం సిగ్గు చేటన్నారు. తెలంగాణలో వైద్య, విద్యా రంగాల దుస్థితి దారుణంగా ఉంది. సర్కారీ ఆసుపత్రుల్లో సూది, మందులు, కాటన్ కూడా లేక అల్లాడుతుంటే నిధులు పెంచకుండా పేద రోగులను గాలికొదిలేసింది. ఎన్నికల్లో విద్యకు పెద్ద ఎత్తున కేటాయింపులు చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ నేతలు బడ్జెట్ కేటాయింపులను చూస్తే పొంతనే లేదు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారు. రైతు సంక్షేమ రాజ్యంగా మారుస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నేతలు... రైతు రాబందు రాజ్యంగా మార్చేలా బడ్జెట్ కేటాయింపులు చేయడం దుర్మార్గం. 20 లక్షల మందికి పైగా రైతులకు నేటికీ రుణమాఫీ కాలేదు. అయినప్పటికీ బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకుండా రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది రైతు కుటు-ంబాలను దారుణంగా వంచించింది. కోటి మంది రైతు కూలీలకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం ఇస్తామని హామీనిచ్చిన ప్రభుత్వం.... వాటికి కేటాయింపులు జరపకపోగా సిగ్గు లేకుండా అబద్దాలను వల్లించడం దారణం అన్నారు. ఆదాయ, వ్యయాలను చూస్తుంటే అప్పులు చేయడం, ఆస్తులు అమ్మడం తప్ప మరో మార్గం లేదన్నట్లు-గా కాంగ్రెస్ పాలన మారింది. కేసీఆర్ ప్రభుత్వం ఏటా రూ.67 వేల కోట్ల అప్పు చేస్తే... రేవంత్ రెడ్డి ప్రభుత్వం 15 నెలల్లోనే రూ.1.58లక్షల కోట్లు అప్పు తీసుకురావడాన్ని చూస్తుంటే..... అప్పులు చేయడంలో, ఆస్తుల అమ్మడంలో, దివాళా తీయడంలో, ప్రజలపై భారం మోపడంలో, అబద్దాలను ప్రచారం చేయడంలో, అవినీతి, దోపిడీలో కేసీఆర్ ప్రభుత్వాన్ని మించిపోయినట్లు- కన్పిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 6 గ్యారంటీల అమలు కోసం ఈ బడ్జెట్ లో కేటాయింపులను చేసేలా సవరణలు చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. అట్లాగే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులకు, వాస్తవిక ఖర్చు వివరాలతోపాటు- కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది బడ్జెట్ కేటాయింపులు, వాస్తవిక ఖర్చు వివరాలను ప్రజల ముందుంచాలని కోరుతున్నామని బండి సంజయ్ అన్నారు.

# హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ తమ రాష్ట్రంలోనే స్థాపించాలని పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న సందర్భంలో మెక్ డోనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టు-బడులకు గమ్యస్థానంగా ఎంచుకోవడం గర్వంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గత 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. సంస్థకు అవసరమైన శిక్షణ నైపుణ్యమైన ఉద్యోగులను నియమించుకునేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ- సేవలు వినియోగించుకోవాలని సూచించారు. యూనివర్సిటీ-ని స్కిల్ జోన్ గా ఉపయోగించుకుని, ఇక్కడ శిక్షణ పొందిన వారికి గ్లోబల్ ఆఫీస్ లోనే కాకుండా, దేశ విదేశాల్లో తమ ఆఫీసులు, అవుట్ లెట్లలో ఉద్యోగాలు కల్పించాలన్నారు. మెక్ డోనాల్డ్‌కు అవసరమైన మొత్తం వ్యవసాయ ఉత్పత్తులను స్థానిక రైతులు సమకూర్చేలా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. దీంతో రైతుల ఆదాయం పెరుగుతుందని, రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. బెంగళూరు లాంటి ఇతర సిటీలతో పోలిస్తే హైదరాబాద్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో పాటు- మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన జీవన ప్రమాణాలున్నాయని మెక్ డోనాల్డ్ సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కి అన్నారు. అందుకే హైదరాబాద్ ను తమ గ్లోబల్ ఇండియా ఆఫీస్ సెంటర్ గా ఎంచుకున్నట్లు- చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మెక్ డోనాల్డ్ నిర్వహిస్తున్న కమ్యూనిటీ- అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. తదుపరి సంప్రదింపులు, ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలోనూ ఇటు-వంటి కార్యక్రమాలను చేపడుతామన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 38 మెక్ డోనాల్డ్ ఔట్‌లెట్లు- ఉన్నాయి. ప్రతి ఏడాది మరో 3 లేదా 4 కొత్త ఔట్‌లెట్లను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయి. కొత్తగా గ్లోబల్ ఇండియా ఆఫీసు ఏర్పాటు-తో రాష్ట్రంలోని యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, మెక్ డోనాల్డ్ సీఈవోతో పాటు- గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు స్కై ఆండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బ్యానర్, గ్లోబల్ ఇండయా హెడ్ దేశాంత కైలా పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ

హైదరాబాద్ : తెలంగాణ బడ్జెట్ లో ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చెప్పిన మాటలే చెప్పడం తప్ప.. అందులో ఎలాంటి నిజాలు లేవన్నారు. ప్రభుత్వం కట్టిన అప్పు 30 వేల కోట్ల రూపాయలు మాత్రమే.. కానీ, లక్ష 40,000 కోట్లు- అప్పు కట్టినమని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు.. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి 4, 37,000 కోట్ల రూపాయల అప్పు ఉంది.. కానీ, ఏడు లక్షల కోట్ల అప్పు అని కేసీఆర్ ప్రభుత్వంపై నిందలు వేశారు.. బడ్జెట్ బుక్ లో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినవన్నీ అబద్ధాలని తేలింది అని కవిత మండిపడ్డారు.

# పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

రూ.3,400 కోట్ల నిధులు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. అలాగే.. అస్సాంలోని నమ్రూప్‌లో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో కొత్త బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా-యూరియా కాంప్లెక్స్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. బ్రహ్మపుత్ర వ్యాలీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలోని ఈ ప్రాజెక్ట్ ఏటా 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఎరువుల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి ఈశాన్య ప్రాంతంలోని రైతులకు సకాలంలో ఎరువులు అందేందుకు ఇది ఉపయోగపడుతోందన్నారు. పగోట్‌ను మహారాష్ట్రలోని చౌక్‌తో అనుసంధానించడానికి రూ.4,500 కోట్ల పెట్టుబడితో 6 లేన్ల యాక్సెస్-కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైస్పీడ్ నేషనల్ హైవే నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని పేర్కొన్నారు. యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయని కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు జరుగుతున్నాయని వివరించారు. తద్వారా లావాదేవీల్లో చార్జీలను భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు. రూ.1,500 కోట్లు ఇన్సెంటివ్ రూపంలో చిన్న లావాదేవీలకు చార్జి లేకుండా చేస్తున్నామన్నారు. మరోవైపు మహారాష్ట్రలో రూ.4,500. 62 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు వెల్లడించారు.ఈ రహదారి సరకు రవాణాలో ఎంతో ప్రయోజనకార ప్రాజెక్టుగా మారనుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# అనర్హులకే బిపిఎల్ ప్రయోజనాలు

న్యూఢిల్లీ : రేషన్ కార్డుల అంశంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. రేషన్ కార్డు పాపులారిటీ కార్డుగా మారిందని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హులకు రేషన్ కార్డులు అందడం లేదని సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. తలసరి ఆదాయం పెరుగుతుందని చెప్పే రాష్ట్రాలు కూడా బీపీఎల్ కుటుంబాలు ఎక్కువ ఉన్నాయని చెబుతాయని ధర్మాసనం పేర్కొంది. పేదలకు న్యాయం చేస్తున్నామని చెప్పుకునేందుకే రాష్ట్రాలు రేషన్ కార్డుల లెక్కలు చెబుతున్నాయని.. వాస్తవానికి మాత్రం పేదలకు రేషన్ ఫలాలు అందడం లేదని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అనర్హులే ఎక్కువగా బీపీఎల్ ప్రయోజనాలు పొందుతున్నారని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల రేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది.

# హైకోర్టులో సిఎం రేవంత్, కెటిఆర్‌లకు ఊరట

## ఇరు నేతలపై నమోదైన కేసుల కొట్టివేత

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నార్సింగి పోలీస్ స్టేషన్‌లో 2020 మార్చిలో నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. జన్వాడ ప్రాంతంలో డ్రోన్ ఎగురవేశారంటూ రేవంత్ రెడ్డి సహా మరికొందరిపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. అదే సమయంలో, పోలీసులు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, ఈ కేసును ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది కోర్టులో వాదిస్తూ, జన్వాడ ఏరియా నిషిద్ధ ప్రాంతం కాదని స్పష్టం చేశారు. పోలీసులు అనవసరంగా ఈ కేసును నమోదు చేశారని తెలిపారు. పైగా, ఈ కేసులో రేవంత్ రెడ్డిపై తప్పుడు సెక్షన్లు ప్రయోగించారని వాదించారు. ప్రభుత్వ అభిప్రాయాన్ని వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కూడా, డ్రోన్ ఎగురవేసిన ప్రాంతం నిషిద్ధ జాబితాలో లేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తరఫు వాదనలను పరిశీలించిన హైకోర్టు, 2020 మార్చిలో నార్సింగి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో రేవంత్ రెడ్డికి అనుకూలమైన తీర్పు లభించిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొన్నారు. కేసు కొట్టివేతతో, 2020లో నమోదైన వివాదం ముగిసినట్టయింది. ఇకపోతే మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పై నమోదైన కేసును కూడా హైకోర్టు కొట్టివేసింది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసుపై విచారణ జరిపిన హైకోర్టు, ఇరువురి వాదనలు పరిశీలించి ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ కీలక తీర్పు ఇచ్చింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ కేటీఆర్‌పై కేసు నమోదు జరిగింది. ఈ వ్యవహారంపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే, ఈ కేసులో సరైన ఆధారాలు లేవని, రాజకీయ కోణంలో దీనిని చూచితే సబబుగా ఉండదని కేటీ-ఆర్ తరఫు న్యాయవాదులు కోర్టులో వాదించారు. హైకోర్టు విచారణ సందర్భంగా, ఇరువురి వాదనలను పరిగణనలోకి తీసుకుంది. కేసు నమోదైన తరహా, అందులో పేర్కొన్న సెక్షన్లను సమీక్షించిన తర్వాత, ఈ కేసును కొనసాగించాల్సిన అవసరం లేదని హైకోర్టు తేల్చింది. దీంతో, సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో కేటీఆర్‌కు ఊరట లభించింది.

# అబద్దాలతో నిండిన బడ్జెట్



## వాస్తవ విరుద్ధంగా కేటాయింపులు
## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్ : తెలంగాణ బడ్జెట్‌పై మాజీమంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు మేలు చేసేలా కాకుండా, పూర్తిగా అబద్దాలతో నిండిన బడ్జెట్‌గా ఆయన అభివర్ణించారు. అసెంబ్లీలో భట్టి విక్రమార్క ప్రసంగాన్ని విమర్శిస్తూ, అది బడ్జెట్ ప్రసంగంలా కాకుండా రాజకీయ ప్రసంగంలా మారిపోయిందని అన్నారు. హరీష్ రావు ప్రకారం, బడ్జెట్‌లో పేర్కొన్న అనేక విషయాలు నిజాలకు విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా, వడ్డీ లేని రుణాల విషయాన్ని ప్రస్తావిస్తూ, కోటి మంది మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామన్నది పూర్తిగా అబద్ధమని, అసలు వాస్తవం ఏమిటంటే 5 లక్షల రూపాయల వరకు మాత్రమే వడ్డీ లేని రుణం అందుబాటు-లో ఉందని తెలిపారు. అలానే, స్టిచింగ్ చార్జీల విషయంలో కూడా ప్రజలను మభ్యపెట్టే విధంగా ప్రకటించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.75 మాత్రమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్న విమర్శను ఖండించిన హరీష్ రావు, తమ హయాంలో 20 లక్షల మందికి రేషన్ కార్డులు మంజూరు చేశామని, ఇది ప్రభుత్వ రికార్డుల ద్వారా స్పష్టమవుతోందన్నారు. హరీష్ రావు మహాలక్ష్మి పథకాన్ని ప్రస్తావిస్తూ, బడ్జెట్‌లో మహిళలకు రూ.2,500 ఇవ్వబోతున్నామని చెప్పినా, అసలు దీనిపై ఎలాంటి స్పష్టత లేదని అన్నారు. అంతేగాక, ఈ బడ్జెట్‌లో అందాల పోటీ-ల కోసం రూ.250 కోట్లు- కేటాయించారని ఎద్దేవా చేశారు. పింఛన్లను రూ.4,000 చేయలేదని, అలాగే లక్ష మంది లబ్ధిదారులను తొలగించారని హరీష్ రావు ఆరోపించారు. అదేవిధంగా, ప్రభుత్వం రైతులకు పూర్తిగా రుణమాఫీ చేశామని చెప్పినా, వాస్తవానికి ఎక్కడా అమలు చేయలేదని తెలిపారు.హరీష్ రావు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రస్తావిస్తూ, రాష్ట్ర స్థూల ఉత్పత్తి తగ్గిపోయిందని, ప్రభుత్వం దివాళా తీసినట్టు-గా ఉందని విమర్శించారు. మద్యం ఆదాయం ద్వారా రాష్ట్రానికి రూ.50,000 కోట్లు వస్తున్నాయని చెప్పిన హరీష్ రావు, తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చేస్తారా అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## లిమానభంగం కేసులో నిందితుడికి జైలు శిక్ష, జరిమానాలి



భూపాలపల్లి, మార్చి -19:(ది క్రైమ్ న్యూస్) : 2019 సంవత్సరం జనవరి 19 వ తారీకున అడవి ముత్తారం మండలం మహబూబ్ పల్లి గ్రామములో వివాహిత మహిళ తన భర్త పనిమీద వరంగల్ కు పోగా ఆమె ఒంటరిగా తన ఇంట్లో నిద్ర పోతుండగా రాత్రి సుమారు 10 గంటల సమయములో అదే గ్రామస్తుడు అయిన అర్నేని నరేష్ %ం/శీ% మాంతయ్య అన తను ఆమె ఇంట్లోకి ప్రవేశించి నిద్రపోతున్న మహిళను బలవంతంగా మానభంగం చేసినాడు. ఆమె అరువగా అరుపులు విని ఆమె అత్తామామలు, మరిది రాగా వారి రాకను గమనించి నిందితుడు పారిపోయినాడు ఆమె భర్త వచ్చిన తర్వాత జరిగిన విషయం చెప్పి అడవి ముత్తారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి %ూ×% వెంకటేశ్వర్ రావు నిందితుని పై మానబంగం కేసు నమోదు చేసినారు తదుపరి అప్పటి కాటారం %జ×% ఎడ్ల మహేష్ గారు నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినారు. తర్వాత సరిమైన సాక్షాదారాలతో నిందితునిపై చార్జీట్ ఫైల్ చేసినారు, కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ గారు వాదనలు వినిపించి నారు, కోర్టు లైజన్ ఆఫీసర్ గాండ్ల వెంకన్న %ూూ×% ఆధ్వర్యంలో కోర్టుడ్యూటీ ఆఫీసర్స్ %ఖ%. రమేష్ %ూూ% అడవిముత్తారం మరియలు '%ఖ%. వినోద్ %ూూ% పలిమెల గార్లు సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా వాదనలు విన్న జిల్లా ప్రదాన న్యాయమూర్తి శ్రీ %ూ%. నారాయణబాబు గారు నిందితునిపై నేరం రుజువు అయినందున నిందితుడు కి 10 సంవత్సరాల ఆరు నెలలు కారాగార శిక్ష మరియు 1500 రూపాయలు జరిమాన విదిస్తూ తీర్పు ఇచ్చారు. ఇట్టి కేసులో నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన ప్రస్తుత కాటారం %ఋూ% రాంమోహన్ రెడ్డి, ప్రస్తుత కాటారం %జ×% నాగార్జునరావు, ప్రస్తుత అడవిముత్తారం %ూ×% మహెందర్ కుమార్ మరియు అప్పటి దర్యాప్తు అధికారులను భూపాలపల్లి %ూూ% శ్రీ కిరణ్ ఖరే గారు అభినందించారు.

## రాచకొండ పోలీసుల భారీ ఆపరేషన్
### చిన్ని పిల్లల విక్రయ ముఠా అరెస్ట్

హైదరాబాద్ : చిన్నపిల్లల విక్రయాలకు సంబంధించి భారీ అంతరాష్ట్ర ముఠాను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 9 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. అంతేకాకుండా, దత్తత తీసుకున్న 18 మంది పిల్లలను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠా పిల్లల అక్రమ విక్రయాల్లో కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల అనుసంధానంలో ముఠాలో ప్రధానంగా అమూల్య అనే మహిళ కీలకంగా వ్యవహరించినట్లు- నిర్ధారణ అయ్యింది. ఈ ముఠా 10 మంది చిన్నారులను అక్రమంగా విక్రయించింది. ఇంకా, అమూల్యతో పాటు- దీప్తి అనే మహిళ కలిసి మరో 8 మందిని అమ్మినట్లు- పోలీసులు గుర్తించారు. మగ శిశువులను ...4లక్షలు,- ...6లక్షల మధ్య అమ్మకాలు జరిపారు.ఇప్పటివరకు 25 మంది శిశువుల అమ్మకాలు జరిగాయి. ఇందులో 16 మందిని ఇప్పటికే రెస్క్యూ చేయగా, ఇంకా 9 మంది చిన్నారులను కాపాడాల్సి ఉంది. ముఠాలో కీలక నిందితురాలిగా అమూల్య పేరు నిలిచింది. ఆమె అసలు ఆశా వర్కర్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం ఆజంపురా యూపిహెచ్సీలో విధులు నిర్వహిస్తోంది. ఈ చిన్నారుల దత్తత లీగల్ ప్రాసెస్ ద్వారా జరగలేదు. చట్ట విరుద్ధంగా అక్రమ లావాదేవీల ద్వారా పిల్లలను విక్రయించారని పోలీసులు తెలిపారు. జువెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం, దత్తత పక్రియ ఆన్‌లైన్లో నమోదు చేసి, ప్రభుత్వ అనుమతితో మాత్రమే జరగాలి. కానీ, ఈ ముఠా ఆ విధంగా కాకుండా అక్రమ మార్గాల్లో చిన్నారుల విక్రయాలను కొనసాగించింది. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి చిన్నారులను సేకరించారు. తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విక్రయించారు. ఈ కేసుపై పోలీసులు ఇంకా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. చిన్నారుల అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సింగరేణి జీఎం కార్యాలయం ఎదుట "ఇఫ్టు" ధర్నా

యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్) సింగరేణి రామగుండం రెండవ ఏరియా జీఎం కార్యాలయం ఎదుట, ఐఎఫ్టియు అనుబంధ సింగరేణి






కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సభ్యులు బుధవారం ధర్నా చేపట్టారు. సాయంత్రం స్థానిక యూనియన్ కార్యాలయం నుండి బయలుదేరిన కాంటాక్ట్ కార్మికులు జీఎం కార్యాలయానికి చేరుకుని కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద ధర్నా కు దిగారు. కాంటాక్ట్ కార్మికుల ఆందోళన సమాచారం అందుకుని, యాజమాన్యం పక్షాన ప్రధాన ద్వారం వద్దకు వచ్చిన ఏరియా డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్ కు, ఆందోళనకు నాయకత్వం వహించిన ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎ. వెంకన్న, ఉపాధ్యక్షులు ఈ. నరేష్, బి. అశోక్ లు కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాన్ని, అమలు చేయాల్సిన న్యాయమైన హక్కులతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. కాంట్రాక్టు కార్మికులకు సీఎం పిఎఫ్ చిట్టిలను వెంటనే ఇవ్వాలని, హై పవర్ వేతనాలు చెల్లించాలని, నర్సరీ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు అమలు చేయాలని, విధులకు గైర్హాజరు అయిన కార్మికుల వేతనల నుండి కోత విధించే విధానాన్ని నిలిపివేయాలని, కార్మిక వర్గ వ్యతిరేక సర్క్యులర్లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా ఈ ఆందోళన కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మిక సంఘం డి. బుచ్చమ్మ, వి. రాజ నర్స్, శారద, నిర్మల, మేరీ, పద్మ, కాంతయ్య ,పోచయ్య, గట్టయ్య సభ్యులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్,జమ్మికుంట మున్సిపల్ కమిషనర్‌లను,సిబ్బందిని అభినందించిన ప్రణవ్..

- ఆస్తి పన్ను వసూళ్లలో రాష్ట్రంలోనే రికార్డు
- జమ్మికుంటకు మొదటి స్థానం,హుజూరాబాద్ కు రెండవ స్థానం.
- కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మరో రికార్డు.
- ఇదే పంథాను పథకాల అమలు,సంక్షేమ పథకాల్లో కొనసాగించాలని కోరిన ప్రణవ్..




హుజూరాబాద్ మార్చి 19 (ది క్రైమ్ న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జమ్మికుంట,హుజురాబాద్ మున్సిపాలిటీలు మరో రికార్డును సొంతం చేసుకున్నాయి.ఆస్తి పన్ను వసూలు విషయంలో జమ్మికుంటకు మొదటి స్థానం రాగా,హుజురాబాద్ కు రెండవ స్థానం వచ్చింది,దీనిపట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ జమ్మికుంట,హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్లను అదేవిధంగా మున్సిపల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిచారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల విషయంలో ఇదే పంథాను కొనసాగిస్తూ సంక్షేమం విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు.ప్రజలకు,ప్రభుత్వానికి జవాబుదారీతనంగా ఉంటూ మరింత భాద్యతగా ఉండాలని కోరారు.రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రత్యేక చొరవ తీసుకోవాలని దానికోసం ఇప్పటినుండే ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను కోరారు.

## వేసవిలో మొక్కల సంరక్షణకు చర్యలు

జనగామ : గత హరితహారంలో నాటిన మొక్కలను కాపాడుకుంటూ వచ్చే హరితహారం కార్యక్రమం కోసం సిద్దంగా ఉండాలని అధికార యంత్రాంగానికి జిల్లా డిఆడిఎ అధికారులు సూచించారు. ఎగువప్రాంత జనగామ జిల్లాలో మొక్కల సంరక్షణ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని పెద్దఎత్తున నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. గతేడాది నాటిన మొక్కలు ఎండిపోకుండా కాపాడాలనిఅన్నారు. స్థానిక అధికారులు వాటి రక్షణ బాధ్యతలు తీసుకోవాలన్నారు. మొక్కల సంరక్షణ కమిటీలు మండల, డివిజన్ స్థాయిలలో ఉంటాయన్నారు. జాతీయ రహదారి వెంట నాటిన మొక్కల సంరక్షణకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కమిటీలు వేయనున్నామని తెలిపారు. జనగామ జిల్లాలో తెలంగాణకు హరితహారం పథకంలో భాగంగా ఈఏడాది పెద్దఎత్తున మొక్కలు నాటాలని, గతంలో నాటిన ప్రతీ మొక్కను సంరక్షించుకునే దిశగా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు తగిన సూచనలు చేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నర్సరీల్లో మొక్కల పెంపకానికి అటవీశాఖ, డీఆర్‌డీఏ నర్సరీల్లో మొక్కల వివరాలపై సమీక్షించారు. జిల్లాలో మొక్కలు నాటేందుకు అవసరమైన ప్రదేశాలను సకాలంలో గుర్తించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదేవిధంగా గృహ నిర్మాణ సంస్థ అధికారులు జిల్లాలో అమలవుతున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంలో నిర్దేశించిన గడువులోగా ఇళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

## సునీతా విలియమ్స్‌కు ఎపి అసెంబ్లీ అభినందనలు

అమరావతి : 9 నెలల పాటు- అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుని భూమ్మీదకు చేరుకున్న భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్‌లకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అభినందనలు తెలిపింది. వీరిద్దరూ భూమిపైకి సురక్షితంగా తిరిగి రావడం శుభపరిణామమని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. వ్యోమగాముల జీవితం మానవాళికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అంతరిక్ష రంగంలో సునీత ప్రదర్శించిన ధైర్య సాహసాలు, ఆమె పరిశోధనలు ప్రశంసనీయమన్నారు. భారత సంతతి వ్యోమగామి సునీత విలియమ్స్ బృందం సురక్షితంగా భూమ్మీదకు చేరుకోవడంపై ప్రపంచవ్యాప్తంగా సంతోషం వెల్లివిరుస్తోంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ కూడా సునీత విలియమ్స్ బృందానికి అభినందనలు తెలిపింది. సునీత విలియమ్స్ ఈరోజు భూమి పైకి సురక్షితంగా తిరిగి రావటం శుభపరిణామని శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. సునీతకు ఇది మూడో అంతరిక్ష యాత్ర. వివిధ కారణాల రీత్య ఈసారి ఆమె ఏకంగా 286 రోజులు అంతరిక్షంలో ఉండిపోవాల్సి వచ్చింది. దీంతో, ఆమె మొత్తం 608 రోజులు అంతరిక్షంలో గడిపిన ఘనత సాధించారు. ఇది యావత్ మానవాళికి స్ఫూర్తిదాయకమని ఏపీ శాసన సభ స్పీకర్ వ్యాఖ్యానించారు. శాస్త్రీయ పరిశోధనలపై సునీతకు ఉన్న ఆసక్తి, పట్టుదల, క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలను సైతం పణంగా పెట్టేందుకు వెనకాడని ఆమె ధైర్య సాహసాలు ప్రశంసనీయమని వ్యాఖ్యానించారు. మానవాళి నిరంతర ప్రగతికి ఇలాంటి ప్రయాణాలు కీలకమని అన్నారు.

## సరళ మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ సర్పంచ్ అంజయ్య గౌడ్





శంషాబాద్ మార్చ్ 19 (ది క్రైమ్ న్యూస్) : శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమగంటి అంజయ్య గౌడ్ .మంగళవారం నాడు అల్లంపురం గ్రామం చౌటుప్పల్ మండల్ నల్గొండ డిస్టిక్ లోని సరళ మైసమ్మ అమ్మవారిని కుటుంబ సమేతంగా అమ్మవారికి దర్శించుకుని స్థానిక అర్చకులు ఆయా సిబ్బంది స్వాగతం పలికారు .అమ్మవారి పాదాల చెంత పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు .సరళ మైసమ్మ గుడికి అభివృద్ధి కోసం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ సర్పంచ్ కొమగంటి అంజయ్య గౌడ్ .మాజీ సర్పంచ్ కొమగంటి లక్ష్మమ్మ గౌడ్ దంపతుల మనవరాలు అక్షయ గౌడ్ .పుట్టినరోజు సందర్భంగా సరళ మైసమ్మ దేవస్థానంలో అభివృద్ధి కోసం 55116 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు .కుటుంబ సభ్యులు కొడుకు కొమగంటి త్రిశూల్ గౌడ్. కోడలు కొమగంటి అఖిల గౌడ్. మనుమడు రామ్. మనవరాలు కుట్టి. కుటుంబ సభ్యులతో అమ్మవారి దర్శించుకున్నారు

## రమేష్ నగర్ సెంటర్లో తడి - పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం



గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్) రామగుండం నగరపాలక సంస్థ అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ , డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్ కుమారస్వామి, సూపర్వైజర్ తిరుపతి ల ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత తడి చెత్త మరియు పొడి చెత్త పై అవగాహన కార్యక్రమాన్ని రమేష్ నగర్ సెంటర్లో ఏర్పాటు చేయడం జరిగినది. రామగుండం పట్టణ ప్రజలందరూ కూడా స్వచ్ఛ సర్వేక్షన్లో భాగంగా ప్రతి ఒక్కరూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వెయ్యకుండా తడి చెత్తను పొడి చెత్తను వేరుచేసి మునిసిపల్ వాహనానికి అందించాలని ప్రజలను కోరడమైనది మరియు అలా చేయడం వలన వలన దోమలు ఈగలు అనేటివి మనకు కుట్టడం వలన డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ కలరా వంటి విష జ్వరాలు వచ్చి చనిపోతున్నారు కావున వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని అలాగే ప్లాస్టిక్ వస్తువులను ఎక్కడపడితే అక్కడ పార వేయకుండా చెత్త సేకరించే సిబ్బంది కి అందించడం వలన అనారోగ్యాలకు గురి కాకుండా చేసిన వారమవుతాం అలా చేయని ఎడల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ఆటపాటల ద్వారా అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఈ రమేష్ నగర్ ఏరియా సూపర్వైజర్ తిరుపతి మరియు పర్యావరణ విభాగ ఆపరేటర్ శ్రీకాంత్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగినది

## 12 కిలోల గంజాయి పట్టివేత

గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్) : ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్టీపీసీ మెటిరియల్ గేట్ వద్ద కారులో అక్రమంగా తరలిస్తున్న 12 కిలోల గంజాయిని ఎన్టీపీసీ పోలీసులు పట్టుకున్నారు. ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ తన సిబ్బందితో బుధవారం మెటిరీయల్ గేట్ వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా కరీంనగర్‌కు చెందిన మాల మల్లేశం తన కారులో అక్రమంగా గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. మాల మల్లేశం అనే వ్యక్తి ఆంధ్రప్రదేశ్‌లోని సీలేరు వద్ద గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుంచి 12 కిలోల గంజాయి కొనుగోలు చేసి తన కారులో సీలేరు నుంచి కొత్తగూడెం, ములుగు, ఏటూరు నాగారం మీదుగా ఎన్టీపీసీకి వచ్చి ఇక్కడ లేబర్లకు కొంత మొత్తం అమ్మి సొమ్ము చేసుకొని మిగతాది కరీంనగర్‌లోని ఇంట్లో దాచుకొని తరువాత అమ్ముకుందామని తీసుకు వెళ్తున్నాడని, ఈ క్రమంలో పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుని వద్ద నుంచి 12 కిలోల గంజాయి, కారును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.



# సంపాదకీయం

## ప్రజల్లో తగ్గుతున్న కొనుగోలు శక్తి

పెరుగుతున్న ఆర్థిక మాంద్యం, ధరల పెరుగుదలకు తోడు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నిరుద్యోగం తాండవిస్తోంది. దీనికితోడు ప్రల కొఉగోలు శక్తి పూర్తిగా సన్నగిల్లుతోంది. గ దశాబ్దంలో పేదలు బరీ పేదలుగా మారారు. పెద్దలు మరింత పెద్దపెద్ద భవంతులకు చేరుతున్నారు. వారికి డబ్బులు సమకూరుతోంది. ముఖ్యంగా దిగువ మధ్యతరగతి ప్రజలు మరింత పేదలుగా మారుతున్నారు. నిత్యాసవసర వస్తువులను కొనుగోలు చేసే శక్తి సన్నగిల్లుతోంది. ఇదంతా కూడా ఆర్థిక సంక్షోభానికి పరాకాష్టగా చూడాలి. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర భారత్,ఆ తరువాత వికసిత్ భారత్ అని చెబుతూ, ఆర్థికంగా భారత్ బలోపేతంగా మారిందని నమ్మబలుకుతున్నారు. గ్రామాల్లో పేదల స్థితిగతులు మరితం దుర్భరంగా మారయి, మధ్యతరగతి ప్రజలు తిండికి, వైద్యానికి కూడా నోచుకోవడం లేదు. ఆస్పత్రుల బిల్లులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. ప్రభుత్వం వూద్యం అందడం లేదు. కరోనా అనంతరం మళ్లీ ఆదాయాలు పుంజుకొని అభివృద్ధి ఉరకలు వేస్తుందన్న గారడీ మాటలను ప్రజలు నమ్మడం లేదు. గతంలో క్షీణించిన వృద్ధి రేటు తిరిగి పెరుగుతూ పోతుందన్నారు. బిజెపి పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టదిశగా పరిణామం చెందుతోందన్నారు. అంటే కొద్దిమంది సంపన్నుల సంపద పెరుగుతోందనీ అత్యధికులుగా వున్న మధ్యతరగతి, పేదలు ఇంకా కునారిల్లుతున్నారని గుర్తించడం లేదు.ప్రపంచంలో పేదరికం తగ్గింపు కోసం అనేక దేశాల్లో ఆయా ప్రభుత్వాలు ఆర్థిక విధానాలను రూపొందిస్తున్నాయి. అయితే ముఖ్యంగా సోషలిస్టు దేశాలు ఆదాయ అంతరాల తగ్గింపు కోసం కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా సంపద పోగు పడుతున్న వారి నుండి అధిక పన్నులు వసూలు చేయడం, మధ్య, అల్పాదాయ వర్గాల వారికి ప్రభుత్వ తోడ్పాటు పెంచడం వంటి విధానాలు అనుసరిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ పాత్రను పెంచుతున్నాయి. ఇంకొన్ని దేశాల్లో ఆదాయంలో పన్ను చెల్లింపు వాటాను కొలబద్దగా తీసుకొని, అధికాదాయ వర్గాలవారి నుండి ఎక్కువగా వసూలు చేస్తున్నారు. అంతరాల తగ్గింపు లక్ష్యంగా వివిధ చర్యలు చేపడుతున్నారు. అందుకు భిన్నంగా నరేంద్ర మోడీ పాలనలో సంపన్నులపై విధించే కార్పొరేట్ పన్ను తగ్గించారు. వారు బ్యాంకులకు చెల్లించవలసిన లక్షల కోట్ల రూపాయల రుణాన్ని మాఫీ చేశారు. ప్రోత్సాహకాల పేరిట కేంద్ర బడ్జెట్లో ఏటా లక్షల కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు. మరోవైపున మధ్యతరగతి వారిపై విధించిన ఆదాయ పన్ను ఖజానాకు ఏడాదికేడాది ఎక్కువగా పోగుపడుతోంది. ఇక పేదలను ఎంతలా దిగజార్చుతున్నదీ అందరికీ తెలిసిన విషయమే! ప్రభుత్వ విధానాలే ఆదాయ అంతరాల పెరుగుదలకు కారణం కనుక వాటిని మార్చాల్సిందే. అందుకు బలమైన ప్రజా ఉద్యమాలు కావాలి. తాజా ఆదాయ అంతరాల నివేదిక ఈ విశ్లేషణ ఎంత సత్యమో విదితపరుస్తోంది. దేశంలోని సంపన్నులు జాతీయాదాయంలో తమ వాటాను గణనీయంగా పెంచుకుంటుంటే గ్రామీణ, అల్పాదాయ వర్గాల ప్రజలు అత్యవసర సేవలు, విద్య, ఆరోగ్య రక్షణ, ఆర్థికావసరాలు పరిమితంగానే పొందగలుగుతున్నారని ఆర్థిక సర్వేలు హెచ్చరిస్తున్నాయి. వరల్డ్ ఇనీక్వాలిటీ- డాటాబేస్ (విడ్) ప్రకారం 2023లో దేశంలో అత్యంత సంపన్నులైన ఒక శాతం ప్రజలు 22.6 శాతం జాతీయాదాయంపై ఆధిపత్యాన్ని చెలాయించారని పేర్కొంది. దేశంలో ఓ మోస్తరు సంపాదన కలిగిన 40 శాతం జనాభా వాటా జాతీయాదాయంలో 43.9 నుండి 46.6 శాతం వరకూ ఉన్నదని కుటుంబ సర్వేలు తెలిపాయి. అయితే విడ్ అంచనాల ప్రకారం జాతీయాదాయంలో మధ్య తరగతి ప్రజల వాటా గణనీయంగా పడిపోయింది. ప్రస్తుతం దేశంలో ఆదాయ అంతరాలు 1950వ దశకంలో కంటే అధికంగా ఉన్నాయని పీపుల్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ (ప్రైస్) సంస్థ ఇటీవల విడుదల చేసిన పత్రంలోని సమాచారం ఆందోళన కలిగిస్తోంది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్, ప్రైస్ తదితర సంస్థలు నిర్వహించిన కుటుంబ ఆదాయ సర్వేల ఆధారంగా ఈ పత్రాన్ని రూపొందించారు. అంటే ఆదాయ అంతరం అంతకంతకూ పెరిగిపోతోందన్నమాట. ప్రజలు ఆదాయం కోల్పోవడంతో ఉచిత పథకాల కోసం ఎగబడు తున్నారు. తమ కులాలకు, వర్గాలకు ఫలానా పథకం వర్తించలేదని గగ్గోలు చేస్తున్నారు. గతంలో వీరంతా ఇలాంటి పథకాల జోలికి రాలేదు. కానీ సంక్షోభం కారణంగా వీరంతా కొనుగోలు శక్తిని కోల్పోయారు. జనాభాలో చివరి 50 శాతంగా ఉన్న పేదలు, అల్పాదాయ వర్గాల ప్రజలు జాతీయాదాయం లో 25.5 నుండి 15.8 శాతం మధ్య ఆదాయ వాటాను కలిగి ఉన్నారని కుటుంబ సర్వేలు తెలిపాయి. కాబట్టి జాతీయ అంతర్జాతీయ నివేదికలు వేటిని పరిశీలించినా అదానీ, అంబానీ, టాటా, బిర్లా వంటి శత కోటీశ్వరుల సంపద పెరగడం, పేదలు మరింత నిరుపేదలవుతున్న వాస్తవాన్ని నివేదిస్తున్నాయి. ఇది ముమ్మాటికీ నిజం. కూలీనాలీ చేసుకునే వారు ఉన్నంతలో పస్తులు లేకెండా గడుపుతున్నారు. అఇతే పేదలు,మధ్యతరగతి ప్రజలు ఎటూ తేల్చుకోలేక నలిగిపోతున్నారు. ఈ పరిస్థితి మారాలంటే కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. ఉపాధి అకాశాలు పెంచడం, ప్రజల కొనుగోలు శక్తి పెంచేలా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా జిఎస్టీ తదితర పన్నులను తక్షణం సమీక్షించాలి.

# ట్రంప్ శాంతి ప్రతిపాదనలు ఏకపక్షమేనా!



ట్రంప్ దృష్టి అంతా రష్యాతో చెడిపోయిన అమెరి కా సంబంధాలను పునరుద్ధరించుకోవడం పైననే ఉన్నట్లు స్పష్టం అవుతుంది. అందుకోసం రష్యాపై విధించిన ఆంక్షలను తొలగించేందుకు కూడా సిద్ధపడుతున్నట్లు వెల్లడి అవుతుంది. చైనా నుండి ఎదురవుతున్న సవాళ్ళను ఎదుర్కొ నేందుకు రష్యా- చైనాల మధ్య కొంత దూరం సృష్టించాలని ఎత్తుగడగా కనిపిస్తున్నది. మూడున్నర దశాబ్దాలుగా 'ప్రచ్ఛన్న కాలం' నాటి సోవియట్ యూనియన్‌ను శత్రుదేశంగా పరిగణించే అమెరికా విదేశాంగ విధానంలో మార్పు తీసుకు వచ్చేందుకు ట్రంప్ ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ పరిణామాలు సహజంగానే ఉక్రెయిన్‌కు అశనిపాతంగా మారే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్ష పదవిని రెండోసారి చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ రెండు నెలల పదవీకాలంలోనే స్వదేశంలో, విదేశాలలో కలకలం సృష్టిస్తున్నారు. ఒకవంక, సంఘర్షణలను ఆపివేసి శాంతిదూతగా పేరు తెచ్చుకునేందుకు మధ్య ఆసియాలో తాను పదవి చేపట్టేలోగా కాల్పుల విరమణ జరగాలని స్పష్టం చేశారు. మరోవంక, ఉక్రెయిన్‌లో సైతం కాల్పుల విరమణకు ప్రతిపాదిస్తూ తాను తలచుకొంటే 24 గంటలలో సాధ్యం అవుతుందంటూ చెప్పుకొచ్చారు. సంఘర్షణలకు ఒకవైపు తాత్కాలిక విరామం లభించేటట్లు ప్రయత్నం చేస్తూ మరోవంక వాణిజ్యపరంగా టారిఫ్ యుద్ధాలకు ఆజ్యం పోస్తున్నారు. టారిఫ్‌లను తగ్గించని పక్షంలో ఎదుటివారెంతగా టారిఫ్‌లు విధిస్తారో తాము కూడా అంతే విధిస్తామంటూ చెబుతున్నారు. స్వదేశంలో సైతం ఉద్యోగులను తొలగించడం, పలు అసాధారణమైన ఉత్తర్వులపై సంతకాలు చేయడం చేస్తున్నారు. రెండు నెలలకే ఇంతగా హడావుడి చేస్తున్నారు, మరో నాలుగేళ్ల వరకు ఎంతగా చెలరేగిపోతారో అంటూ గుసగుసలు బయలుదేరుతున్నాయి. ఆయన చేపట్టిన చర్యలలో చాలావరకు సంచలనాలు కనిపించడమే గాని శాశ్వత పరిష్కారాలు కనిపించడం లేదు. ఆయనకు సైతం అటువంటి ఉద్దేశాలు ఉన్నట్టు లేదు. ఉదాహరణకు మధ్య ఆసియాలో కాల్పుల విరమణతో బందీల మార్పిడి వరకు విజయం సాధిస్తున్నారు. ఇది మొదటి దశ 45 రోజులకు మాత్రమే కావడం గమనార్హం. ఆ తర్వాత ఏమి జరుగుతుందో చూడాల్సి ఉంది. రెండో దశలో గాజా నుండి ఇజ్రాయెల్ సేనలు పూర్తిగా వైదొలగాలి. అటువంటి అవకాశాలు కనిపించడం లేదు. ఇజ్రాయెల్ సైతం తమ బందీలను విడిపించుకోవడం కోసమే కాల్పుల విరమణకు అంగీకరించినట్లు కనిపిస్తున్నది. మూడవ దశలో మొత్తం గాజాను పునర్నిర్మించి, అక్కడున్న పాలస్తీనా ప్రజలను ఇతర ప్రాంతాలకు తరలించి, ట్రంప్ టవర్లు నిర్మిస్తారని వస్తున్న ప్రతిపాదనలు ఎవ్వరికీ ఆమోదయోగ్యం అయ్యే అవకాశం లేదు. సుస్థిరమైన పాలస్తీనా దేశం ఏర్పాటుకు ఇజ్రాయెల్ అంగీకరిస్తుందని భావించలేం. అదే విధంగా చివరకు ఇజ్రాయెల్ ప్రయోజనాలను కాపాడటం మినహా అమెరికా సైతం స్వతంత్రించి నిర్ణయాలు ప్రకటించలేదు. అక్కడున్న సుమారు 23 లక్షల మంది పాలస్తీనా ప్రజలను తరలించి పునరావాసం కల్పించేందుకు అరబ్ దేశాలు ఏవి ముందుకు రావడం లేదు. ప్రస్తుత పరిస్థితులలో అది ఆచరణ యోగ్యమైన పరిష్కారం కూడా కాబోదు. దానితో సుడాన్, సోమాలియా వంటి తూర్పు ఆఫ్రికా దేశాలకు తరలించేందుకు చర్చలు జరుపుతున్నారు. హమాస్ పట్ల కఠినంగా మాట్లాడుతున్న ట్రంప్ వారిని తుదముట్టడించేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తున్నది. పాలస్తీనా ప్రజలను అక్కడి నుండి తరలించి, గాజా భూభాగాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకొని, యుద్ధం కారణంగా కకావికలమైన ప్రాంతాన్ని బాగుచేసి, రియల్ ఎస్టేట్ అభివృద్ధి చేయాలని అమెరికా ప్రతిపాదిస్తుంది. ఇదే మాత్రం కార్యరూపం దాలుస్తుందో చెప్పలేం. ఇక ఉక్రెయిన్ విషయానికి వస్తే ఆ దేశాన్ని నట్టేట ముంచే, రష్యాతో చెలిమికి ట్రంప్ ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పుడు చెబుతున్న శాంతి పరిష్కారం ప్రతిపాదనలు అటు రష్యా, ఇటు అమెరికాలకు ప్రయోజనం కలిగించడమే గాని, ఉక్రెయిన్‌కు ఎటువంటి భరోసా కల్పించే అవకాశం కనిపించడం లేదు. ఈ యుద్ధం ప్రారంభమైనదే ఉక్రెయిన్‌ను నాటోలో సభ్యదేశంగా చేర్చుకునేందుకు అమెరికా, ఐరోపా దేశాలు ప్రయత్నించడంతో. రష్యా మొదటి నుండి పెడుతున్న ప్రధానమైన షరతు నాటోలో చేరబోమని హామీ ఇవ్వాలని. తమ దేశ సరిహద్దుల్లోకి నాటో దళాలను అనుమతించడం రష్యా భద్రతకు ప్రమాదకరం కాగలదు. యుద్ధం ప్రారంభమైన రెండు వారాల్లోనే అటువంటి షరతుకు ఉక్రెయిన్ సుముఖత వ్యక్తం చేస్తూ రాజీకోసం సిద్ధపడుతున్న సమయంలో అమెరికా, ఐరోపా దేశాలు చేరి పడనీయలేదు. రెండవ ప్రపంచ యుద్ధం దరిమిలా రష్యన్ భూభాగంపైకి అది అతిపెద్ద దాడిగా భావిస్తున్నారు. కొన్ని రోజుల్లోనే ఉక్రెయిన్ దళాలు వ్యూహాత్మక సరిహద్దు పట్టణం సుద్జాతో సహా వేయి చదరపు కి.మీ భూభాగాన్ని కైవసం చేసుకుని, వందలాది మంది రష్యన్లను యుద్ధ ఖైదీలుగా తీసుకున్నాయి. భవిష్యత్తులో శాంతి చర్చల్లో బేరసారాల్లో లబ్ధి పొందడం, తూర్పు ఉక్రెయిన్‌లో దాడులనుంచి రష్యన్ సైనికులను మళ్లించేలా ఒత్తిడి చేయడం లక్ష్యంగా ఆ దాడి నిర్వహించినట్లు కీవ్ వెల్లడించింది. అయితే, ఉక్రెయిన్‌పై ఆకస్మాత్తుగా దాడి జరపడం ద్వారా ఈ ప్రాంతాన్ని తమ స్వాధీనంలోకి తెచ్చుకోవడం ద్వారా రష్యా ఉక్రెయిన్‌కు దాదాపుగా కాల్పుల విరమణకు లొంగిపోవడం మినహా, ఎటువంటి బేరసారాలకు పాల్పడే అవకాశం లేకుండా చేస్తున్నది. కురుస్క్ ప్రాంతంలో ఉక్రేనియన్ సైనికులు 'తీవ్ర ఇబ్బందుల్లో' ఉన్నారని, రష్యన్ సైనికులు చుట్టుముట్టారని వెల్లడించిన ట్రంప్ తాను ప్రతిపాదిస్తున్న శాంతి ప్రతిపాదనలకు సంబంధించిన ఎటువంటి వివరాలు వెల్లడించడం లేదు. భూభాగాలు, విద్యుత్ ప్లాంటులు, కొన్ని ఆస్తుల విభజన గురించి ఉండవచ్చంటూ అస్పష్టంగా చెబుతున్నాయి. ముఖ్యంగా ఉక్రెయిన్‌కు కీలకమైన ఐరోపాలోని అతిపెద్ద అణువిద్యుత్ ప్లాంట్ అయిన ఉక్రెయిన్‌లోని రష్యా ఆక్రమిత జపోరిజ్జియాకు తిరిగి ఇచ్చే ప్రతిపాదనలు సైతం కన్పించడం లేదు. శాశ్వత శాంతి ప్రతిపాదనగా రష్యా ఆక్రమించిన ఉక్రెయిన్ భూభాగాలను తిరిగి ఇచ్చేసే ఎటువంటి ప్రతిపాదనకు రష్యా సుముఖంగా ఉన్నట్లు కనిపించడం లేదు. ఈ విషయంలో ట్రంప్ సైతం పట్టుదలతో ఉన్నట్లు లేదు. ఉక్రెయిన్‌కు సైనిక సహాయం నిలిపివేయడం, ఐరోపా దేశాలను సైతం ఉక్రెయిన్‌కు సైనిక సహాయం అందించలేని పరిస్థితులు కల్పించడం ద్వారా ఉక్రెయిన్‌ను నిస్సహాయ పరిస్థితుల్లో నెట్టివేసి ప్రయత్నాలే కనిపిస్తున్నాయి. ట్రంప్ దృష్టి అంతా రష్యాతో చెడిపోయిన అమెరికా సంబంధాలను పునరుద్ధరించుకోవడం పైననే ఉన్నట్లు స్పష్టం అవుతుంది. అందుకోసం రష్యాపై విధించిన ఆంక్షలను తొలగించేందుకు కూడా సిద్ధపడుతున్నట్లు వెల్లడి అవుతుంది. చైనా నుండి ఎదురవుతున్న సవాళ్ళను ఎదుర్కొనేందుకు రష్యా- చైనాల మధ్య కొంత దూరం సృష్టించాలని ఎత్తుగడగా కనిపిస్తున్నది. మూడున్నర దశాబ్దాలుగా 'ప్రచ్ఛన్న కాలం' నాటి సోవియట్ యూనియన్‌ను శత్రుదేశంగా పరిగణించే అమెరికా విదేశాంగ విధానంలో మార్పు తీసుకువచ్చేందుకు ట్రంప్ ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ పరిణామాలు సహజంగానే ఉక్రెయిన్‌కు అశనిపాతంగా మారే అవకాశం ఉంది. పైగా, ఉక్రెయిన్ లో ప్రభుత్వం మార్పిడికోసం కూడా అమెరికా, రష్యా ప్రయత్నించే అవకాశం ఉంది.

# గ్రామీణ రోడ్లకు టోల్‌చార్జీలు..?

హైదరాబాద్ : హైవేలపై ప్రయాణించేటప్పుడు వసూలు చేసే టోల్ ఛార్జీని.. ఇక నుంచి గ్రామీణ ప్రాంతాల్లో కూడా వసూలు చేసే అవకాశం ఉంది. ఎందుకంటే.. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూస్తే అర్థమవుతుంది. రాష్ట్రంలోని రహదారులను హైబ్రిడ్ అన్యూటీ మోడల్ ద్వారా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు భట్టి విక్రమార్క తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ మోడల్లో 40 శాతం ప్రభుత్వ నిధులతో, 60 శాతం ప్రైవేట్ డెవలపర్ల పెట్టుబడితో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు. హైబ్రిడ్ అన్యూటీ మోడల్‌లో 2028 వరకు 17 వేల కిలోమీటర్ల గ్రామీణ రహదారులను సుమారు రూ. 28 వేల కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 769.35 కిలోమీటర్ల పొడవు కలిగిన రహదారుల నిర్మాణానికి రూ. 3,725.22 కోట్ల మేర పరిపాలనా అనుమతులు జారీ చేసింది. వీటిలో 55 కి.మీ. పొడవు కలిగిన రహదారులు, 9 వంతెనల నిర్మాణం ఇప్పటికే పూర్తయిందని తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అనుసంధానానికి వీలుగా, ప్రతి పంచాయతీకి బీటీ రోడ్డు ఉండేలా రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పాడైపోయిన రహదారుల మరమ్మతులు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# బిజెపి బలోపేతానికి కృషి చేస్తా

నిజామాబాద్ : రాష్ట్రంలో బీజేపీకి కొత్త బలం చేకూరుతోందని,పార్టీని జిల్లాలో విస్తరిస్తామని భారతీయ జనతా యువమోర్చా నేత న్యాలం రాజు అన్నారు. తెలంగాణలో బీజేపీ గ్రామస్థాయిలో పార్టీ బలోపేతమవుతోందన్నారు. స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని అన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు విముఖత చూపుతున్నారని, రాబోయే రోజుల్లో నేతలు ఆ పార్టీకి రాంరాం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనపట్ల ప్రజల్లో తీవ్ర నిరాశ ఏర్పడిందన్నారు. బీజేపీకి ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందన్నారు. క్రమశిక్షణతో కూడిన పార్టీగా బీజేపీకి గుర్తింపు ఉందని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల పార్టీగా బీజేపీ ప్రజల మనసుల్లోకి వెళ్లిందన్నారు. రాష్ట్రంలో బీజేపీకి ప్రజల ఆదరణ పెరిగిందని అన్నారు. దేశంలో దళిత సామాజిక వర్గాలకు బీజేపీ పెద్దపీట వేస్తోందని తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానకి కృషి చేస్తానని తెలిపారు.


# ఇంఫాల్‌లో మళ్లీ ఘర్షణలు

### పరస్పరం రాళ్లు రువ్వుకున్న ఇరువర్గాలు

ఇంఫాల్ : మణిపూర్‌లో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా చురాచంద్‌పూర్ జిల్లాలో ఇరు వర్గాలు రాళ్లు రువ్వుకున్నాయి. కాల్పులకు దిగాయి. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు టియర్ గ్యాస్‌ను ప్రయోగించడంతో పాటు- గాల్లోకి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో పలువురికి తీవ్రగాయాలైనట్లు- సీనియర్ అధికారి ఒకరు బుధవారం తెలిపారు. మణిపూర్‌లోని చురాచంద్‌పూర్ జిల్లాలో మంగళవారం రాత్రి జోమి కౌన్సిల్ మరియు హ్మార్ ఇన్పురు తెగల మధ్య శాంతి ఒప్పందం కుదిరిన కొన్నిగంటల తర్వాత .. ఇరు వర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. జోమి సంస్థకు చెందిన జెండాను కొందరు దుండగులు కూల్చివేసేందుకు యత్నించారు. ఆగ్రహించిన జోమి వర్గం హ్మార్ వర్గంపై కర్రలతో దాడికి దిగింది. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కొంతమంది వ్యక్తులు ప్రత్యర్థులపై కాల్పులు జరపడంతో పాటు- ఆస్తులను కూడా ధ్వంసం చేశాయని సీనియర్ అధికారి తెలిపారు. ఇరు వర్గాలను నియంత్రించేందుకు భద్రతా దళాలు గాల్లోకి కాల్పులు జరిపాయని అన్నారు. అయితే ఎవరు ఎవరిపై కాల్పులు జరిపారో స్పష్టంగా తెలియలేదని అన్నారు. జోమి స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లాలో బంద్‌కు పిలుపునిచ్చింది.

# సాయం చేయడం అదృష్టం !

తిరుమల : ఎవరికైనా సహాయం చేసే అవకాశం కలగడం ఒక అదృష్టంగా భావించాలి. అలాంటి అదృష్టం మనకు కలగజేసినవాళ్ళకు కృతజ్ఞతలు చెప్పాలి. అప్పుడు మనలో ఏదైనా ఇసుమంత అహంకారం ఉంటే అది కూడా ప్రక్షాళన అయిపోయి స్వచ్ఛమైన హృదయంతో నిలవగలుగుతాం. ఎవరైనా మనంచేసే సహాయాన్ని పొగడటానికి ప్రయత్నిస్తే 'ఈశ్వరార్పణం' అనే ఒక్కమాటతో సరిపుచ్చవచ్చు. అన్నదానం అనే పుణ్యకార్యాన్ని ఒక ధనికుడు, ఒక పేదవాడు కూడా చేయవచ్చు. ధనికుడు పెట్టినంత రుచికరమైన అన్నాన్ని పేదవాడు పెట్టలేకపోవచ్చు. దాన ఫలితం అన్నంరుచిని బట్టి ఉండదు. ఇంకొకడు తాను తినడానికి చాలినంత లేకపోయినా, ఉన్నదాంట్లోనుంచే ఇంకొకడి ఆకలి తీరుస్తాడు. అతడు దేవుడికి అత్యంత ప్రేమపాత్రుడు. హనుమంతుడు తన గొప్పతనం చూపడం కోసం సముద్ర లంఘనం చేయలేదు. రామదండు కోరిక మేరకు సీతాన్వేషణలో భాగంగా, అంతటి సాహసం చేశాడు. 'నువ్వు చేయగలవు... నువ్వు మాత్రమే ఈ ఘనకార్యం సాధించగలవు' అని ఆ స్వామికి, ఆయన బలాన్ని కపివీరులు గుర్తు చేశారు. వినయశీలి తన గొప్పతనాన్ని తాను ఎప్పుడూ చెప్పుకోడు! కొద్దినైపుణ్యం ఉన్నంతనే, మరికొంచెం కండబలం ఉన్నంతనే, ఏదో ఒకమార్గంలో సొమ్ము సంపాదించగానే, విర్రవీగాలని గుణం పుట్టేవాళ్లు- హనుమాన్ దివ్యరూపాన్ని గుర్తుతెచ్చుకుంటే... తమవి కుప్పిగంతులు మాత్రమేనని తెలుసుకోగలుగుతారు!



ఆధ్యాత్మికం

## మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే వర్గీకరణ

**- కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ**



**భూపాలపల్లి/కాటారం/మార్చి-19:(ది క్రైమ్ న్యూస్):** మాదిగ జాతిపితైన మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాట ఫలితం కారణంగానే ఏబిసిడి వర్గీకరణ సాధ్యమైందని కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదిస్తూ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ కాటారం మండలంలో సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి స్వీట్లు తినిపించుకున్నారు. రాబోయే ఉద్యోగ నోటిఫికేషన్లలో వెంటనే ఏబిసిడి వర్గీకరణను అమలు చేయాలని మంతెన చిరంజీవి మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇది మాదిగ జాతి గర్వించే శుభపరిణామమని మాదిగలు, మాదిగ ఉపకులాల ప్రజలు సంబరాలు చేసుకోవాలని చిరంజీవి మాదిగ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చంద్రగిరి అశోక్, మండల ఉపాధ్యక్షుడు మంతెన శ్రావణ్, మంతెన శ్రీనివాస్, కోలుగూరి రాజు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బడ్జెట్ అద్భుతం

**- అన్ని వర్గాల ప్రజలకు న్యాయం - బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల అభివృద్ధికి దిక్సూచి**
**- యావత్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిన రాష్ట్ర రెండో బడ్జెట్**
**- కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**



**కూకట్ పల్లి మార్చ్ 19 (ది క్రైమ్ న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి బుధవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి తగిన మేరకు కేటాయింపులు చేయడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ కేపీహెచ్బి మాజి అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ సమ్మిళిత వృద్ధిని ప్రతిబింబింబిస్తుందని, ఒక వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమాన్ని సముతుల్యత చేస్తూ రాష్ట్ర బడ్జెట్ దిశానిర్దేశం చేసేలా ఉందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా ఉందని, ఉపాధి కల్పనకు ఊతం ఇస్తూ, మహిళా సంక్షేమం, యువత, దళితులు,గిరిజనుల సంక్షేమానికి దిక్సూచీలా ఉందన్నారు. యావత్ తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్‌ను భట్టి విక్రమార్క రూపొందించడం ప్రసంసానీయమని కొనియాడారు. సవాళ్ళ పై స్వారీ చేస్తూనే, రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేస్తుందని, అసెంబ్లీ బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క కి శాసనమండలిలో ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్ బాబు కి శేరీ సతీష్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్





**కూకట్ పల్లి మార్చ్ 19 (ది క్రైమ్ న్యూస్):** కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారి లోని ఎల్లమ్మ చెరువు వద్ద నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గోవింద్ హోటల్ చౌరస్తా నుండి ఎల్లమ్మ చెరువు వరకు జరుగుతున్న వరద నీటి పైప్ లైన్ పనులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా పైప్ లైన్ పనులన్నీ పూర్తయ్యాయన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులు కూడా త్వరలోనే పూర్తిచేస్తామని తెలిపారు. ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్‌ను మళ్లిస్తూ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను దశలవారీగా పూర్తిచేస్తూన్నామని తెలిపారు. ఎల్లమ్మ చెరువు వద్ద నిర్మిస్తున్న సీసీ రోడ్డును నాణ్యత ప్రమాణాలతో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, కుమార్, రామకృష్ణ, వర్క్ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాంట్రాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం

**కూకట్ పల్లి మార్చ్ 19 (ది క్రైమ్ న్యూస్):** కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మారెమ్మ నగర్ లో నివసించే రజని(56) అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.



# కోరుకంటి యాత్ర విజయవంతం

- బి ఆర్ ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం
- మూతపడ్డ విమర్శకుల నోర్లు
- ఊపందుకోనున్న కార్యక్రమాలు



**పెద్దపల్లి, బ్యూరో (ది క్రైమ్ న్యూస్):** గత కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్నికలకు ముందు లేనిపోని అబద్దాలను ప్రచారం చేసి, అమలు గాని హామీలతో గద్దెను ఎక్కిన కాంగ్రెస్ పార్టీ, ప్రాజెక్టును ఎండబెట్టి సాగునీటి కోసం రైతులను ముప్పు తిప్పలు పెడుతున్న నేపథ్యంలో... రైతాంగం పక్షాన పోరాటానికి సిద్ధమైన పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు, రామగుండం మాజీ శాసనసభ్యుడు కోరు కంటి చందర్ సమర శంఖం పూరించి గోదావరి గోస మహాపాదయాత్ర కు అడుగడుగునా జనం జేజేలు పలుకుతున్నారు. ఈ పాదయాత్ర జిల్లా బిఆర్ఎస్ శ్రేణులకు నూతన ఉత్సాహాన్ని ఇవ్వడమే కాకుండా... అధికార కాంగ్రెస్ పార్టీలో కలవరాన్ని కలిగించడంతోపాటు, జిల్లాలో బిఆర్ఎస్ మౌనంగా ఉంటున్నదంటూ విమర్శించిన కొన్ని మీడియా సంస్థలకు కూడా గట్టిగానే చురుక పెట్టినట్టయింది. అధ్యక్ష హోదాలో తలపెట్టిన కోరుకంటి మహాపాదయాత్ర గులాబీ దండును తట్టి లేపడంతో పాటు... రానున్న స్థానిక ఎన్నికలపై కిందిస్థాయి నాయకులకు ఎంతో మనోధైర్యాన్ని కలిగించింది. అనడంలో సందేహమే లేదు. తలాపున సముద్రం ఉన్నా.. చేప దూపకు ఏడ్చినట్టు, మొన్నటి వర్షాకాలంలో విపరీతమైన వరదలకు కూడా తట్టుకుని నిలబడ్డ కాలేశ్వరాన్ని ఎండబెట్టి ఆయకట్టు రైతులకు యాసంగిలో నీరు అందించక ముప్పు తిప్పలు పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి కోరు కంటి చందర్ తలపెట్టిన ఈ గోదావరి గోస మహాపాదయాత్ర చెంపపెట్టు లాంటిదే అనడంతో పాటు, ఉద్యమ కాలం నాటి పోరాటాలను తిరిగి మళ్లీ చూడబోతున్నాము అంటున్నారు కొందరు రాజకీయ విశ్లేషకులు.

## వర్గీకరణ తీర్మానంపై కాంగ్రెస్ వాదులు సంబరాలు



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** ఎస్సీ వర్గీకరణ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడంపై హర్షిస్తూ, బుధవారం కాలనీ పట్టణ కాంగ్రెస్ వాదులు సంబరాలు జరుపుకున్నారు. ఉదయం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ వాదులు భారత రాజ్యాంగ కర్త, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థానిక విగ్రహం వద్దకు వచ్చి డప్పుల చప్పుల మధ్య, అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాల అలంకరించి నివాళులర్పించారు. అనంతరం పార్టీ పట్టణ అధ్యక్షులు జి. రాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. రాజిరెడ్డి, కార్పొరేటర్ శంకర్ నాయక్ ముందుగా ఎస్సీ వర్గీకరణ తీర్మానానికి ఆదేశించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ కి, కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. తదనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ, రాష్ట్ర పాలకవర్గం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రీయ నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ.. సామాజిక తెలంగాణే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు. భారత్ జూడో యాత్ర ద్వారా దేశంలో ఉన్న బలహీన వర్గాల ఆర్థిక, రాజకీయ స్థితిగతులను అధ్యయనం చేసిన రాహుల్ గాంధీ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే అంశాన్ని మంగళవారం రాష్ట్ర పాలకవర్గం అసెంబ్లీలో తీర్మానించడం హర్షణీయమన్నారు. అలాగే మిగతా వర్గాలకు కూడా న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని, అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అనునిత్యం అండగా ఉంటుందని వ్యాఖ్యానించారు. ఇక అసెంబ్లీలో తీర్మానించిన బిల్లులను పార్లమెంటులో ఆమోదింప చేసేందుకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ చాట్ల సదానందం, జిల్లా ప్రధానకార్యదర్శి దుర్గా ప్రసాద్, యాదగిరి తిరుపతి, తిరుపతి రెడ్డి, ఎం.రాజేశం, ఎ. రాములు, కిషన్ నాయక్, సాగర్, సునీత, భారతి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదించి,రాష్ట్రంలో నిరుద్యోగ యువతి యువకులకు శిక్షణ ఇచ్చి ఆర్థికంగా రుణ సదుపాయం కల్పించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్ యువవికాస్ పథకం తెచ్చినందు హర్షం వ్యక్తం చేస్తూ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ ల ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్ లో బుధవారం కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,బిసీ మంత్రి పొన్నం ప్రభాకర్,పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే బడుగు,బలహీన వర్గాలకు అన్ని విధాలు అని న్యాయం జరుగుతుందన్నారు. సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు గంజి దేవేందర్ రెడ్డి, తాళ్లపల్లి బిక్షం గౌడ్, బచ్చలి లక్ష్మణ్, వెంకన్న యాదవ్, దొంగరి శంకర్, వెన్నెం సోమిరెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్, ముదసాని సురేష్, గూడెల్లి రామచంద్రయ్య, వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి, జలీల్, అరవింద్, వెలుగు మహేశ్వరి, సహదేవ్, మోకాటి వెంకన్న, రమేష్ నాయక్, మేఘ్యా నాయక్, శ్రీనివాస్ గౌడ్, దీకొండ మధు, రోహిన్ కుమార్, అమల, హేమంత్, దేవుడు, చంటి, ఉపేంద్ర, ఎన్. మధు, సురేందర్, గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు అందజేత



**కూకట్ పల్లి మార్చ్ 19 (ది క్రైమ్ న్యూస్):** ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయుక్తకరమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. ఫతేనగర్ డివిజన్‌కి చెందిన జి .రామకృష్ణ, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా దానికి సంబంధించిన 60,000 వేల రూపాయల చెక్కు మంజూరు అవ్వడంతో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చేతుల మీదుగా బుధవారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండుగుల యాదగిరి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, కృష్ణా రాజ్ పుత్, మోయిజుద్దీన్, సతీష్ గౌడ్, కుక్కల రమేష్, మల్లికార్జున యాదవ్, మధు గౌడ్, మేకల రమేష్, రమేష్ ,సునీల్ యాదవ్, భరతమా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి రమేష్ లకి కృతజ్ఞతలు తెలిపారు.

## వృత్తి విద్యా కోర్సులకు దరఖాస్తులు చేసుకోండి

**- సింగరేణి జీఎం బి.వెంకటయ్య**

**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ న్యూస్):** ఈనెల 24 లోపు వృత్తి విద్యా కోర్సుల కోరకు ధరఖాస్తులు చేసుకోవాలని, సింగరేణి రామగుండం రెండవ డివిజన్ జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య కాలనీ, ప్రభావిత ప్రాంతాల ప్రజలను కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని 7 ఎల్.ఈ.పి ప్రాజెక్టు కు సంబంధించి, ఇదివరకు జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని, రేమేడియేషన్ ప్లాన్ క్రింద వృత్తి విద్యా కోర్సుల శిక్షణలు చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా 7ఎల్.ఈ.పి ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాలైన వీర్లపల్లి, మారేడుపాక, అల్లూరు గ్రామాలతో పాటు, గోదావరిఖని లోని విఠల్‌నగర్, రమేష్‌నగర్, పోతన కాలనీల ప్రజలకు వృత్తి విద్యా కోర్సులను నిర్వహిస్తున్నామన్నారు. ఈ వృత్తి విద్యా కోర్సులు మహిళలకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, యువకులకు లైట్ మోటర్ వెహికిల్ డ్రైవింగ్ లో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కోర్సులకు అర్హతా, ఆసక్తి కలిగిన వారు ఈనెల 24 తేదీ వరకు ధరఖాస్తులను ఆర్జీ 2 ఏరియా జీఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో అంద చేయాలని జీఎం వెంకటయ్య కోరారు.



# పదవ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి

- మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు 10వ తరగతి పరీక్షల నిర్వహణ
- 41 పరీక్షా కేంద్రాల ఏర్పాటు జిల్లాలో ఎక్కడా మాస్ కాపీంగ్ జరగకుండా చూడాలి
- 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై రివ్యూ నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత కలెక్టరేట్ లో 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు జరిగే 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే సుమారు 7 వేల మంది విద్యార్థుల కోసం 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం ఉండవద్దని అన్నారు. విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, పరీక్ష కేంద్రాలకు త్రాగునీటి సరఫరా ఉండే విధంగా మున్సిపల్, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని, ఉదయం పూట ప్రత్యేక బస్సులను నడపాలని తెలిపారు.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. జిల్లాలోని పరీక్ష కేంద్రాలలో ఎక్కడ మాస్ కాపీంగ్ జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ప్రశ్న పత్రాల తరలింపుకు అవసరమైన పోలీసు భద్రత ఉండే విధంగా చూడాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా సమాధాన పత్రాల పంపుటకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యాదవ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయండి

- మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేసిన యాదవులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 19:** రామగిరి మండలం కల్వచర్ల పరిధిలోని గోకుల్ నగర్ లో యాదవ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. కల్వచర్ల గ్రామ పరిధిలోని గోకుల్ నగర్ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు ని హైదరాబాద్ లో కలిసి కల్వచర్ల గ్రామంలో సుమారు 200యాదవుల కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, గతంలో నిర్మించిన కుల సంఘం గదులు శిథిలావస్థకు చేరడం మరియు ప్రస్తుత జనాభా పెరుగుదల వల్ల దానిని వినియోగించలేకపోతున్నాము అని తెలుపుతూ కుల సంఘం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుకు ఉన్న భూమిలో మిని ఫంక్షన్ హాల్ నిర్మించుకోవడానికి ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాలని యాదవ సంఘం తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సెంటినరీ కాలనీ లో మేకల మార్కెట్ లో జీవనోపాధి పొందుతున్న వారు ప్రస్తుతం ఉన్న స్థలంలోనే రేకుల షెడ్ వేసుకోవడానికి అనుమతులు ఇప్పించాలని శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ వారు విన్నవించగా మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందిస్తూ అర్జీ-త్రి జనరల్ మేనేజర్ తో మాట్లాడటం జరిగింది. అలాగే తప్పకుండా యాదవ సోదరుల కోసం మినీ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని తెలిపారు అనంతరం మంత్రి ని యాదవ సంఘం సభ్యులు శాలువాతో సన్మానించి, జ్ఞాపకను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు కొయ్యడ కిష్టయ్య ,ఓర్రే సదయ్య,బనుక అంజయ్య, మేకల ఓదెలు,శీలం లక్ష్మయ్య, శీలం కొమురయ్య, బుట్టి రాజయ్య,కురుమల్ల కుమార్, చిగురు సూర్యం, మేకల మారుతి పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు పాలభిషేకం

**- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: దేశిని కోటి**






**జమ్మికుంట మార్చి 19 (ది క్రైమ్ న్యూస్):** బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలుపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మోత్కులగూడెం చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గాంధీ చౌరస్తాలో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సంధర్బంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ నియామకాల్లో, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోద ముద్ర వేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు రిజర్వేషన్ల పెంపుకు కృషి చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్లు 42శాతానికి పెంచుతామని రాహుల్ గాంధీ ఆనాడు హామీ ఇచ్చారని, బాధ్యతలు చేపట్టగానే 4ఫిబ్రవరి 2024లో బీసీ కులగణన ప్రక్రియను మొదలు పెట్టామన్నారు. బీసీ రిజర్వేషన్లు 37 శాతానికి పెంచాలని గత ప్రభుత్వం గవర్నర్ కు ప్రతిపాదన పంపితే దాన్ని ఉపసంహ రించుకుని 42శాతం పెంచేందుకు కొత్త ప్రతిపాదన పంపిస్తున్నామని తెలిపారు. ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందేందుకు తాము శాయశక్తులా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేశిని కోటి, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, తాజా మాజీ కౌన్సిలర్లు బొంగొని వీరన్న, దేశిని సదానందం, శ్రీపతి నరేష్, పొనగంటి రాము, గూడపు సారంగపాణి, మొలుగూరి సదయ్య లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి దశ విద్యార్థులకు మరిచిపోలేనిది

**- పార బ్యాడ్మింటన్ ప్లేయర్ రఘురాం**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 19:** పదవ తరగతి దశ విద్యార్థులు మరిచి పోలేనిదని అంతర్జాతీయ పారా బ్యాడ్మింటన్ క్రీడాకారుడు రఘురాం అన్నారు. బుధవారం రామగిరి మండలం బేగంపేట జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ప్రధాన ఉపాధ్యాయుడు మల్కా రామ్ కిషన్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రఘురాం హాజరై మాట్లాడుతూ పదో తరగతి జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకాన్ని మిగులుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో చదివి ఇది జీవితానికి తొలి మెట్టు అన్నారు. లక్ష సాధన ప్రణాళిక బద్ధంగా సాధన చేయాలని అన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం రామ్ కిషన్ రావు మాట్లాడుతూ రఘురాం అందరికీ ఆదర్శంగా నిలిచాడని ఒక స్ఫూర్తి కావాలని అందుకొరకే మన పాఠశాలకు ఆహ్వానించడం జరిగిందని పేర్కొన్నారు. అంగవైకల్యాన్ని జయించి దేశానికి క్రీడల్లో పాల్గొని 36 మెడల్స్ ను సాధించాలని తెలిపారు. అలాగే కాంప్లెక్స్ హెచ్ఎం శోభన్ బాబు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదువును ఇష్టంగా చదవాలని కష్టంగా కాకుండా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కొమురయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి పదికి పది జిపిఎస్ సాధించాలని పేర్కొన్నారు. అలాగే పాఠశాల తరపున రఘురాంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ, గీతా రాణి, శ్రీదేవి, స్వరూప, మంగ, పి ఈ టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** ఈ నెల 23న హన్మకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో జరిగే ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ ఉమ్మడి డివిజన్ మాజీ అధ్యక్షుడు, ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమన్వయ కమిటీ సభ్యులు మేకల కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేకల కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నామని, నాటి అనుభవాలను గుర్తు చేసుకునేందుకే ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు మెరుగు రమేష్,లాకావత్యాదగిరినాయక్, యనమల కిరణ్, బొల్లం సుధాకర్, సిరికొండ విక్రమ్, ఓలాద్రి వెంకన్న, సాయి నాథ్ తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తల కృషితోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది: బండి రమేష్



**కూకట్ పల్లి మార్చ్ 19 (ది క్రైమ్ న్యూస్):** కిందిస్థాయి కార్యకర్తల పోరాటపటిమతోనే కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి రాగలిగిందని, వారందరిని కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీ పై ఉందని, కచ్చితంగా వారిని కాపాడు కుంటుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. పార్టీ అగ్ర నాయకుడు రాజీవ్, రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి రేవంత్ రెడ్డి మాట తప్పని నాయకుడు అయ్యాడన్నారు. యువత మహిళల అభివృద్ధి లక్ష్యంగా చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందని, వాటిని వినియోగించుకొని పురోగతి సాధించాలని సూచించారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులతో బుధవారం బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో బండి రమేష్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా రాజీవ్ యువశక్తిపథకంలోఅర్హులైన కార్యకర్తలందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పార్టీవారికి అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బీసి నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి

**- జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బీసి నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం ఫోటో ,స్టడీ సర్టిఫికెట్, మొబైల్ నెంబర్ లతో ఆన్ లైన్ నందు దరఖాస్తుల సమర్పించాలని అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద బీసీ నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ బీసి యువత ఆన్ లైన్ పోర్టల్ వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని బిసి అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.

## యాదాద్రిలో 23న టిబిఎస్ఎస్ఎస్ ఎన్నికలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ బ్రాహ్మణ సహకార సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి ఎన్నికలు ఈనెల 23 ఆదివారం నాడు రాష్ట్ర అద్యక్షులు వెన్నంపల్లి జగన్ మోహన్ శర్మ, ప్రధాన కార్యదర్శి గాడిచర్ల నాగేశ్వర సిద్ధాంతి ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణగిరి దేవాలయంలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర కోశాధికారి డా.సముద్రాల విజయ సారథి ప్రకటించారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారి పదవులకు జరిగే ఎన్నికల్లో సంఘం సభ్యులు విధిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించే ఎన్నికలకు సంఘం సభ్యులు హాజరు కావాలని కోరారు. ఎన్నికల నిర్వహణ అధికారి దేశపతి రాజ శేఖర్ శర్మ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

## స్విమ్మింగ్ శారీరక, మానసిక ఉల్లాసాన్నిస్తుంది

**- ఏరియా ఎస్.ఓ.టూ జీఎం రాముడు**





**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** స్థానిక సింగరేణి సి.ఈ.ఆర్ క్లబ్ లోని స్విమ్మింగ్ పూల్ ను బుధవారం రామగుండం రెండవ ఏరియా ఎస్ఓ టూ జీఎం ఎం. రాముడు పున:ప్రారంభించారు. ఉదయం స్విమ్మింగ్ పూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన లాంచన ప్రాయంగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా యాజమాన్యం ఏర్పాటుచేసిన ఈ స్విమ్మింగ్ పూల్ ను ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు వినియోగించుకొవాలని, అన్నారు. పిల్లలు, పెద్దలు స్విమ్మింగ్ చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా, ఉల్లాసంగా ఉంటుందని, తద్వారా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటుందని ఆయన వివరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డివిజన్ డిజిఎం పర్సనల్ %఑% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, నిమ్ ఇంచార్జ్ ఎస్డీఎం. హుస్సైనీ, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, సివిల్ ఇఇ వినయ్ సాగర్, క్రీడా సూపర్వైజర్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకోండి

**- కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్) మార్చి 19:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకంతో యువతి యువతకు బాసటఅవుతుందని, కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం అమలుకు సహకరించిన, ఐటీ శాఖ శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వైనాలా రాజు మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తుంది, మూడు లక్షల వరకు ఆర్థిక సహాయం ఆయా కార్పొరేషన్ల ద్వారా అమలు జరుగుతుంది. ఏప్రిల్ 5/2025 వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువ కులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువవికాసం పథకం ద్వారా స్వ యం ఉపాధి ద్వారా యువతీ యువకులు తమ కాళ్లపై తాము నిలబడి ఆర్థికస్థితిగతులను మెరు గుపరుచు కునేందుకు యువతకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయాన్ని అందించాలని, ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా ఈ పథకం అమలు జరుగుతుంది. మార్చి 17న రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకంనీ ప్రారంభించింది. ఆర్థిక సహాయం కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ యువకులు చేసుకున్న దరఖాస్తులను ఏప్రిల్ 6 నుంచి మే 31వరకు పరిశీలించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న లబ్దిదారుల జాబి తాను ప్రకటించడం జరుగుతుంది, మంథని పట్టణ, లోని యువతి యువకులు ఉద్యోగ, ఉపాధి, ఆర్థికంగా వారిని ప్రోత్సహించే విధంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్న తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు, తెలియజేశారు.

## వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**- సింగరేణి ఏరియా జీఎం వెంకటయ్య**



**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ ఏరియా యాజమాన్యం బుధవారం సెక్టార్.3 పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు బుధవారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఉదయం పాఠశాల ఆవరణలో పాఠశాల కరస్పాండెంట్ ఏరియా డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య ముఖ్యఅతిథిగా హాజరై 10వ పరీక్షలు రాసే విద్యార్థులకు హాల్ టికెట్లు, పరీక్ష ప్యాడులు, పెన్నులు అందజేశారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. ఇలాంటి ఒత్తిడిలకు గురికాకుండా, ప్రణాళిక బద్ధంగా, సమయ పాలన పాటిస్తూ పట్టుదలతో చదివి, పరీక్షలు రాసి 100% ఉత్తీర్ణత సాధించి, ఉన్నత స్థాయికి ఎదిగి, సమాజంలో మంచి పౌరులుగా ఇటు పాఠశాలకు, అటు తల్లిదండ్రులకు, సింగరేణి సంస్థకు గుర్తింపు తేవాలని ఆశించారు. పాఠశాల కరస్పాండెంట్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా, అనారోగ్యాల పాలు కాకుండా, పౌష్టిక ఆహారం ఇస్తూ, తగినంత నిద్ర ఉండేలా జాగ్రత్త వహించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓ టు జిఎం ఎం.రాముడు, ఏజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, డీజీఎం లు మురళీకృష్ణ, ధనుంజయ్, సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే సీతారాముల కల్యాణ తలంబ్రాలు



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచ లంలో వచ్చే ఏప్రిల్ 6 వ తేదీన జరిగే శ్రీ సీతారాముల కల్యాణ కోటిగోటి తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకే డెలివరీ చేయనున్నట్లు తొర్రూర్ డిపో మేనేజరు పద్మావతి, టీజీఎస్ ఆర్టీసీ తొర్రూరు బస్టాండ్ లాజిస్టిక్స్ డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పీ చైతన్య కుమార్ తెలిపారు.కొంగుబంగారంగా కోర్కెలు తీర్చే ఆదర్శమూర్తుల శ్రీ రామ నవమి నాడు జరిగే కల్యాణ తలంబ్రాల కోసం భక్తులు ముందుగా బుకింగ్ చేసుకో వాలని కోరారు. ఒక్క తలంబ్రాల ప్యాకెట్ ధర రూ.151గా నిర్ణయించినట్లు పేర్కొ న్నారు. అందులో రెండు ముత్యాలు కూడా ఉంటాయని వెల్లడించారు.వివరాలకు9154298766,7995905915నంబర్లనుసంప్రదించాలనికోరారు.

## శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి

**- సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి-సుధాకరరావు**

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 19:** సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని రామగుండం-త్రీ ఏరియా సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి-సుధాకరరావు అన్నారు. బుధవారం లద్నాపూర్ గ్రామంలోని సేవా భవన్ నందు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణా తరగతులను సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి సుధాకరరావు సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం కూడా ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని అన్నారు. గతంలో శిక్షణ పొందిన చాలా మంది మహిళలు, ప్రస్తుతం స్వయం ఉపాధి పొందుతూ, ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా కార్యదర్శి మల్లేశ్వరి, సంయుక్త కార్యదర్శి ఉమాదేవి, శిక్షకురాలు స్వప్న, అభ్యర్థులు పాల్గొన్నారు.



# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికే పోలీస్ దర్బార్

**• అందరం సమన్వయంతో పని చేస్తూ కమిషనరేట్‌కు మంచి పేరు తేవాలి: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికే పోలీస్ దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అన్నారు. రామగుండం కమిషనరేట్ ఎఆర్ సిబ్బంది, అధికారులకు కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ దర్బార్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎఆర్ పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి, వారి నుంచి వినతిలను స్వీకరించి, ఒక్కొక్కరిని సమస్యలపై అడిగి తెలుసుకొని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏదైనా సమస్య ఉండి పోలీస్ దర్బార్‌లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్‌కి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చని అన్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ మనమందరం ఒక కుటుంబమని, అందరం సమన్వయంతో క్రమశిక్షణ, ప్రణాళికబద్దంగా డ్యూటీలను నిర్వర్తించాలని, రామగుండం కమిషనరేట్‌కి, తెలంగాణ పోలీస్ మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తన తో విధులు నిర్వర్తించినప్పుడు అదికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు చేశారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ, యూనిఫామ్ మీద గౌరవం ఉంటే చట్ట వ్యతిరేకమైన పనుల మీద ఆలోచన రాదని అన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉండాలని, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, మానసిక, శారీర ఒత్తిడి నుండి దూరం కావచ్చని అన్నారు. వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని, కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుందని, కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని సూచించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపు నిర్వహించి, సిబ్బంది, అధికారులు, వారి కుటుంబ సభ్యులకు హెల్త్ చెకప్ చేయించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో





అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఆర్ఐలు దామోదర్, వామన మూర్తి, సంపత్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టడం రాజ్యాంగానికి విరుద్ధమని మాల మహానాడు జాతీయ కార్యదర్శి కార్యదర్శి అశోద భాస్కర్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో మాల మహానాడు సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల మహేష్ తో కలిసి యశోద భాస్కర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కాకుండా దళితుల రిజర్వేషన్లు పెంచే దిశగా కృషి చేయాలని కోరారు. శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ దళిత జాతిని విచ్ఛిన్నం చేసే కుట్రలో భాగంగా మనువాదుల మెప్పుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా నిర్ణయం తీసుకోవడం మంచిది కాదని హెచ్చరించారు.దళిత జాతి రిజర్వేషన్లను పెంచేందుకు జాతీయ మాల మహానాడు ముందుండి పోరాటం చేస్తుందని,దళిత జాతి బిడ్డలందరు పాల్గొనాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ వేసి దళితుల సంఖ్యను తక్కువ చూపించి రిజర్వేషన్ తగ్గించడానికి కుట్రలు పన్నుతున్నారని,తక్షణమే వర్గీకరణ బిల్లును రద్దు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దళితుల మధ్య చిచ్చు పెట్టడంలో భాగంగానే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టారని దుయ్య బట్టారు. మాలలంతా



ఒక్కటే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రచార కార్యదర్శి చదల యాకాంతం, డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్, యువజన నాయకులు యనమల రాకేష్, మండల అధ్యక్షులు అనపర్తి నగేష్, పట్టణ అధ్యక్షులు గార అనిల్ , ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న మ్యాన్ హెూల్స్‌ను వెంటనే సరి చేయాలి

**• రామగుండం నగర కార్పొరేషన్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ**





**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** నగరంలోని 11వ డివిజన్, 33వ డివిజన్ లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థను అదనపు కలెక్టర్ పరిశీలించి ప్రమాదకరంగా ఉన్న మ్యాన్ హెూల్స్ ను వెంటనే సరి చేయాలని అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గతంలో నిర్మించిన రోడ్డుపై గల మ్యాన్ హెూల్స్ లోపలికి కుగిపోయి పిచ్చి మొక్కలు పెరగకుండా మ్యాన్ హెూల్స్ పై కప్పులను సరిచేయాలని అన్నారు. గోదావరిఖని లోని ప్రశాంత్ నగర్ లోని మల్కాపూర్ చెరువును అదనపు కలెక్టర్ పరిశీలించారు. చెరువుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మల్కాపూర్ చెరువు అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ రామగుండం పోలీస్ కమిషనర్ ను కలిసి ఆస్తి పన్ను వసూలు పై చర్చించారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, ఈఈ రామణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి ఉన్న ఇసుక రిచ్‌ల నుండే ఇసుకను తరలించాలి



**ముత్తారం.మార్చి.19.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని ప్రజలకు గృహ అవసరాల నిమిత్తం ఇసుకను తీసుకెళ్లేందుకు ముత్తారం మండలంలోని రెండు రిచ్ లకే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని అధికారులు తెలిపారు.ఈ విషయం పై ముత్తారం రెవెన్యూ అధికారులు ఖమ్మంపల్లి గ్రామంలో ట్రాక్టర్ యజమానులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఉచిత ఇసుక ముత్తారం,అడవిశ్రీరాంపూర్ గ్రామాల్లోని రిచ్ లలో మాత్రమే అనుమతులు ఉన్నాయని దాంతో పాటు మట్టి అవసరం ఉన్న వారు రెవెన్యూ అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు. అనుమతులు లేకుండా ఇసుక,మట్టిని తరలిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుకను తరలించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐలు శ్రీధర్, రాజబాబు, కార్యదర్శి,ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లి దిష్టిబొమ్మ దగ్ధానికి యత్నించిన బిఆర్ఎస్ నాయకులు

**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నూస్తులపూర్ స్టేజి వద్ద స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దిష్టిబొమ్మ దహననానికి యత్నించారు.పోలీసులు జోక్యం చేసుకుని కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేష్ మాట్లాడుతూ.... ఎమ్మెల్యే కవ్వంపల్లి చేసే అరాచకాలపై ప్రశ్నించినందుకు మాజీ ఎమ్మెల్యే రసమయి ఇంటిపై నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు దాడి చేశారని ఆరోపిస్తూ మాజీ ఎమ్మెల్యే రసమయి విమర్శిస్తే తిరిగి విమర్శించాలి కానీ దాడులు సరికావన్నారు.ఎమ్మెల్యేగా రసమయి సుమారు 50 కోట్ల అభివృద్ధి పనులు చేశాడని కాంగ్రెస్ ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి పై ప్రశ్నిస్తే దాడులు చేయడం మంచిది కాదన్నారు. దాడుల సంస్కృతిని కాంగ్రెస్ ప్రేరేపిస్తే ప్రతి దాడులు బిఆర్ఎస్ కూడా చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,అంతడుపుల సంపత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చర్చకు రాని రసమయి.. బెజ్జంకిలో కాంగ్రెస్ శ్రేణుల ఉద్రిక్తత

**బెజ్జంకి (ది క్రైమ్ న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలకేంద్రంలో ఎమ్మెల్యే కవ్వంపల్లిపై మాజీ ఎమ్మెల్యే రసమయి గత పదిరోజులుగా చేస్తున్న అసత్య ఆరోపణలకు రసమయితో బహిరంగ చర్చ నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మానకొండూర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ శ్రేణులు బుధవారం భారీగా మండలకేంద్రానికి తరలి వచ్చాయి.ముందస్తు సమాచారం మేరకు పోలీసులు రేణికుంట, గుండ్లపల్లి టోల్ ప్లాజా వద్ద, బెజ్జంకి, గన్నేరువరం మండలాల కార్యకర్తల రాకను అడ్డుకునేందుకు బెజ్జంకి వెళ్లే అన్ని దారుల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడంతో అయినా కాంగ్రెస్ శ్రేణులు అడ్డదారుల్లో బెజ్జంకి చేరుకుని ముందుగా చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి బిసి, ఎస్సీ వర్గీకరణ చేసినందుకు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలందరికీ కృతజ్ఞతలు అనంతరం సీనియర్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఒగ్గు దామోదర్, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో చర్చా వేదికను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వివిధ మండలాల నాయకులు తిమ్మాపూర్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి మాట్లాడుతూ..... చర్చకు రమ్మని సవాల్ విసిరితే దమ్ము ధైర్యం లేక పోలీసు బలగాలతో కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్ట్ చేయించడంతో రసమయికి భయం పట్టుకుందన్నారు.పేద ప్రజలకు వెళ్ళే విధంగా నీళ్ళను రసమయి తన ఫాం హౌస్ కు మళ్లించాడని కాలువను పూడ్చి ఫాం హౌస్ కు నీళ్ళు రాకుండా చేస్తామన్నారు.ఈ రోజు నుండి అబద్దపు మాటలు మానుకోవాలని రసమయి తాను చేసిన ఆరోపణలు నిరూపించు కోకుండా పబ్బం గడుపుతున్నాడని ఇది హెచ్చరిక మాత్రమేనని బుద్ధి మార్చుకోకపోతే గుండారంలోని రసమయి ఫాం హౌస్ పై దాడి తప్పదని హెచ్చరించారు. పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.....పది సంవత్సరాలు ఒక ఎమ్మెల్యేగా చేసి అసత్య ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజుగా భావిస్తున్నామన్నారు. రసమయి చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఎమ్మెల్యే ద కవంపల్లికి అధికారం అప్ప చెప్పారని ఈ ఏడాదిలో ఇలాంటి అభివృద్ధి జరిగిందో కళ్ళు తెరిచి చూడాలని రసమయికి సూచించారు. కవ్వంపల్లికి మంత్రి పదవి వస్తుందని జీర్ణించుకోలేక ప్రతిసారి ఆరోపణలు చేస్తూ ప్రజల్లో గందరగోళాన్ని సృష్టిస్తున్నాడన్నారు. రాష్ట్ర ఇన్చార్జికి కాంగ్రెస్ హై కమాండ్ కు , నేరుగా సోనియాగాంధీకే ఎన్ని ఫిర్యాదులు చేసిన ఎమ్మెల్యే కవంపల్లి కాలి గోటి మీద ఉన్న దుమ్మును కూడా ముట్టుకోలేవని ఎద్దేవా చేశారు. హరిహరులు అడ్డొచ్చిన కవంపల్లికి మంత్రి పదవి ఖాయమని దీంతో నియోజకవర్గ అభివృద్ధిని చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్లలో 50 సార్లు కోర్టు మెట్లు ఎక్కితే హరీష్ రావు కాళ్లు పట్టుకొని బెజ్జంకిలో ఉన్న కేసును కొట్టివేయించుకున్నాడని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో మాజీ ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నేతగా నియోజకవర్గ సమస్యలపై మాట్లాడే హక్కు రసమయికి ఉందని అంతేగాని లేనిపోని ఆరోపణలతో గందరగోళాలు సృష్టిస్తే నియోజకవర్గం నుండి తరిమి కొడతామని హెచ్చరించారు. ముస్కు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.....పది సంవత్సరాల కాలంలో రోడ్డ ఎందుకు వేయలేదని కవ్వంపల్లి ఎమ్మెల్యేగా ఏడాదిలో జంగంపల్లి చివరి వరకు డబుల్ రోడ్డు





పనులు జరుగుతున్నాయని కానీ ఎమ్మెల్యే కవ్వంపల్లిపై అసత్య ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడని బెజ్జంకి మండలాన్ని బంగారు మండలంగా చేస్తానని సిద్దిపేట జిల్లాలో కలిపడమే కాక ఎస్ 5 కెనాల్ ను గుండారానికి తీసుకురాలేదని ఎమ్మెల్యేగా రైతులకు కాకుండా తన ఫాం హౌస్ కు నీళ్ళను మళ్ళించాడని ఆరోపించారు.ఎల్ఓసి సిఎంఆర్ఎఫ్ చెక్కులపై రసమయికి అవగాహన లేకుండా తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని అవగాహన లేని ఎమ్మెల్యేగా నిర్మించిన కాలువలకు తూములు పెట్టకుండా చెరువులు నిండని పరిస్థితి నెలకొందని తూములను ఏర్పాటు చేసి చెరువులను నింపి ఏడాదిలో కాంగ్రెస్ మండలంలోని రైతులకు సాగునీరు అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.పులి కృష్ణ మాట్లాడుతూ....ఎమ్మెల్యే కవ్వంపల్లిపై చేసిన అసత్య ఆరోపణలక దమ్ముంటే రమ్మని విసిరిన సవాల్ కు ఇంతవరకు రాలేదని రసమయిని ప్రజలు మరిచిపోయారన్న దుర్బుద్ధితో రాజకీయ ఉనికి కోసమే అసత్య ఆరోపణలు చేస్తున్నాడని సాయంత్రమైనా రసమయి వచ్చేవరకు ఇక్కడే ఉంటామని నిరసన తెలుపుతూ ఎమ్మెల్యే కవంపల్లి పై ఆరోపణలు చేస్తే బాగుండదని హెచ్చరించారు.ఎంతసేపైనా రసమయి చర్చకు రాకపోవడంతో కాంగ్రెస్ శ్రేణులు గుండారంలోని రసమయి ఫార్మ్ హౌస్ ముట్టడికి ప్రయత్నించేందుకు మండల కేంద్రం నుండి పరుగులు తీయగా పోలీసులు వెంట పడి పట్టుకున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఉన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ విషయం తెలుసుకకుని కార్యక్రమాన్ని విరమించి, పూర్తిస్థాయిలో పోలీసులకు సహకరించాలని ఆదేశించడంతో కాంగ్రెస్ శ్రేణులు ఫాం హౌస్ ముట్టడిని విరమిస్తూ ఇకనైనా రసమయి అసత్య ఆరోపణలు మానుకోకపోతే ఏప్రిల్ 14న ఖచ్చితంగా ఫార్మ్ హౌస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,అన్ని మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసులు చౌరస్తా దాటనియ్యలే... దాడి చేశారంటూ మళ్లీ అసత్యం

## ● అల్లూరి శ్రీనాథ్ రెడ్డి

**బెజ్జంకి (ది క్రైమ్ న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయిలో బుదవారం నిర్వహించిన బహిరంగ చర్చకు రాకపోగా కాంగ్రెస్ నాయకులు తన ఫాం హౌస్ పై దాడీ చేశారంటూ మాజీ ఎమ్మెల్యే రసమయి చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ శ్రేణులు మండిపడ్డారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మాజీ సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ..... బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరితే సవాల్ ను స్వీకరించి చర్చకు రాకుండా భయపడి ఫాంహౌస్ లోనే ఉన్నాడనీ ఆరోపించారు.అంతే కాక ఎమ్మెల్యే నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులను నాపై దాడి చేయడానికి పంపి నా ఇళ్ళు కాళవెట్టి నన్ను చంపడానికి ఉసిగొల్పాడని మళ్ళీ అసత్య ఆరోపణలు చేస్తున్నాడన్నారు. అయ్యా నిన్ను చర్చకు రమ్మన్నామే కాని నీ ఫాంహౌస్ కి ఎవ్వడు రాలే పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులను బెజ్జంకి చౌరస్తా కూడా దాటనివ్వలేదని గుర్తు చేస్తూ దాడీ జరగకున్నా జరిగిందని మళ్ళీ అసత్య ఆరోపణలు చేస్తున్నావన్నారు. గన్నేరువరం మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కనీస గౌరవ మర్యాదలు ఇవ్వకుండా ఇష్టమైన రీతిలో మాట్లాడు తున్నారన్నావు కదా మర్యాద అడుక్కుంటే రాదని ఇచ్చి పుచ్చుకుంటే వస్తుందన్న విషయం తెలిసే కనీస ఇంగిత జ్ఞానం కూడా రసమయికి లేదని ఎద్దేవా చేశారు. నిజం చెప్పే దమ్ము ధైర్యం లేకనే భయంతో నీ తొత్తు చానళ్లలో,నీ చెంచా గాళ్ళతో నాపై కాంగ్రెస్ నాయకులు దాడి చేసారంటూ అసత్య ప్రచారాలు చేయిస్తున్నామని మండిపడ్డారు. వాపుని చూసి బలుపు అనుకునే రసమయికి కాంగ్రెస్ పార్టీ నాయకులు చెమటలు



పట్టించారని సిఎం రిలీఫ్ ఫండ్ లో రెండు,మూడు కోట్ల స్కాం జరిగిందని ఆధారాలతో సహా విలేకరుల సమావేశం పెట్టీ చూపించాలని సూచించారు. అంతేకాని ఎమ్మెల్యే కవ్వంపల్లిపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఇది ట్రైలర్ మాత్రమే ముందు ముందు ఇంకా సినిమా చూపిస్తామంటూ రసమయిని అల్లూరి శ్రీనాథ్ రెడ్డి హెచ్చరించారు. తిమ్మాపూర్ మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాసరావు నాయకులు తదితరులు శ్రీనాథ్ రెడ్డి వెంట ఉన్నారు.

# డిటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక..



**ముత్తారం.మార్చి.19.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం డిటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా ఈ.లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్. రాజ్ కుమార్, ఉపాధ్యక్షులుగా కె.ప్రవిణ్, వి.వీణ,యు. రాజేశ్వరీ, జిల్లా కౌన్సిలర్ లుగా డి.మల్లయ్య, జి.వసుమతి, ఎం మమత, కార్యదర్శులుగా జె లక్ష్మణ్, ఏ.విద్యాసాగర్, రమేష్ రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ.. వృత్తి నిబద్దత - సామాజిక బాధ్యత అనే నినాదంతో పనిచేస్తూ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో మా వంతు కృషి చేస్తామని తెలుపుతూ మండల విద్యాధికారి హరిప్రసాద్ కి కమిటీ నివేదిక అందజేశారు.

# ఆస్తి పన్నుల వసులలో తొలి స్థానంలో జమ్మికుంట మున్సిపాలిటీ


## - కమిషనర్ను ప్రత్యేకంగా అభినందించిన అధికారులు

**జమ్మికుంట మార్చి 19 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఆస్తి పన్నుల వసూళ్లలో 100 శాతం వసూళ్లు చేసి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించిన జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ను బుధవారం ఉదయం అడిషనల్ కలెక్టర్, జమ్మికుంట మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ ప్రఫుల్ దేశాయ్ లు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో మొదటి స్థానం సాధించడం సంతోషకరమని ఆయన అన్నారు. పన్నుల వసూళ్లలో సహకరించిన పట్టణ ప్రముఖులకు, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, తాజా మాజీ వైస్ చైర్మన్ దేశిని స్వప్న, మాజీ కౌన్సిలర్ లకు, ప్రజా ప్రతినిధులకు, మున్సిపల్ అధికారులకు, ప్రతి ఒక్కరికీ కమిషనర్ మహమ్మద్ అయాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ నరేష్, టీపీఓ శ్రీధర్, జే ఏ ఓ రాజశేఖర్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, భాస్కర్, వాణి, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పలువురు పాల్గొన్నారు.



# ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 19:** రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-త్రీ, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు బుధవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 174 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 46 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 25 మంది ఉద్యోగులు హాజరై, 22 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్వోటుజియం జి.రఘుపతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు డి.తిరుపతిరావు, బి.శ్రీనివాస్, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి, సివిల్ విభాగం అధికారి ఫణీంద్ర, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ

## - మనం చేసే సహాయం పేదవారికి ఆకలి తీర్చడమే

## - మేకల మారుతి యాదవ్




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 19:-** రామగిరి మండలం సెంటినరీకాలనీలోని సాయి శ్రీ మెడికల్ షాప్ బొద్దుల వెంకటరమణ రజిత కుమారుడు అభినయ్ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని పన్నూరు గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం సింగరేణి యువ బలగం ప్రతినిధి మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ మిత్రుడు ఎంపటి శేషి కుమార్ ద్వారా సింగరేణి యువ బలగం టీంకి కుటుంబ పరిస్థితి చెప్పగానే స్పందించి సహాయం చేసిన బోద్దుల అభినయ్ కి కృతజ్ఞతలు. మనం చేసే సహాయం పేదవారికి ఆకలి తీర్చడమే ధ్యేయంగా పనిచేయాలనే సంకల్పంతో కృషి చేస్తున్న సింగరేణి యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు గండి శ్రీనివాస్,సతీష్,భాస్కర్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో పదవతరగతి వీడ్కోలు వేడుకలు





**కరీంనగర్ టౌన్,మార్చ్ 19(ది క్రైమ్ న్యూస్):** స్థానిక భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రమణరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా జీవితంలో ఉన్నతస్థాయిని చేరుకోవాలంటే ఎన్నో ఒడిదోడుకులను ఎదుర్కోవలసి ఉంటుందని అన్నారు. మానవ సంబంద బాంధవ్యాలు చాలా ముఖ్యమని, అందరికి ఆరోగ్యం పట్ల అవగాహనతో మంచి అలవాట్లతో మెదలాలని తెలిపారు. ఈ సంవత్సరం పదవతరగతి విద్యార్థులు త్వరలో రాయబోవు పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని కాంక్షించారు. భవిష్యత్తులో ప్రతి విద్యార్థి చక్కని స్థానంలో నిలవాలని కోరుకున్నారు. విద్యార్థులు కూడా తమ పాఠశాల అనుభవాలను, అనుభూతులను చక్కగా పంచుకున్నారు. చివరిగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# బిసిలను మోసం చేసే బడ్జెట్ ఇది..

## - గుంజపడుగు హరిప్రసాద్, బిసి కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు



**కరీంనగర్ టౌన్, మార్చ్ 19(ది క్రైమ్ న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రతి ఏడాది బిసిల సంక్షేమం కోసం ఇరవై వేల కోట్ల రూపాయలు ల బడ్జెట్ కేటాయిస్తాం అని ప్రకటించి గత బడ్జెట్ లో మరియు ఇప్పుడు నామమాత్రపు నిధులు కేటాయించి బిసిలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది.తెలంగాణలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను ముఖ్యంగా బిసిలను మోసం చేసింది.ఎన్నికల్లో విజయం సాధించి, అధికారంలో వచ్చిన రోజు నుండే రకరకాల కుంటి సాకులతో ఇచ్చిన హామీలపై వెనక్కి వెళ్ళే ప్రయత్నం చేస్తుంది. ఆరు గ్యారంటీలను అమలు చెయ్యకుండా ఏవేవో కొర్రీలు పెట్టి కొన్ని పథకాలకు ఎత్తేస్తుంది ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలను బిసి సమాజం నమ్మి ఓట్లు వేస్తే వారిని అవకాశం వచ్చిన ప్రతిసారీ ప్రజలను మోసం చేస్తుందని బిసి కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# అమ్మవార్ల దయతో గెలిచా.. కరీంనగర్‌కు రుణపడి ఉంటా...

## - పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి



కరీంనగర్ టౌన్, మార్చ్ 19(ది క్రైమ్ న్యూస్): కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి శ్రీ మహాశక్తి దేవాలయ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గురు కొలువైన దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి అమ్మవార్ల దయ, దీవెనలతో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించానని, కరీంనగర్ కు రుణపడి ఉంటానని తెలిపారు. ముఖ్యంగా తన విజయం కోసం అహర్నిశలు కృషిచేసిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ క్షేత్రాల బాధ్యులు , పట్టభద్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీగా తన బాధ్యతను నెరవేర్చడానికి తగిన కార్యాచరణ తో ముందు కొనసాగుతానని తెలిపారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం శాసన మండలిలో గళం విప్పుతానని, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తానన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్, బండ రమణారెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ కార్యాలయంలో చేలివేంద్రం ఏర్పాటు

## - ప్రారంభించిన తహాసిల్దార్ ఎండి వకీల్




**ధర్మారం, మార్చి,19 (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల రెవెన్యూ కార్యాలయంలో బుధవారం రోజు చెలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా తహశీల్దార్ ఎండి వకీల్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు దూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తుంటారు కాబట్టి త్రాగు నీరు అందించాలని చెలివేంద్రం ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ ఉదయ్ కుమార్, మండల గిర్దావర్లు మరియు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

## ఏటీఎం పిన్ ఎవరితోనూ పంచుకోకండి

**- అనుమానాస్పద వ్యక్తుల పట్ల జాగ్రత్త : జమ్మికుంట సిఐ వరగంటి రవి**



**జమ్మికుంట మార్చి 19 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలో బ్యాంకు మోసాలు ఏటీఎం దొంగతనాలు జరుగుతున్న సందర్భంలో ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండడంతో పాటు వారికి సంబంధించిన మొబైల్ ఎటిఎం పిన్ నెంబర్లు ఓటిపి పాస్వర్డ్లు ఎవరికి షేర్ చేయకూడదు అలాగే తెలిసిన వారికి కూడా ఏటీఎం కార్డులు ఇవ్వకూడదు పిన్ నంబర్ రహస్యంగా ఉంచాలని,ఏటీఎం పిన్ ఎవరితోనూ పంచుకోకూడదని, పిన్ నంబర్ టైప్ చేస్తున్నప్పుడు కీ ప్యాడ్‌ను చేతితో కవర్ చేయాలని, అనుమానాస్పద వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,ఏటీఎం దగ్గర అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఎవరైనా మీ సహాయం అవసరమని చెప్పినా, లేదా సహాయం చేస్తామని చెప్పినా అప్రమత్తంగా ఉండాలి అని సీఐ వరంగంటి రవి సూచించారు.

## ఎంఎల్‌ఏ పై అసభ్యకర పోస్టులు....ఇద్దరిపై కేసు నమోదు

**ఇల్లంతకుంట (ది క్రైమ్ న్యూస్):** సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ కు చెందిన కముటం శ్రీధర్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన పసుల బాబు అనే మరోవ్యక్తి పేస్ బుక్, వాట్సాప్ లో ఎమ్మెల్యే కవ్వంపల్లి పాత ఫోటోలను మార్ఫింగ్ చేసి ఎమ్మెల్యే ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా పోస్టులు పెడుతున్నారని మండలానికి చెందిన భూంపల్లి రాఘవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం ఇద్దరిపై కేసు నమోదు చేసుకున్నట్లు తెలుపుతూ మండలంలో ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగారెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో, వాట్సాప్ గ్రూపులలో అసభ్యకరమైన రాతలు, వీడియోలు పోస్ట్ చేసినట్లైతే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఇల్లంతకుంట ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో యువతను విస్మరించిన తెలంగాణ ప్రభుత్వం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో యువతను విస్మరించిందని సిపిఐ పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2025-26 కు సంబంధించి ఇందులో విద్యా వైద్యం కి సంబంధించిన బడ్జెట్లో నామినల్ ప్రవేశపెట్టారనది సిపిఐ పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నామని, గతంలో విద్యా రంగానికి సంబంధించి 7.3 శాతం ఇస్తే ఈ బడ్జెట్ లో 7.5% మాత్రమే అంటే 0.2% మాత్రమే పెంచుతున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందనీ ,యువజన రంగానికి సంబంధించి కనీసం కమిషన్ వేయకుండా ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయకుండా 3000 రూపాయలు నిరుద్యోగులకి నిరుద్యోగ భృతి ఇస్తామన్న ప్రభుత్వం ఇవ్వడంలో పూర్తిగా వైఫల్యం చెందిందనీ, ప్రధానంగా ఈ తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యం యువజన రంగాలకు సంబంధించిన నామినల్ బడ్జెట్ గా ప్రవేశపెట్టినదనీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా భావిస్తామని తెలిపారు.

## పన్నుల వసూళ్లలో మొదటి స్థానంలో హుజురాబాద్ మున్సిపాలిటీ...



**హుజురాబాద్ మార్చి 19 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ మున్సిపాలిటీ ఇంటి పన్నుల వసూళ్ళ లో మొదటి స్థానంలో నిలిచింది. ఈ ఆర్థిక సంవత్సరం కు గాను 100 శాతం ఇంటి పన్నులు వసూళ్ళ చేసి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 143 మున్సిపాలిటీ లు ఉండగా హుజురాబాద్ మొదటి స్థానంలో ఉండడడం గర్వనీయం. మున్సిపాలిటీ లోని 30 వార్డుల్లో 8917 నివాసాలు ఉండగా రూ.2 కోట్ల 64 లక్షల బకాయిలు ఉన్నాయి. గత రెండు నెలల క్రితం బదిలీ పై వచ్చిన సమ్మయ్య చొరవతో సిబ్బంది స్పెషల్ డ్రైవ్ చేపట్టి 100 శాతం ఇంటి పన్నులు వసూళ్లు చేయడం లో సఫలీకృతం అయ్యారు. 8917 నివాసాల కు గాను రూ.2 కోట్ల 64 లక్షలు వసూళ్ళు అయ్యాయి. ప్రభుత్వ కార్యాలయాల ద్వారా పోలీస్ శాఖ నుండి రూ.5 లక్షల 41 వేలు, కోర్టు బిల్డింగ్ ల ద్వారా రూ.3 లక్షల 80 వేలు, ఎంపిడివో కార్యాలయం ద్వారా రూ.1 లక్షల18 వేలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రూ.1 లక్ష 18 వేలు,చెల్లింపు లు జరిగాయి.వంద శాతం పన్నులు వసూళ్ళు జరిగిందున, 15 వ ఆర్థిక సంఘం నుండి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులు సత్వరమే వచ్చే అవకాశం ఉందని కమిషనర్ సమ్మయ్య తెలిపారు. పట్టణ ప్రజలు 100 శాతం పన్నులు చెల్లించి మున్సిపాలిటీ సిబ్బందికి సహకరించినందున కృతజ్ఞతలు తెలిపారు.

## వకీల్ పల్లి గని పిట్ కమిటీ సభ్యుల పరిచయం

**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ ఏరియా పరిధిలోని వకీల్‌పల్లి గని యాజమాన్యానికి బుధవారం తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) పిట్ కమిటీ సభ్యుల పరిచయం జరిగింది. ఉదయం గనికి వచ్చిన సంఘం ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, గని ఏజెంట్ నెహ్రూ, మేనేజర్ రవి కిరణ్ లను కలిసి, గని ఫిట్ కమిటీ సభ్యులను పరిచయం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్మిక సమస్యలను తమ సంఘం యాజమాన్యం దృష్టికి ఎప్పటి కప్పుడు తెస్తుందని, రక్షణ, ఉత్పత్తి విషయంలో పూర్తిస్థాయిలో సహకరిస్తుందని అన్నారు. తమ సంఘం ఫిట్ కమిటీ గని అభివృద్ధిలో భాగస్వామిగాఉంటూ..కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని, విషయాన్ని దృష్టిలో ఉంచుకుని పిట్ కమిటీకి సహకరించాలని ఆయన గని యాజమాన్యాన్ని కోరారు. ఈ పరిచయ కార్యక్రమంలో సంఘం కేంద్ర కమిటీ సభ్యులు రవితేజ, మల్లేష్ నాయక్, శ్రీనివాస్, వెంకటస్వామి, సలహా కమిటీ సభ్యులు బిక్షపతి, పిట్ కార్యదర్శి వెంకటేశం, సహాయ కార్యదర్శి శ్రావణ్, కోశాధికారి మనోజ్, రిలే ఇన్చార్జీలు రామ్ చరణ్ సాగర్, వినోద్, అజయ్, రంజిత్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, శంకర్, సతీష్, జీవన్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలి

**• జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి, మార్చి - 19:(ది క్రైమ్ న్యూస్):** సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి వాటిని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. పరిష్కరించబడిన ఫిర్యాదులపై వచ్చే వారం సమగ్ర నివేదిక అందించాలని స్పష్టం చేశారు. ప్రజావాణికి గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టరేట్ ఏఓను ఆదేశించారు. అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి తు.చ. తప్పకుండా సమయపాలన పాటించాలని ఆదేశించారు. అధికారుల హాజరు తీసుకోవాలని స్పష్టం చేశారు. కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన బొల్లం అంజన్న అనే దివ్యాంగుడు తనకు ఐదు సంవత్సరాలు నుండి పింఛను వస్తున్నదని ప్రస్తుతం పింఛను రావడం లేదని తిరిగి పింఛను మంజూరు చేపించాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం డిఆర్డిఓకు ఎండార్స్ చేశారు. మల్హర్ మండలం తాడిచర్ల గ్రామానికి చెందిన ఇందారపు కుమార్ తాను కూలి పనులకు వెళ్ళగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో రెండు ఇళ్ళు దగ్ధమయ్యాయని, ఆస్తి నష్టం జరిగిందని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆర్థిక సహాయం అందించాలని చేసిన దరఖాస్తును కలెక్టరేట్ డి సెక్షన్ పర్యవేక్షకునికి ఎండార్స్ చేశారు. భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామానికి చెందిన భీమవరం శంకరాచారి తాను తెలంగాణ గ్రామీణ బ్యాంకు చెల్పూరు బ్రాంచ్ లో పంట రుణం తీసుకున్నానని, బ్యాంక్. మేనేజర్ తప్పిదం వల్ల అట్టి రుణం మాఫీ కాలేదని, తన కూతురు పంట రుణం తీసుకున్నట్లు నమోదు చేశారని, సరిచేసి తనకు రైతు రుణమాఫీ చేయగలరని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం ఎల్డిఎం కు ఎండార్స్ చేశారు. భూపాలపల్లి మండలం పెరుకపల్లి గ్రామానికి చెందిన మాదం కుమార్ స్వామి నీటి సమస్యతో బాధపడుతున్నారని ఇంటి నిర్మాణం చేపట్టిన తనకు నీటి సౌకర్యం లేక వేరే గ్రామం నుంచి నీళ్లు తేవాల్సిన పరిస్థితి వచ్చిందని కావున తనకు మిషన్ భగీరథ మంచినీటి కనెక్షన్ ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం ఆర్డబ్ల్యూఎస్ ఈఈ కి ఎండార్స్ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ

**- ధనం కాదు గుణం ముఖ్యం - మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి**




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 19:-** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో బుధవారం ఆర్జీ-త్రీ , ఏపిఏ ఏరియాలోని అడ్రియాల గనిలో మల్టి జాబ్ వర్కర్ గా పనిచేస్తున్న తాడబోయిన కుమారస్వామి శ్యామల వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ ,క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ధనం కన్న గుణం ముఖ్యమని, సహాయం పొందినప్పుడు వారు ఇచ్చే ఆశీర్వచనాలే మనలని కాపాడుతాయని, లయన్స్ క్లబ్ చేస్తున్న సేవ కార్యక్రమాలకు ఆకర్షితులై కుమార స్వామి శ్యామల దంపతులు గతంలో వారి కూతురి పెట్టిన రోజున సహాయం చేయడం జరిగింది. ఈరోజు మళ్ళీ వారి పెళ్లి రోజున కూడా నిరుపేద కుటుంబానికి సహాయం చేయడానికి ముందుకు వచ్చిన ఈ దంపతులను ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది ముందుకు రావాలని కోరుతూ అలాగే దంపతులకు మనస్ఫూర్తిగా లయన్స్ క్లబ్ తరుపున కృతజ్ఞతలు మరియు ఎప్పటికప్పుడు దాతలను సంప్రదించి ప్రతి చిన్న అవకాశాన్ని వదులుకోకుండ వారిచే ఎక్కువమంది పేదవారికి సహాయం చేయాలనే సంకల్పంతో ఇలాంటి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్న డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, గొట్టముక్కుల మల్లేష్, కొట్టే స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 19:** రామగుండం-త్రీ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం అయినటువంటి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ప్రతినిధులతో బుధవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా నివాస గృహాల పరిసరాలలో చెత్తను శుభ్రపరచడం, తడి చెత్త, పొడి చెత్త తీసుకుపోవడానికి వాహనాలను ఏర్పాటు చేయడం, తగిన ప్రచారం చేయడం, ఓసిపి-వన్ లో షవల్స్ లోడ్ తీసుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేయడం, షావల్స్ లోని ఏ.సి.లు మరమ్మతు చేయించడం, విడిభాగాలు అందుబాటులో ఉండే విధంగా చూడడం. ఓసిపి-వన్ , ఓసిపి-టు వర్క్ షాప్ లలో రేకులు, పైపులు మరమ్మతులు చేయించడం. ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగికి సన్మానం చేయడానికి ఖర్చు 3,500 రూపాయల నుండి 6,000 రూపాయలకు పెంచడం, చనిపోయిన ఉద్యోగి దహన సంస్కారాల ఖర్చు 5000 రూపాయల నుండి 15,000 రూపాయలకు పెంచడం, సెంటినరీ కాలనీలోని టీ -టు క్వార్టర్స్ ముందుగల మెయిన్ రోడ్డు నుండి తెలంగాణ కూడలి వరకు షాప్స్ కట్టించడం, క్యాంటీన్ కూరగాయల యూనిట్ రేట్ ను 20 రూపాయల నుండి 50 రూపాయలకు పెంచడం, అడ్రియాల లాంగ్ వాల్ గని ఉద్యోగులకు చైర్ లిఫ్ట్ ఆగినప్పుడు, మైన్ క్రూసర్ ఏర్పాటు చేయడం, అడ్రియాల లాంగ్ వాల్ ఉద్యోగులకు వెయ్యి నూతన లాకర్లు ఏర్పాటు చేయడం, జి.యం.కార్యాలయంలోని ఉద్యోగుల మూత్రశాలలకు అవిరామంగా నీటిని సరఫరా చేయడం, 2 వీలర్, 4 వీలర్ పార్కింగ్ షెడ్లలో ఫ్లోరింగ్ చేయించడం, త్రాగు నీటి కోసం నూతన వాటర్ కూలర్ ఏర్పాటు చేయడం లాంటి పది అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం.లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు ఎ.రామారావు, సాయికృష్ణ, గడ్డం తిరుపతి, ఎస్పోటుజియంలు జి.రఘుపతి, బి.సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి. హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, కాశీ విశ్వేశ్వర రావు, అధికారులు మతీన్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ, అభివృద్ధికి కేరఫ్ రాష్ట్ర బడ్జెట్..

**- మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయ లక్ష్మి..**



**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ సంక్షేమం, అభివృద్ధి కి కేరాఫ్ గా మారిందనీ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నివర్గాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.సమ్మిళిత అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందనీ, విద్యా, వైద్య, వ్యవసాయం, గృహ నిర్మాణం(ఇందిరమ్మ ఇళ్లకు) కూ పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు. బడ్జెట్ పై ప్రతిపక్షాల ఆరోపణలు అర్థరహితమని చెప్పారు. అప్పుల ఊబిలో కోరుకుపోయిన రాష్ట్రాన్ని ప్రణాళికతో ముందుకు నడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా రంజక బడ్జెట్ : మహంకాళి రాజన్న.. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా రంజక బడ్జెట్ అనీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహంకాళి రాజన్న అన్నారు.అన్నివర్గాలకు సమూచిత స్థానం కల్పిస్తూ బడ్జెట్లో కేటాయింపులు జరిపారని రాజన్న కొనియాడారు. వ్యవసాయం రంగానికి రాష్ట్రం ప్రభుత్వం పెద్ద పీట వేయడం సంతోషకరంమన్నారు. ప్రతి నియోజకవర్గం కూ 3500 ఇల్లు కేటాయిస్తామని పేర్కొని, అందుకు అవసరమైన బడ్జెట్ కేటాయించడం హర్షనీయమని పేర్కొన్నారు. పేదల కల సాకరం అయ్యేలా బడ్జెట్ కేటాయించినా రేవంత్ రెడ్డి ప్రభుత్వనికి రాజన్న ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్సీ అంజిరెడ్డిని సన్మానించిన నాయకులు



**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీగా విజయం సాధించి మొదటిసారి జిల్లాలో దైవదర్శనాలకు వచ్చిన ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్సీగా ఘనవిజయం సాధించిన తర్వాత ప్రముఖ పుణ్యక్షేత్రాలైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని, ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడానికి కుటుంబ సమేతంగా బుధవారం జగిత్యాలకు వచ్చిన అంజిరెడ్డిని బిజెపి, ఆర్ఎస్ఎస్, తపస్ తదితర సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు అశోక్ రావు, మదన్ మోహన్ రావు, సంపూర్ణ చారి, తపస్ నాయకులు నరేందర్ రావు, కొలిచాల రవీందర్, మహిపాల్ రెడ్డి, లక్ష్మణరావు, మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు తదితరులు ఉన్నారు..

## కర్ణవేద కార్యక్రమంలో పాల్గొని, చిన్నారిని ఆశీర్వదించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 19:-** రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంలోని' సి ' బ్లాక్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ సభ్యులు,శ్రీరామ టెంట్ హౌజ్ పోలు హర్షిత - హరీష్ ల ఏకైక పుత్రిక హిమాన్షి కర్ణ వేద కార్యక్రమంలో పాల్గొని, చిన్నారిని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎల్లె రామ్మూర్తి, మాజీ సర్పంచ్ ఎరుకల బాపురావు, ఎండీ .చాంద్ పాషా, నాడెం శ్రీనివాస్, సట్ల రాజ్ కుమార్,తొట్ల ప్రసాద్,బాద్రాపు శ్రీనివాస్, మేడగొని నరేందర్, మాదాసి శ్రీనివాస్, గాజుల వెంకటేష్, సంతోష్, గట్టయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తపోటును నియంత్రించే సూపర్ ఫుడ్ ఇదొక్కటే..



## రోజూ తింటే మీ శక్తి రెట్టింపు!

సగ్గుబియ్యం.. చాలామందికి ఇష్టమైన ఆహారం. వీటిని పాయసం, కిచిడీ, వడలు వంటి వివిధ రకాల వంటకాల్లో ఉపయోగిస్తారు. సగ్గుబియ్యం చూడటానికి తెల్లగా గుండ్రంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో పిండి పదార్థాలు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. సగ్గుబియ్యం తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. శక్తిని పెంచుతుంది: సగ్గుబియ్యంలో పిండి పదార్థాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. శారీరక శ్రమ చేసేవారికి, క్రీడాకారులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. నీరసంగా అనిపించినప్పుడు సగ్గుబియ్యంతో చేసిన ఆహారం తీసుకోవడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. దీనిలో ఫైబర్ కూడా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం సమస్యతో బాధపడేవారికి ఇది ఒక మంచి ఆహారం. సగ్గుబియ్యం తేలికగా జీర్ణమవుతుంది. కాబట్టి కడుపు నొప్పి, అజీర్తి వంటి సమస్యలు ఉండవు. ఇన్నర్ వేర్ చూపించిన కీర్తి సురేశ్ ..జాకెట్ ఓపెన్ చేసి మరీ రచ్చ ఎముకలను బలంగా చేస్తుంది: సగ్గుబియ్యంలో కాల్షియం, ఐరన్ మరియు విటమిన్ కె వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా చేయడానికి సహాయపడతాయి. పిల్లలకు, వృద్ధులకు ఇది చాలా మంచి ఆహారం. ఎముకల సాంద్రతను పెంచడానికి సగ్గుబియ్యం ఉపయోగపడుతుంది. దీనిలో కేలరీలు అధికంగా ఉంటాయి. బరువు పెరగాలనుకునే వారికి ఇది ఒక మంచి ఎంపిక. బలహీనంగా ఉన్నవారు సగ్గుబియ్యంతో చేసిన ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన బరువును పొందవచ్చు. రక్తపోటును నియంత్రిస్తుంది: సగ్గుబియ్యంలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అధిక రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఇది ఒక ఆరోగ్యకరమైన ఆహారం. ఇది రక్తనాళాలను వెడల్పు చేసి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. సగ్గుబియ్యంలో ఫోలిక్ యాసిడ్ ఉంటుంది. ఇది గర్భిణీ స్త్రీలకు చాలా అవసరం. ఇది పుట్టబోయే బిడ్డలో జన్యుపరమైన లోపాలను నివారిస్తుంది. గర్భిణీ స్త్రీలు సగ్గుబియ్యంతో చేసిన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. శరీరానికి చలువ చేస్తుంది: సగ్గుబియ్యం శరీరానికి చలువ చేస్తుంది. వేసవి కాలంలో దీనిని తీసుకోవడం వల్ల శరీరం వేడి నుండి ఉపశమనం పొందుతుంది. సగ్గుబియ్యం పాయసం, సగ్గుబియ్యం జావ వంటివి వేసవిలో తీసుకోవడానికి మంచి ఎంపికలు. సగ్గుబియ్యంలో ప్రోటీన్లు కూడా ఉంటాయి. ఇవి కండరాలను బలపరచడానికి సహాయపడతాయి. వ్యాయామం చేసేవారికి, కండరాల పెరుగుదల కోసం ప్రయత్నించే వారికి ఇది ఉపయోగకరంగా ఉంటుంది. దీనిలో ఉండే కొన్ని విటమిన్లు మరియు ఖనిజాలు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇది శరీరాన్ని వ్యాధుల నుండి కాపాడుతుంది. సగ్గుబియ్యం ఒక ఆరోగ్యకరమైన , పోషకమైన ఆహారం. దీనిని మీ ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. అయితే, మితంగా తీసుకోవడం మంచిది. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, వైద్యుడిని సంప్రదించిన తర్వాతే సగ్గుబియ్యం తీసుకోవడం ఉత్తమం..




## బొప్పాయితో ఈ సీడ్స్ కలిపి తీసుకుంటే మీ శక్తి రెట్టింపు.. రెచ్చిపోతారు ఇక!

ఆరోగ్యంపై శ్రద్ధ చూపే ప్రతి ఒక్కరికీ ప్రకృతి ఎన్నో అద్భుతమైన వరాలను అందిస్తోంది. అలాంటి వాటిలో బొప్పాయి, చియా విత్తనాలు ముఖ్యమైనవి. ఇవి రెండూ విడివిడిగా ఎన్నో పోషక విలువలను కలిగి ఉంటాయి. మరి ఈ రెండింటినీ కలిపి తీసుకుంటే మీ శరీరంలో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయో తెలుసా? ఇది నిజంగా ఒక అద్భుతమైన ఆరోగ్య కలయిక అని చెప్పవచ్చు! జీర్ణక్రియకు ఊతం: బొప్పాయిలో ఉండే పపైన్ అనే ఎంజైమ్ ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ఇక చియా విత్తనాల్లో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రంగా ఉంచడమే కాకుండా మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. ఈ రెండూ కలిసి మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, ఆహారం నుండి పోషకాలు బాగా గ్రహించబడేలా చేస్తాయి. కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు తగ్గిపోతాయి. శక్తిని పెంచే సహజ వనరు: ఉదయం బొప్పాయి , చియా విత్తనాలను కలిపి తీసుకుంటే రోజంతా మీకు కావాల్సిన శక్తి లభిస్తుంది. బొప్పాయిలో ఉండే సహజ చక్కెరలు తక్షణ శక్తినిస్తాయి. చియా విత్తనాల్లో ఉండే ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఆ శక్తిని ఎక్కువసేపు నిలబెడతాయి. దీంతో మీరు నీరసంగా అనిపించకుండా ఉత్సాహంగా ఉంటారు. బరువు తగ్గడానికి సహాయం: బరువు తగ్గాలనుకునే వారికి ఈ కలయిక ఒక గొప్ప వరం. చియా విత్తనాలు నీటిని పీల్చుకొని కడుపులో ఉబ్బినట్లుగా అనిపిస్తాయి. దీనివల్ల ఎక్కువసేపు ఆకలి వేయదు, మీరు తక్కువ ఆహారం తీసుకుంటారు. బొప్పాయిలో ఉండే తక్కువ కేలరీలు , ఫైబర్ బరువు నియంత్రణకు తోడ్పడతాయి. %యాశ్రీంశీ =ఖు౦% ఈ అలవాట్లను మార్చుకోకపోతే.. డాక్టర్లు కూడా మిమ్మల్ని రక్షించలేరు! గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: చియా విత్తనాల్లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి సహాయపడతాయి. బొప్పాయిలో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఈ రెండూ కలిసి మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మ సౌందర్యానికి మెరుగు: బొప్పాయిలో విటమిన్ సి , యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించి యవ్వనంగా ఉంచడానికి సహాయపడతాయి. చియా విత్తనాల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు చర్మానికి తేమను అందించి కాంతివంతంగా చేస్తాయి. ఎముకలను దృఢంగా చేస్తుంది: చియా విత్తనాల్లో కాల్షియం, ఫాస్ఫరస్ , మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా చేయడానికి, ఎముకల సాంద్రతను పెంచడానికి సహాయపడతాయి. బొప్పాయిలో ఉండే విటమిన్ కె కూడా ఎముకల ఆరోగ్యానికి తోడ్పడుతుంది. రక్తపోటును నియంత్రించే సూపర్ ఫుడ్ ఇదొక్కటే.. రోజూ తింటే మీ శక్తి రెట్టింపు! ఈ అద్భుతమైన ప్రయోజనాలను పొందడానికి బొప్పాయి ముక్కలను, నానబెట్టిన చియా విత్తనాలను కలిపి నేరుగా తీసుకోవచ్చు లేదా స్మూతీస్, సలాడ్లలో కలుపుకొని తినవచ్చు. కాబట్టి, మీ ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవడానికి బొప్పాయి, చియా విత్తనాలను మీ ఆహారంలో భాగంగా చేసుకోండి. ఇది మీ శరీరానికి అందించే ఒక అద్భుతమైన బహుమతి. అయితే, ఏదైనా కొత్త ఆహారాన్ని ప్రారంభించే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## ఎముకల పుష్టి ఈ ఆహారాలతో...

# నిర్లక్ష్యం చెయ్యొద్దు!



ప్రతి మనిషి శరీరంలోను ఎముకలకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. మన ఎముకలు దృఢంగా ఉంటేనే మనం దృఢంగా కనిపిస్తాం. వయసు పెరుగుతున్న కొద్ది ఎముకలు బలహీనపడతాయి. శరీరంలో కాల్షియం లెవెల్స్ తగ్గడంతో ఎముకలు పట్టుత్వాన్ని కోల్పోతాయి. ఎప్పుడు దృఢమైన ఎముకలు ఉండాలంటే కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఇక ఎముకలు దృఢంగా ఉండాలంటే ఏం చేయాలి? ఎలాంటి ఆహారం తీసుకోవాలి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ఎముకలు ధృడంగా ఉండాలంటే ఇలా చెయ్యండి ఎముకలు దృఢంగా ఉండడం కోసం మంచి పౌష్టికాహారం తీసుకోవాలి. మన జీవనశైలి అలవాట్లు మార్చుకోవాలి. ఆరోగ్యకరమైన ఎముకలు ఉండాలంటే ఆకుకూరలు కూరగాయలు తినడం మాత్రమే కాకుండా పాలు తాగడం మంచిది. పాలల్లో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. పాలల్లో దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి కాబట్టి ఇవి మన ఎముకలను దృఢంగా ఉంచడానికి సహాయపడతాయి. ఎముకల బలం కోసం ఇవి తినండి ఎముకలు దృఢంగా ఉండాలంటే మన ఆహారంలో నువ్వులను కూడా ఒక భాగంగా చేసుకోవడం మంచిది. నువ్వులలో పాలకంటే అదనంగా 13% ఎక్కువ క్యాల్షియం ఉంటుంది. 100 గ్రాముల నువ్వులలో 1450 గ్రాముల కాల్షియం ఉంటుంది. అటువంటి నువ్వులను ప్రతిరోజు ఒక గుప్పెడు తింటే మన శరీరానికి కావలసిన క్యాల్షియం లభిస్తుంది. ఇది మన ఎముకలను దృఢంగా ఉంచుతుంది. ఎముకల బలానికి ప్రోటీన్ ఎముకలు దృఢంగా ఉండాలంటే మనకు కావాల్సినంత ప్రోటీన్ తీసుకోవాల్సిన అవసరం ఉంది. దాదాపు 50% ఎముక ప్రోటీన్ తోనే తయారవుతుంది. చాలామంది తక్కువ ప్రోటీన్ తీసుకోవడం వల్ల కూడా క్యాల్షియం సమస్య వస్తుంది. ఎముకలు బలంగా ఉండడానికి తగినంత ప్రోటీన్ తీసుకుంటే మంచిది. అలాగే ఉడకబెట్టిన గుడ్లు మన ఆహారంలో భాగంగా ఉండేలాగా చూసుకోవాలి. ఉడకబెట్టిన కోడి గుడ్లు కూడా ఎముకల బలానికి బాగా దోహదం చేస్తాయి. బరువు తగ్గటం కోసం చీట్ కోడ్స్.. మీరూ ట్రై చెయ్యండి! ఎముకల ఆరోగ్యానికి డ్రై ఫ్రూట్స్ అంతేకాదు ఎముకలు బలంగా ఉండాలంటే డ్రై ఫ్రూట్స్ ని కూడా మనం ఆహారంలో భాగంగా చేసుకోవాలి. జీడిపప్పు, బాదం పప్పు, వాల్నట్ వంటి వాటిని ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. ఎముకలు దృఢంగా ఉంటాయి. కనుక మనం దృఢంగా ఉండాలంటే మన ఎముకలు పుష్టిగా ఉండాలి. ఎముకలు పుష్టిగా ఉండాలంటే తీసుకునే ఆహారంలోనూ పైన పేర్కొన్న వాటిని తీసుకుంటే మంచిది.

## వేసవిలో చర్మ సౌందర్యం కోసం చెయ్యాల్సిందిదే!!


వేసవికాలం రానే వచ్చింది. వేసవికాలం చెమట, చిరాకుతో చాలామంది ఇబ్బంది పడుతూ ఉంటారు. ఎండలో బయటకు వెళ్లి వచ్చినవారు చర్మ సమస్యలతో బాధపడుతూ ఉంటారు. అయితే వేసవికాలంలో ఎటువంటి చర్మ సమస్యలు వస్తాయి? చర్మ సంరక్షణ కోసం ఏం చేయాలి? వంటి అనేక వివరాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చర్మ సంరక్షణ కోసం ఇలా చెయ్యండి వేసవికాలంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు చర్మాన్ని కాపాడుకోవాలి అని భావించేవారు సూర్యుని ఎండకు నేరుగా గురికాకుండా ఉండాలి. బయటకు వెళ్ళినప్పుడు సన్ స్క్రీన్ లోషన్స్ ఉపయోగించాలి. క్యాప్, గొడుగు, సన్ గ్లాసెస్ వంటివి ధరించాలి. అంతేకాదు ఎండాకాలం చర్మ సంరక్షణ కోసం తరచూ నీటిని తాగాలి. శరీరం డిహైడ్రేట్ కాకుండా కాపాడుకోవాలి. వేసవికాలం చర్మాన్ని కాపాడుకోవాలంటే ఇవి తప్పనిసరి శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకుంటే చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ ఆరోగ్యానికి తేలికపాటి మాయిశ్చరైజర్స్ ఉపయోగించాలి. చల్లని నీళ్లతో స్నానం చేయాలి. ఎండాకాలం రోజుకు రెండు సార్లు ముఖం కడుక్కోవాలి. చెమట ఎక్కువగా పడుతున్న వారు రోజుకు రెండుసార్లు స్నానం చేయాలి. వదులుగాను ఫ్రీగానూ ఉండే కాటన్ దుస్తులను ధరించాలి. ఇక ఎండాకాలంలో జిడ్డు,కారం ఉండే ఆహారాలకు దూరంగా ఉండాలి. ఈ ఆహారాలతో చర్మ సంరక్షణ విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. తాజా పండ్లను, కూరగాయలను ఎక్కువగా తీసుకోవాలి. ఇక రసాయనాలు ఎక్కువగా ఉండే సౌందర్య సాధనాలను ఉపయోగించకూడదు. చర్మానికి సరిపడే ఉత్పత్తులను మాత్రమే చర్మ సంరక్షణ కోసం వాడాలి. ఇక ఎండాకాలంలో ముఖం మీద వచ్చే మొటిమలను గిల్లటం, నొక్కటం వంటివి చేయకూడదు. అవి సెప్టిక్ అయ్యే ప్రమాదం ఉంటుంది.



# మార్కెట్


## వరుసగా మూడోరోజు లాభాల్లో ముగిసిన మార్కెట్లు.. 23వేలకు చేరువలో నిఫ్టీ..!

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు లాభాల్లో ముగిశాయి. ప్రపంచ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల మధ్య మార్కెట్లు ఉదయం సానుకూలంగా మొదలయ్యాయి. బ్లూ-చిప్, ఐటీ స్టాక్స్‌లో అమ్మకాలు మార్కెట్‌పై ఒత్తిడిని కలిగించాయి. ఫైనాన్షియల్ షేర్లలో కొనుగోళ్లు మార్కెట్‌కు దన్నుగా నిలిచాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 75,473.17 పాయింట్ల లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 75,201.48 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. 75,568.38 పాయింట్ల గరిష్ఠానికి చేరుకుంది. చివరకు 147.79 పాయింట్లు పెరిగి.. 75,449.05 వద్ద ముగిసింది. నిఫ్టీ 73.30 పాయింట్లు పెరిగి 22,907.60 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,894 షేర్లు లాభాలను నమోదు చేశాయి. 988 షేర్లు క్షీణించగా.. మరో 110 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో అత్యధికంగా శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, అపోలో హాస్పిటల్స్, టాటా స్టీల్, పవర్ గ్రిడ్ కార్ప్ లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, టీసీఎస్, ఐటీసీ, ఇన్ఫోసిస్, బ్రిటానియా ఇండస్ట్రీస్ నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 2 శాతానికిపైగా పెరిగాయి. ఐటీ, ఎఫ్‌ఎంసీజీ మినహా, మిగతా అన్ని రంగాల సూచీలు కన్స్యూమర్ డ్యూరబుల్స్, క్యాపిటల్ గూడ్స్, రియాల్టీ, ఆయిల్, గ్యాస్, మీడియా, మెటల్, పవర్, సీఎస్‌యూ బ్యాంక్ ఒకటి నుంచి 2.8 శాతం దాకా పెరిగాయి.



# క్రెడిట్ కార్డు యూజర్లకు షాక్ ఇచ్చిన ఎస్‌బీఐ..!


ఈ కార్డుల రివార్డు పాయింట్లలో భారీగా కోత..! ప్రస్తుతం కాలంలో క్రెడిట్‌కార్డులు భారీగా వాడుతున్నారు. బ్యాంకులతో పాటు ఆర్థిక సంస్థలు సైతం పెద్ద మొత్తంలో కార్డులను జారీ చేస్తున్నాయి. క్రెడిట్‌కార్డులతో ప్రయోజనాలు ఉండడంతో చాలామంది తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే, బ్యాంకులు క్రికెట్‌కార్డులకు సంబంధించిన రూల్స్‌ను మారుస్తుంటూ వస్తుంటాయి. మారిన ఈ రూల్స్ త్వరలోనే అమలులోకి రానున్నాయి. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్రెడిట్‌కార్డుల యూజర్లకు షాక్ ఇచ్చింది. తాజాగా బ్యాంకు క్రెడిట్ కార్డు రూల్స్‌ను మారుస్తూ నిర్ణయం తీసుకున్నది. ఇందులో భాగంగా ఎంపిక చేసిన కార్డులపై రివార్డు పాయింట్లలో భారీగా కోత విధించింది. స్విగ్గీ, ఎయిర్ ఇండియా టికెట్ల బుకింగ్‌లపై రికార్డుల్లో కోత విధించింది. ఎస్‌బీఐ సింప్లీక్లిక్ క్రెడిట్ కార్డ్, ఎయిర్ ఇండియా ఎస్‌బీఐ ప్లాటినం కార్డ్, ఎయిర్ ఇండియా సిగ్నేచర్ కార్డ్ హోల్డర్స్‌కు ఏప్రిల్ నుంచి రానున్న రివార్డుల్లో కోత విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఎస్‌బీఐ జారీ చేస్తున్న ప్రముఖ క్రెడిట్ కార్డుల్లో సింప్లీ క్లిక్ కార్డ్ ఒకటి. ప్రస్తుతం ఈ కార్డ్ యూజర్స్ ఇప్పటి వరకు స్విగ్గీలో లావాదేవీలపై 10 రివార్డులు పొందుతూ వచ్చారు. ఇక ఏప్రిల్ నుంచి 5%ఇ% మాత్రమే రివార్డు పాయింట్లు అందనున్నాయి. అయితే, అపోలో, బుక్ మైషో, క్లియర్ ట్రిప్, డామినోస్, మింత్రా, నెట్‌మెడ్స్, యాత్ర ప్లాట్‌ఫామ్స్ తదితర ఆన్‌లైన్ కొనుగోళ్లకు మాత్రం గతంలో మాదిరిగానే 10 రివార్డు పాయింట్స్ వస్తాయని చెప్పింది. ఇక ఎయిర్ ఇండియా ప్లాటినం కార్డు హోల్డర్స్‌కు ఎయిర్ ఇండియా టికెట్ బుకింగ్స్‌పై ప్రతి రూ.100కి 15 రివార్డు పాయింట్లు వచ్చేవి. ఎయిర్ ఇండియా మొబైల్ యాప్, వెబ్‌సైట్ ద్వారా కొనుగోళ్లకు రివార్డ్స్ వర్తించేవి. తాజాగా ఏప్రిల్ నుంచి కేవలం 5 రివార్డు పాయింట్లు మాత్రమే రానున్నాయి. ఎయిర్ ఇండియా సిగ్నేచర్ క్రెడిట్ కార్డు హోల్డర్స్‌కు ప్రస్తుతం ఎయిర్ ఇండియా టికెట్‌ను బుక్ చేస్తు ప్రతి రూ.100కు 30 రివార్డు పాయింట్లు ఇస్తుంది. నెలాఖరు నుంచి రూ.100కి కేవలం పది రివార్డు పాయింట్లు మాత్రమే ఇవ్వనున్నది. రూల్స్‌కు మార్పు గురించి ఎస్‌బీఐ అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొంది.



# భగ్గుమంటున్న బంగారం..

## అంతర్జాతీయ మార్కెట్‌లో 3వేల డాలర్లు దాటిన పసిడి..!

బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఇటీవల కాలంలో వరుసగా పెరుగుతూ వస్తున్నాయి. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర ఔన్స్‌కు 3వేల డాలర్లు దాటింది. ప్రస్తుతం ఔన్సుకు 3040 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది. పసిడి ధర ఈ స్థాయిలో పెరగడం ఇదే తొలిసారని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. మధ్యప్రాశ్చంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య విధానాలకు సంబంధించిన అనిశ్చిత కారణంగా పెట్టుబడిదారులు బంగారంపై ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో డిమాండ్ పెరగడంతో ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు చెందిన మనీష్ మోదీ మాట్లాడుతూ.. ప్రపంచ వాణిజ్య యుద్ధం భాలు, భౌగోళిక రాజకీయ అనిశ్చితి నేపథ్యంలో పెట్టుబడిదారులు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని.. ఫలితంగా బంగారం డిమాండ్ రోజురోజుకు పెరుగుతోందన్నారు. గత 210 రోజుల్లో బంగారం ధర ఔన్స్‌కు 2500 డాలర్ల నుంచి 3వేల డాలర్లకు పెరిగింది. సాధారణంగా ఈ స్థాయిలో పసిడి ధర పెరిగేందుకు దాదాపు 1,700 రోజుల సమయం పడుతుంది.



కానీ, ప్రస్తుతం ఊహించని విధంగా పెరుగుదల కనిపించింది. బంగారం ధరలు స్వల్పంగా తగ్గవచ్చని.. కానీ భౌగోళిక రాజకీయ, ఆర్థిక అనిశ్చితి, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్ల కోతలు, యూఎస్ డాలర్ బలహీనపడడం కారణంగా పుత్తడిపై పెట్టుబడులు కొనసాగుతున్నాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ నివేదిక ఇటీవల తెలిపింది. ఇక భారత్ మార్కెట్‌లో బంగారం ధరలు 10 గ్రాములకు రూ.91వేల మార్క్‌ని దాటాయి. కామా జ్యువెలరీ ఎండీ కాలిన్ షా మాట్లాడుతూ భారత్ 80శాతం బంగారాన్ని దిగుమతి చేసుకుంటుందని.. ఈ క్రమంలో అంతర్జాతీయ మార్కెట్‌లోని ధరలు దేశీయ మార్కెట్‌పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయన్నారు. ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే.. గోల్డ్ ధర ఔన్స్‌కు 3100 డాలర్లు దాటే అవకాశం ఉందని.. భారత్‌లో రూ.91వేలు దాటుతుందని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్‌లో అస్థిరత నేపథ్యంలో పెట్టుబడిదారులు గోల్డ్ ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెడుతున్నారు. 2025లో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో రికార్డులు స్థాయిలో పెట్టుబడులు పెరిగాయి.

# నాడు-నేడు పేరుతో విద్యావ్యవస్థ పతనం

**గత ప్రభుత్వ హయాంలో దిగజారిన ప్రమాణాలు**

**టీచర్ల బదిలీల్లో రాజకీయ నాయకుల జోక్యం నిషేధం**

**నాణ్యమైన విద్యను అందించేలా పక్కాగా చర్యలు**

**మండలిలో విద్యావ్యవస్థపై వాడీవేడీ చర్చ**

**మంత్రి లోకేశ్, బొత్స మధ్యమాటల యుద్ధం**




అమరావతి : పాఠశాలల హేతుబద్ధీకరణపై సభలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి నారా లోకేష్, మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. గత ప్రభుత్వ హయాంలో విద్యా ప్రమాణాలు పూర్తిగా వెనుకబడి పోయాయని, 'నాడు-నేడు' పేరుతో విద్యా వ్యవస్థను పతనావస్థకు చేర్చారని టీడీపీ సభ్యులు మండిపడ్డారు. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణమని మంత్రి లోకేష్ అన్నారు. మంత్రి లోకేష్ వ్యాఖ్యలపై వైసీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళారనడం సరికాదని, మంత్రి గారికి ఈ లెక్క ఎక్కడి నుంచి వచ్చిందో తెలియడం లేదని బొత్స పేర్కొన్నారు. ఉపాధ్యాయుల బదిలీల్లో రాజకీయ నాయకుల జోక్యం ఉండకూడదు. విద్య ప్రమాణాలు పెంచేందుకు కొత్త సంస్కరణలు తీసుకు వస్తున్నాం. ఐదవ తరగతి పిల్లలు రెండవ తరగతి తెలుగు చదవటానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులపై పూర్తిగా దృష్టి పెట్టాం. ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి సమస్యలు లేకుండా చూస్తున్నాం. తరగతి గదుల్లో -టె-క్నాలజీని జోడించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా క్లాసుల నిర్వహణకు చర్యలు చేపట్టాం. వచ్చే ఏడాది నుంచి తల్లిదండ్రులకు విద్యార్థుల రిపోర్ట్ కార్డులు పంపిస్తాం. నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకుంటాం. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణమని మంత్రి లోకేష్ వ్యాఖ్యలపై మండలి విపక్ష నేత బొత్స మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళారనటం సరికాదు. మంత్రికి ఈ లెక్క ఎక్కడి నుంచి వచ్చిందో తెలియడం లేదు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి ఏనాడూ 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు బదిలీ అయిన సందర్భం లేదు. సౌకర్యాలు లేవనడం కరెక్ట్ కాదు. సౌకర్యాలపై సభ్యులందరినీ తీసుకెళ్లి స్టడీ టూర్ పెట్టండి. 2014-19 మధ్య స్కూల్స్ ఎలా ఉన్నాయి, 2019-24 మధ్య ఎలా ఉన్నాయో పెద్దలతో గ్రామసభలు పెట్టి చర్చిద్దాం. ఒక్కో ప్రభుత్వానికి ఒక్కొక్క విధానం ఉంటు-ంది. తెలుగు మీడియంతో పాటు- ఇంగ్లీష్ మీడియం కూడా ప్రోత్సహించాలన్నదే మా విధానం. ప్రాథమిక విద్య నుంచి టోఫెల్ విద్యను నేర్పించడం.. ఇంగ్లీష్ మీడియంలో ఐబి విద్యను అందించడం.. సెంట్రల్ సిలబస్ సిబిఎస్ఈని ప్రవేశపెట్టాం. మొన్న 80??? మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష రాశారు. కిందిస్థాయి నుంచి కమ్యూనికేషన్ కోసం ఇంటర్నేషనల్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ ను అందుబాటు-లోకి తెచ్చాం. రేపు ఈ సబ్జెక్ట్ మీద చర్చించాలని మేం కోరాం. ఈరోజు ఉద్యోగుల సమస్యలపై చర్చించాలని మేం వాయిదా తీర్మానం ఇచ్చాం. నేను తప్పు మాట్లాడితే రికార్డుల నుంచి నా మాటలను తొలగించండి. మేం క్షమాపణ చెప్పాలనడమేంటి?, ఎందుకు మేము క్షమాపణ చెప్పాలని ప్రశ్నించారు. కొత్త విద్యావిధానాన్ని కాషాయీకరణ చేశారంటూ వైకాపా ఎమ్మెల్సీ రవీంద్రబాబు ఆరోపించారు. సిలబస్‌ను భాజపా కాషాయీకరణ చేసిందన్నారు. హిందూ మతం, హిందూ దేవుళ్ల అంటూ పలు అంశాలు పెట్టారన్నారు. రవీంద్రబాబు ఆరోపణలపై మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరాధార ఆరోపణలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాషాయీకరణ ప్రకారం సిలబస్ మార్పు చేశారనడం సరికాదని పేర్కొన్నారు. అనవసర ఆరోపణలతో సభను తప్పుదోవ పట్టించేందుకు యత్నిస్తున్నారని పేర్కొన్నారు. విద్యలోకి రాజకీయాలు, మతాన్ని తీసుకొచ్చి వివాదాస్పదం చేయవద్దు. రాష్ట్రంలో 7-8 వేల స్కూళ్లలో 'వన్ క్లాస్ వన్ టీ-చర్' విధానం తెస్తాం. హిందీ తప్పనిసరిగా నేర్చుకోవాలని కేంద్రం ఎక్కడా చెప్పలేదు. మాతృభాషను ప్రోత్సహించండి.. కాపాడాలని కేంద్రం తెలిపిందని లోకేశ్ చెప్పారు. వైకాపా సభ్యుడి మాటలు తప్పుగా ఉంటే వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని బొత్స సత్యనారాయణ కోరారు. దీన్ని మంత్రి లోకేశ్ స్వాగతించారు. గత ప్రభుత్వంలో ఐబీ రిపోర్టు కోసం రూ.5 కోట్లు- ఖర్చు పెట్టారు.. ఎక్కడ అమలు చేశారో చెప్పాలి. అప్పట్లో టోఫెల్‌కు రూ.60 కోట్లు- ఖర్చు పెట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యా శాఖలో సంస్కరణలు చేపట్టాం. మోడల్ స్కూళ్లు ఏర్పాటు- చేసి విద్యాప్రమాణాలు పెంచుతున్నాం. పాఠశాలల్లో రేటింగ్స్ విధానం అమలు చేస్తాం. 'మన బడి- మన భవిష్యత్తు' కింద మౌలిక వసతులు కల్పిస్తాం' అని లోకేశ్ వివరించారు.

# అమరావతికి అంతర్జాతీయ సంస్థల రుణాలు

**రైల్వే ప్రాజెక్ట్ ఖర్చు కేంద్రమే భరిస్తుంది**

**శాసనమండలిలో స్పష్టం చేసిన మంత్రి నారాయణ**

అమరావతి : అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ 15000 కోట్లు రుణం ఇస్తున్నాయని, రాజధాని అమరావతికి కేంద్ర సాయంపై శాసనమండలిలో మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. ఈ రుణంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా స్పష్టత ఇచ్చారని గుర్తుచేశారు.. ఈ నిధుల్లో గ్రాంట్ ఎంత... రుణం ఎంత అనేది చర్చించి చెబుతాం అన్నారు. హడ్కో ద్వారా 11 వేల కోట్లు రుణం తీసుకుంటున్నాం. జర్మన్ బ్యాంక్ ఒక 5000 కోట్లు లోన్ ఇస్తుంది. మొత్తం 31 వేల కోట్లు అమరావతికి వివిధ రూపాల్లో వస్తున్నాయని వెల్లడించారు. అమరావతికి రైల్వే ప్రాజెక్ట్ ఖర్చు కేంద్రమే భరిస్తుందన్నారు.. ఇక, అమరావతి రైల్వే ప్రాజెక్ట్ కు అవసరమైన భూమిని ఎలా సేకరించాలనే దానిపై చర్చిస్తున్నాం. అమరావతి డిజైన్ చేసినప్పుడే స్వయం సమృద్ధి గా డిజైన్ చేశారని తెలిపారు.. ప్రస్తుతం పనులు ప్రారంభించడానికి బడ్జెట్ లో 6000 కోట్లు- కేటాయించామని మంత్రి నారాయణ తెలిపారు.. ప్రజలు టాక్స్‌ల రూపంలో చెల్లించిన డబ్బులు అమరావతికి వాడకూడదనేది సీఎం నారా చంద్రబాబు నాయుడు చాలా క్లియర్ గా చెప్పారని పేర్కొన్నారు.. రాజధాని కోసం తీసుకున్న రుణాలను అమరావతి పూర్తయిన తర్వాత అక్కడి భూములతో రీ పేమెంట్ చేస్తాం అన్నారు నారాయణ.. బ్యాంకుల ద్వారా డబ్బులు రావడానికి లేట్ అవుతుందని.. దీంతో, ఈ బడ్జెట్‌లో కేటాయించిన 6000 కోట్లతో పనులు ప్రారంభిస్తాం అని తెలిపారు.. అయితే, రుణాల ద్వారా డబ్బులు వచ్చిన తర్వాత బడ్జెట్ డబ్బులు క్లియర్ చేయనున్నట్టు- శాసనమండలిలలో మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు..

# పోసాని బెయిల్ పిటిషన్‌పై వాదనలు పూర్తి

**తీర్పును 21కి వాయిదా వేసిన కోర్టు**

గుంటూరు : వైకాపా నేత, సినీ నటుడు పోసాని కృష్ణమురళి గుంటూరు సీఐడీ కోర్టులోదాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై వాదనలు పూర్తయ్యాయి. న్యాయస్థానం తీర్పును ఈనెల 21కి వాయిదా వేసింది. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల కేసులో పోసాని గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న విషయం తెలిసిందే. చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్ తదితరులపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేయడంతోపాటు- మార్ఫింగ్ ఫొటోలు, వీడియోలు ప్రదర్శించిన పోసానిపై చర్యలు తీసుకోవాలంటూ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ గతేడాది అక్టోబరు 9న సీఐడీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో కోర్టు ఆదేశాల మేరకు సీఐడీ పోలీసులు ఆయన్ను గుంటూరు ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం వరకు విచారించారు. డీఎస్పీ లక్ష్మయ్య తదితరులు 32 ప్రశ్నలు అడగ్గా కొన్నింటికి స్పష్టమైన సమాధానాలిచ్చిన పోసాని.. మరికొన్ని ప్రశ్నలకు తెలియదని, గుర్తు లేదని మొక్కుబడిగా స్పందించారని సమాచారం.

# సాగర్ డ్యామ్ సమీపంలో మంటలు

నాగార్జునసాగర్ : నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ ప్రధాన డ్యామ్‌ను ఆనుకొని ఉన్న ఎర్త్ డ్యామ్ దిగువ భాగంలో ఎండు గడ్డికి మంటలు అంటుకున్నాయి. వేసవికాలం కావడంతో డ్యామ్ పరిసరాల్లో గడ్డి ఎండిపోయి ఉంది. దాంతో మంటలు ఒక్కసారిగా ఎగసిపడ్డాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక, డ్యామ్ సిబ్బంది దాదాపు 3 గంటలపాటు- శ్రమించి మంటలను ఆర్పివేశారు. దాదాపు అర కిలోమీటరు మేరకు మంటలు వ్యాపించి గడ్డి దగ్ధమైంది. వీధి లైట్లు- ఆన్ చేయడంతో నిప్పురవ్వతో మొదలైన మంటలు వ్యాపించాయా? లేక ప్రధాన విద్యుత్ ఉత్పత్తి కేంద్రం సమీపంలో ఉండటంతో తీగల ద్వారా మంటలు వ్యాపించాయా? అని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మంటలు వ్యాపించిన ప్రాంతానికి కొద్ది దూరంలోనే ప్రధాన విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కూడా ఉంది. ఈ మంటలు అక్కడివరకు వ్యాపించక పోవడంతో పెను ప్రమాదం తప్పిందని అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## పాక్‌కు రక్షణ సమాచారం చేరవేత

**కాన్పూర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగి అరెస్ట్**

లక్నో : పాకిస్థాన్ గూఢచర్య సంస్థ ఐఎస్ఐకు దేశ రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని చేరవేస్తున్నాడన్న ఆరోపణలపై కాన్పుర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగిని ఉత్తర్‌ప్రదేశ్ ఉగ్రవాద నిరోధక దళం అధికారులు అరెస్ట్ చేశారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో జూనియర్ వర్క్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న కుమార్ వికాస్ పాకిస్థాన్‌కు చెందిన ఏజెంట్‌తో కలిసి కుట్ర పన్నుతున్నట్లు- సమాచారం అందడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు- పేర్కొన్నారు. 2025 జనవరిలో ఓ మహిళా పాకిస్థాన్ ఏజెంట్‌తో అతడికి ఫేస్‌బుక్‌లో పరిచయం అయ్యిందని.. ఆమె తనను భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (ఇఊర)లో ఉద్యోగం చేసే నేహాశర్మగా పరిచయం చేసుకుందని అన్నారు. అనంతరం ఫ్యాక్టరీకి సంబంధించిన సున్నితమైన విషయాలను అందించాలని..దానిని డబ్బులిస్తాని ముందు ఆశ చూపింది. అనంతరం అతడికి వలపు వల విసిరింది. దీంతో అతడు లూడో గేమ్ యాప్‌ను ఉపయోగించి సంస్థకు చెందిన సున్నితమైన పత్రాలు, పరికరాల వివరాలు, మందుగుండు సామగ్రి ఉత్పత్తికి సంబంధించిన డేటా, ఉద్యోగుల సమాచారం వంటివి ఆమెకు చేరవేశాడు. లీక్ అయిన సమాచారం వల్ల భారతదేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వం తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొన్నారు. జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నట్లు- ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని ఇదే పాక్ ఏజెంట్ నేహా శర్మకు లీక్ చేస్తున్న ఫిరోజాబాద్‌లో హజ్రత్‌పుర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెకానిక్ రవీంద్ర కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మొదట స్నేహం పేరుతో అతడికి ఫేస్‌బుక్‌లో పరిచయమైన ఆమె అనంతరం అతడికి వలపు వల విసిరి..రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని, లేఖలను తీసుకున్నట్లు- తెలిపారు. ఇందులో గగన్‌యాన్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు కూడా ఉన్నట్లు- వెల్లడించారు.

# బిల్‌గేట్స్‌తో చంద్రబాబు భేటీ

**పలు కీలక అంశాలపై చర్చ**

**ఎపి అభివృద్ధికి సహకారం అందించాలని వినతి**

న్యూఢిల్లీ : మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ- అయ్యారు. ఢిల్లీలో సుమారు 40 నిమిషాల పాటు వీరిద్దరు సమావేశం అయ్యారు. భేటీ అనంతరం బిల్‌గేట్స్‌తో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. బిల్ గేట్స్‌తో అద్భుతమైన సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపాం. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రిడిక్టివ్ అనలిటిక్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై చర్చించాం. స్వర్ణ ఆంధ్రప్రదేశ్-2047 దార్శనికతను సాకారం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. గేట్స్ ఫౌండేషన్‌తో ఈ భాగస్వామ్యం మన ప్రజలను శక్తిమంతం చేయడంతో పాటు- ఈ లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నేను విశ్వసిస్తున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు ఇచ్చినందుకు చంద్రబాబు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో భాగంగా బిల్‌గేట్స్‌తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై బిల్‌గేట్స్‌తో చంద్రబాబు చర్చించారు. ఏపీ అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపామన్నారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై చర్చించామంటూ చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారానికి కట్టుబడి ఉన్నామని, స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాధించడంలో బిల్‌గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం కీలకం కాబోతుందన్నారు. ఏపీ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు ఇచ్చినందుకు బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. 1995 నుంచి బిల్‌గేట్స్‌తో మంచి సంబంధాలున్నాయి. ఏపీ అభివృద్ధికి బిల్‌గేట్స్ సహకారం అందించడం సంతోషంగా ఉందంటూ పోస్ట్ చేశారు. ఏపీకి రావాల్సిందిగా బిల్‌గేట్స్‌ను సీఎం చంద్రబాబు కోరారు. అమరావతి, తిరుపతిలో పర్యటించాలని కోరారు.

# ప్రియుడితో కలసి భర్తను హత్య చేసిన భార్య

**ముక్కలుగా చేసి..డ్రమ్ములో వేసి సిమెంట్ పూత**

**యూపిలో వెలుగు చూసిన దారుణ ఘటన**

లక్నో : తన కూతురు పుట్టిన రోజు వేడుకల కోసం విదేశాల నుంచి ఇంటికి వచ్చిన భర్తను.. తన ప్రియుడితో కలిసి భార్య హత్య చేసి.. ముక్కలుగా చేసి సిమెంట్ వేసి ప్యాక్ చేసింది. ఈ దారుణ ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లోని మీరట్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మీరట్‌లోని బ్రహ్మపురి ఇంద్రానగర్ ఫేజ్ 2కి చెందిన సౌరభ్ కుమార్ 2016లో గౌరీపురానికి చెందిన ముస్కాన్ రస్తోగిని ప్రేమ వివాహం చేసుకున్నారు. అయితే తాను భార్యతో కలిసి ఉండటం కోసం తన మర్చెంట్ నేవీ ఉద్యోగాన్ని వదిలేశాడు సౌరభ్. ఈ విషయం అతని కుటు-ంబసభ్యులకు నచ్చకపోవడంతో సౌరభ్ తన భార్యతో కలిసి వేరే కాపురం పెట్టాడు. 2019లో వీరికి కూతురు పుట్టింది. అయితే అంతకు ముందే ముస్కాన్‌కి సాహిల్ శుక్లా అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఉందని సౌరభ్‌కు తెలిసింది. దీంతో వీరిద్దరు విడాకుల వరకూ వెళ్లారు. కానీ, కూతురి భవిష్యత్తు గురించి ఆలోచించి సౌరభ్ మళ్లీ 2023లో మర్చెంట్ నేవీ ఉద్యోగంలో చేరాడు. ఈ క్రమంలో అతను దేశం వదలి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. కూతురి పుట్టిన రోజు కోసం ఫిబ్రవరి 24వ తేదీన సౌరభ్ భారత్‌కు వచ్చాడు. కానీ, అప్పటికే ప్రేమలో చాలా దూరం వెళ్లిన ముస్కాన్, సాహిల్.. సౌరభ్‌ను హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. మార్చి 4వ తేదీన ముస్కాన్ సౌరభ్ తినే ఆహారంలో మత్తుమందు కలిపింది. దీంతో అతను గాఢనిద్రలోకి జారుకోగానే సాహిల్ కత్తితో హత్య చేశాడు. ఆ తర్వాత శరీరాన్ని 15 భాగాలుగా నరికి ఓ డ్రమ్ములో వేసి.. సిమెంట్‌తో దాన్ని సీల్ చేశారు. సౌరభ్ గురించి చుట్టు-పక్కల వాళ్లు ప్రశ్నిస్తారని.. తన భర్తతో కలిసి టూర్‌కి వెళ్తున్నట్లు- చెప్పి.. ప్రియుడితో కలిసి వెళ్లింది. అయితే ఎన్నిరోజులైన సౌరభ్ ఫోన్ ఎత్తకపోవడంతో కుటు-ంబసభ్యులకు అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ముస్కాన్, సాహిల్‌లను అదుపులోకి తీసుకొని విచారించగా.. వాళ్లు చేసిన దారుణాన్ని బయటపెట్టారు. పోలీసులు ఆ డ్రమ్‌లోని సిమెంట్‌ను బద్దలుగొట్టి సౌరభ్ శరీర భాగాలను బయటకు తీసి పోస్ట్ మార్టంకు తరలించారు. ముస్కాన్, సాహిల్‌లను కోర్టులో ప్రవేశపెట్టనున్నారు పోలీసులు.

# వైకాపాకు మరో షాక్

**ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా**

**పార్టీకి కూడా రాజీనామా చేస్తానని ప్రకటన**

అమరావతి : వైసీపీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా ఇప్పుడు అసెంబ్లీలో హాట్‌టాపిక్‌గా మారింది. వైసీపీకి రాజీనామా చేసిన మర్రి.. శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజును కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని మండలి ఛైర్మన్‌ను కోరారు. మర్రి రాజశేఖర్ పదవీకాలం 2029 వరకూ ఉంది. వైసీపీకి రాజీనామా చేసిన ఆయన త్వరలో తెలుగుదేశం (ఃఉ) గూటికి వెళ్లనున్నట్లు- తెలుస్తోంది. అయితే.. రాజీనామాకు సిద్ధమైన రాజశేఖర్‌ను బుజ్జగించేందుకు ప్రయత్నించారు వైసీపీ నేతలు. రాజీనామాను ఉపసంహరించుకోవాలని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కోరారు. అయితే తాను నిర్ణయం తీసేసుకున్నట్లు తేల్చిచెప్పేశారు రాజశేఖర్. వైసీపీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు- తెలిపారు. చిలకలూరిపేట ఇన్‌చార్జిగా విడదల రజనీని నియమించడం పట్ల మర్రి రాజశేఖర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. రజనీని వైసీపీ ఇన్‌చార్జిగా నియమించిన నాటి నుంచి వైసీపీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. వైవీ సుబ్బారెడ్డి, అయోధ్యరామిరెడ్డి బుజ్జగించినప్పటికి ఆయన అసంతృప్తిలోనే ఉన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఘోరంగా ఓడిపోయిన రజనీని మరల చిలకలూరిపేట ఇన్‌చార్జిగా ఎలా నియమిస్తారని రాజశేఖర్ ప్రశ్నించారు. చివరకు వైసీపీకి గుడ్‌బై చెప్పేయాలని నిర్ణయించుకున్న ఆయన.. రాజీనామా పత్రాన్ని మండలి ఛైర్మన్‌కు అందజేశారు. కానీ మర్రి రాజశేఖర్ రాజీనామా చేస్తున్నారని తెలిసిన వెంటనే లాబీలో ఆయనతో మాట్లాడేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించారు. రాజీనామా చేయాలని నిర్ణయం తీసేసుకున్నట్లు- వారికి తేల్చి చెప్పేశారు రాజశేఖర్. ఇప్పటి వరకూ నలుగురు ఎమ్మెల్సీలు వైసీపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పోతుల సునీత, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకటరమణ వైసీపీకి గుడ్‌బై చెప్పేశారు. మర్రి రాజశేఖర్ రాజీనామాతో వైసీపీ అసంతృప్త ఎమ్మెల్సీల సంఖ్య ఐదుకు చేరింది. అయితే మర్రి రాజశేఖర్ బాటలో మరికొందరు వైసీపీ ఎమ్మెల్సీలు ఉన్నట్లు- తెలుస్తోంది. శాసనమండలి లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ... ప్రస్తుతానికి ఎమ్మెల్సీగా రాజీనామా చేసినట్లు తెలిపారు. వెంటనే ఆమోదించాలని కూడా ఛైర్మన్‌ను కోరానన్నారు. ఇప్పుడు చిలకలూరిపేట వెళ్లి వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్లు- చెప్పారు. కార్యకర్తలతో మాట్లాడాక భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. ఆ తర్వాత రాజీనామాకు గల కారణాలపై అన్ని విషయాలు వెల్లడిస్తానని మర్రి రాజశేఖర్ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేసిన ముగ్గురు ఎమ్మెల్సీలు.. ఛైర్మన్‌ను కలిసి రాజీనామాలను ఆమోదించాలని డిమాండ్ చేశారు. బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళం వెంకట రమణ వైసీపీకి గుడ్‌బై చెప్పేయగా.. ఇంతవరకు వారి రాజీనామాను ఛైర్మన్ ఆమోదించలేదు. దీనిపై స్పందించిన ఛైర్మన్ త్వరలోనే పరిశీలిస్తామని చెప్పారు. తమ రాజీనామాలను ఆమోదించాల్సిందేనని ఎమ్మెల్సీలు పట్టుబట్టారు.

# హంద్రీనీవాపై వైకాపా సభ్యుల ఆందోళన

**అవాస్తవాలతో సభను తప్పదోవ పట్టించేయత్నం**

**వైకాపా సభ్యుల తీరుపై పయ్యావులు ఆగ్రహం**

**మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం**

అమరావతి : హంద్రీనీవా కాలువకు లైనింగ్ పనులు, ప్రవాహం పెంచడంపై శాసన మండలిలో వాడీవేడీ చర్చ జరిగింది. హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు చేయడాన్ని ఆపాలని వైసీపీ సభ్యుడు శివరామిరెడ్డి కోరారు. లైనింగ్ చేస్తే భూగర్భజలాలు పెరగవని, ప్రవాహం పెంచే అవకాశం ఉందన్న సభ్యుడు తెలిపారు. హంద్రీనీవా ప్రవాహాన్ని పదివేల క్యూసెక్కులకు పెంచాలని శివరామిరెడ్డి కోరారు. అయితే హంద్రీనీవాపై వైసీపీ సభ్యులు అవాస్తవాలు చెప్పి సభను తప్పుదో పట్టిస్తున్నారన్న ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ ఫైర్ అయ్యారు. హంద్రీనీవా ఎన్టీఆర్ కృషి ఫలితమని, ఒక రోజైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి అన్నారు. కావాలనే సభలో లేనిపోని సమస్యలు తీసుకుని వచ్చి వాకౌట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇక... వైసీపీ సభ్యుల ఆరోపణలకు జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు ధీటుగా సమాధానం చెప్పారు. హంద్రీనీవా ద్వారా 2025 జూన్ కల్లా రెట్టింపు జలాలు ప్రవహించేలా సీఎం చర్యలు తీసుకున్నారన్నారు. హంద్రీనీవా ప్రవాహాన్ని 2200 క్యూసెక్కుల నుంచి 3850 క్యూసెక్కులకు పెంచాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని తెలిపారు. ఏ ప్రాజెక్టుకూ కేటాయించని రీతిలో బడ్జెట్‌లో రూ.3240 కోట్లు- హంద్రీనీవాకు కూటమి ప్రభుత్వం కేటాయించిందని వెల్లడించారు. ప్రవాహం పెంచి కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని పలు ప్రాంతాలకు నీటిని అదనంగా తరలిస్తామన్నారు. హంద్రీనీవా కాలువ 216 నుంచి 400 కిలోమీటర్ల వరకు 195 చెరువులు అభివృద్ధి చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటి ప్రవాహాన్ని తెచ్చిన తర్వాత రాయలసీమకు మరిన్ని నీళ్లు అందిస్తామన్నారు. భవిష్యత్తులో హంద్రీనీవా ద్వారా నీటి ప్రవాహాన్నిదశలవారీగా గణనీయంగా పెంచాలని సీఎం నిర్ణయించారని చెప్పారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ వద్దని చెబుతోన్న వైసీపీ సభ్యులు... గతంలో జగన్ ఆదేశాలిచ్చినపుడు ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో వైసీపీ హయాంలో ఒక్క క్యూసెక్కు ప్రవాహాన్నీ ఎందుకు పెంచలేదని మంత్రి నిలదీశారు. గత ఐదేళ్లలో హంద్రీనీవా పనులను రూపాయి కూడా ఎందుకు ఖర్చు చేయాలని అడిగారు. ప్రవాహం పెంచేందుకు చంద్రబాబు మల్యాల వద్ద మోటార్లు పెడితే జగన్ హయాంలో ఎందుకు వినియోగించుకోలేదంటూ ఫైర్ అయ్యారు. ఓ వైసీపీ నేత కుప్పం నుంచి చిత్తూరుకు పైపుల ద్వారా నీరు తీసుకువెళ్తుంటే ఎందుకు అభ్యంతరం చెప్పలేదని అడిగారు. హంద్రీనీవా కెనాల్‌ను లైనింగ్ చేస్తే .. రాయలసీమ సస్యశ్యామలం అయ్యే అవకాశం ఉంటు-ందని తెలిపారు. రాయలసీమను సస్యశ్యామలం చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

# ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

**విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలుకు నిధులు**

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్‌కు శుభవార్త చెప్పింది కేంద్ర ప్రభుత్వం.. విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుల సీఎంపీ కోసం నిధులు మంజూరు చేసింది కేంద్రం.. రెండు మెట్రో ప్రాజెక్టులకు ఇచ్చిన మొబిలిటీ- ప్లాన్ గడువు ఐదేళ్లు దాటిపోవడంతో.. తిరిగి మరోసారి ఎ÷-లాన్ రూపొందించాలని కోరింది సెంట్రల్ అర్బన్ ట్రాన్స్పోర్ట్ విభాగం.. అయితే, కేంద్రం సూచనలతో సీఎంపీ కోసం కన్సల్టెన్సీ సంస్థను -టె-ండర్ల ద్వారా ఎంపిక చేసింది ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్.. రెండు నగరాల్లో సమగ్ర మొబిలిటీ- ఎ÷-లాన్ రూపకల్పన కోసం సిస్ట్ర ఎంవీఏ సంస్థ ఎంపిక చేశారు.. విశాఖలో 84.47 లక్షలు, విజయవాడలో 81.68 లక్షలతో ఎ÷-లాన్ రూపొందించనుంది సంస్థ.. ఆయా పనుల కోసం ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేసింది సెంట్రల్ అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం.. కాగా, విశాఖ, విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం విదితమే.. విశాఖలో మొత్తంగా మూడు కారిడార్లలో ఈ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఆమోదం లభించింది.. వైజాగ్ స్టీల్ ఎ÷-లాంట్ నుంచి కొమ్మాదికి 34.4 కిలోమీటర్లు.. గురుద్వారా నుంచి ఓల్డ్ పోస్ట్ ఆఫీసుకు 5.08 కిలో మీటర్లు.. తాడిచెట్ల పాలెం నుంచి చినవాల్తేర్ 6.75 కిలోమీటర్లు.. ఈ మూడు లైన్లు ఫేజ్ 1గాను కొమ్మాది నుంచి భోగాపురం వరకు 30.67 కిలోమీటర్లు రెండవ ఫేజ్ లోనూ పూర్తి చేయడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది..



## వరుస సినిమాలలో దూసుకెళ్తున్న మీనాక్షిచౌదరి

మీనాక్షి చౌదరి.. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది.హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. మీనాక్షి చౌదరి. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది. హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. ఆ తర్వాత అడివి శేష్ సరసన 'హిట్-2'లో చేసింది. కెరీర్ బిగినింగ్ లో కాస్త స్లోగా సినిమాలు చేసిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోతుంది. కెరీర్ స్టార్టింగ్ లోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలో నటించే అవకాశం అందుకుంది. మహేష్ బాబు నటించిన గుంటూరు కారంలో నటించి మెప్పించింది. ఇవి కాక రీసెంట్ గా విశ్వక్ సేన్, వరుణ్ తేజ్, దుల్కర్ సల్మాన్ హీరోలు సినిమాల్లో నటించి మెప్పించింది. రీసెంట్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్ అందుకుంది. అలాగే కొన్ని తెలుగు సినిమాలను ఓకే చేసింది. ఇక సోషల్ మీడియా ఈ బ్యూటీ పంచుకునే ఫోటోలు కుర్రాళ్లను తెగ కవ్విస్తున్నాయి. ఇలాంటి లవర్ మనకు రావాలి అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. తన అందంతో అంతలా నెటిజన్స్ ను ఆకట్టుకుంటుంది ఈ చిన్నది.



## ఆ హీరోను దత్తత తీసుకున్న ఏఎన్నాఆర్?

టాలీవుడ్ ఇండస్ట్రీలో అక్కినేని ఫ్యామిలీకి ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. టాలీవుడ్ ఇండస్ట్రీని చెన్నై నుండి హైదరాబాద్‌కి తీసుకురావడానికి ఏఎన్ఆర్ పాత్ర ఎంతో ఉంది. టాలీవుడ్‌కి ఎన్టీఆర్, ఏఎన్ఆర్ రెండు కళ్లుగా చెప్పవచ్చు. అయితే అక్కినేని నాగేశ్వరరావు ఫ్యామిలీకి సంబంధించి నెట్టింట అనేక వార్తలు హల్‌చల్ చేస్తుంటాయి. అక్కినేని నాగేశ్వరరావుకు నాగార్జున కాకుండా ఇంకో కొడుకు, ముగ్గురు కూతుళ్లు ఉన్న విషయం తెలిసిందే. అయితే అక్కినేని నాగేశ్వరావు మరో హీరోని దత్తత తీసుకున్న విషయాన్ని శ్రీదేవి డ్రామా కంపెనీలో ఓ హీరో ప్రకటించాడు. ఇంతకు ఆ హీరో ఎవరు అనే కదా మీ డౌట్. అతను మరవరో కాదు అక్కినేని నాగేశ్వరరావు మనవడు, హీరో సుమంత్. అక్కినేని నాగేశ్వరరావు పెద్ద కూతురు సత్యవతి %-% యార్లగడ్డ సురేంద్రల కొడుకు సుమంత్ యార్లగడ్డ కాగా, సుమంత్ ని అక్కినేని నాగేశ్వరరావు దత్తత తీసుకున్న విషయాన్ని సుమంత్.. శ్రీదేవి డ్రామా కంపెనీ షోలో రివీల్ చేసి అందరికి పెద్ద షాక్ ఇచ్చాడు. తాజా ఎపిసోడ్‌కి సుమంత్ గెస్ట్ గా వచ్చారు. ఇందుకు సంబంధించిన ప్రోమో రిలీజ్ కాగా, ఈ షోలో ఫాదర్స్ గురించి ప్రస్తావన రాగా సుమంత్ మాట్లాడుతూ.. నాకు ఇద్దరు ఫాదర్స్ ఉన్నారు. నా బర్త్ ఫాదర్ సురేంద్ర కాగా, మా తాత గారు అక్కినేని నాగేశ్వర రావు గారు నన్ను దత్తత తీసుకున్నారు అని అన్నారు. ప్రాక్టికల్ గా అయితే ఆయనే నా ఫాదర్ అని తెలిపారు. ఇప్పుడు ఈ విషయం తెలియడంతో అందరు ఆశ్చర్యపోతున్నారు. కొడుకులు, కూతుళ్లు ఉన్నా సుమంత్ ని నాగేశ్వరరావు దత్తత తీసుకోవడం గొప్ప విషయం అంటూ కొందరు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. అసలు ఈ విషయంపై పూర్తి క్లారిటీ రావాలంటే ఫుల్ ఎపిసోడ్ ప్రసారం అయ్యే వరకు వేచి చూడాల్సిందే. కాగా, అక్కినేని హీరో సుమంత్.. టాలీవుడ్ సినీ పరిశ్రమలో పలు చిత్రాలు చేసి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నారు. హీరోగా ఒకప్పుడు స్టార్ స్టేటస్ ను సొంతం చేసుకొని, ఆ తర్వాత వరుస ఫ్లాప్ లు.. ఎదురవడంతో క్యారెక్టర్ ఆర్టిస్టు పాత్రలు.. చేస్తూ కెరియర్ ను ముందుకు తీసుకెళుతున్నారు. సుమంత్ ప్రేమకథ సినిమాతో హీరోగా ఎంట్రీ ఇవ్వగా ఆ తర్వాత యువకుడు, సత్యం, గౌరీ, గోదావరి, మధుమాసం, గోల్కొండ హై స్కూల్, మళ్ళీ రావా.. వంటి సూపర్ హిట్ చిత్రాలు కూడా చేశాడు.

## ఆ సినిమా ఇంకా . ఉంటే చేస్తా : షాలిలీ పాండే

'అర్జున్‌రెడ్డి' సినిమాలో కథానాయిక షాలినీ పాండే పోషించిన 'ప్రీతి' పాత్రను ఇష్టపడని ప్రేక్షకుడు ఉండడు. ఓ విధంగా ఆ సినిమా విజయంలో ఆ పాత్ర ప్రభావం చాలా ఉంది. ఆ తర్వాత మళ్లీ ఆ స్థాయి పాత్ర షాలినీకి రాలేదనే చెప్పాలి. అయితే.. రీసెంట్‌గా ఆమె 'డబ్బా కార్టెల్' వెబ్‌సిరీస్‌లో నటించారు. ఆ సిరీస్ ఓటీటీలో పెద్ద హిట్. అందులో బలమైన మహిళగా కనిపించి, ప్రశంసలందుకుంటున్నది షాలినీ పాండే. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో 'మరోసారి 'అర్జున్‌రెడ్డి' లాంటి సినిమాలో ప్రీతి తరహా పాత్ర చేయాల్సివస్తే చేస్తారా?' అని ఓ విలేకరి అడగ్గా.. 'నేను కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో చేసిన సినిమా అది. ఇప్పుడు ఆ పాత్ర గురించి ఆలోచిస్తే అమాయకంగా అనిపిస్తుంది. ఆ పాత్రను ఇంకాస్త బలంగా రాయోచ్చేమో అనుకుంటున్నా. మరోసారి ఆ తరహా పాత్ర వస్తే చేయనని చెప్పను కానీ.. దర్శకుడితో మాట్లాడి కొన్ని మార్పులు చేయించుకొని అప్పుడు చేస్తా. అంతేకాదు, అప్పటికంటే ఇప్పుడు నటిగా పరిణితి చెందాను కాబట్టి ఇంకాస్త భిన్నంగా చేయడానికి ప్రయత్నిస్తా.' అంటూ చెప్పుకొచ్చింది షాలినీ పాండే.



## శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకున్న మోహన్‌లాల్

భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామిని మలయాళ స్టార్ నటుడు మోహన్ లాల్ దర్శించుకున్నాడు. మాల ధరించిన లల్లెట్టన్ ఇరుముడి కట్టుకుని కాలినడకలో అయ్యప్ప దర్శనంకి వచ్చాడు. ఆలయంకి చేరుకున్న మోహన్‌లాల్ 18 మెట్లు ఎక్కి ఆ మణికంఠుడిని దర్శించుకున్నాడు. ఇక మోహన్ లాల్ రాకతో ఆలయ అధికారులు అతడికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మోహన్ లాల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఎల్2 ఎంపురాన్. మలయాళంలో 2019లో విడుదలై సూపర్ హిట్ అందుకున్న సినిమాకి ఈ చిత్రం సీక్వెల్‌గా వస్తుంది. నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మంజు వారియర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా హిట్టు అవ్వాలని కోరుకుంటూ మెహన్ లాల్ అయ్యప్ప దర్శనం చేసుకున్నట్లు తెలుస్తుంది.



## స్టార్ హీరో ప్రేమలో పడ్డ నిధిఅగర్వాల్

సినిమా ఇండస్ట్రీలో చాలా మంది పెళ్లి చేసుకొని కొత్త జీవితాలను ప్రారంభిస్తున్నారు. అలాగే కొంతమంది లవ్ ఎఫర్స్ తో వార్తల్లో నిలుస్తున్నారు. చాలా మంది ముద్దుగుమ్మలు ప్రేమలో తేలిపోతున్నారు. కొంతమంది బిజినెస్ మ్యాన్స్ తో ప్రేమాయణం సాగిస్తుంటే మరికొంతమంది మాత్రంతోటి నటులతో ప్రేమలో తేలిపోతున్నారు. అలాగే ఇప్పుడు ఓ క్రేజీ బ్యూటీ స్టార్ హీరోతో ప్రేమలో పడ్డట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో స్టార్ డమ్ అందుకుంటున్న ఈ బ్యూటీ.. అప్పుడే హీరోతో ప్రేమలో పడటంతో అది కూడా ఓ సీనియర్ హీరోతో ప్రేమాయణం సాగించడంతో అభిమానులు కాస్త నిరాశ వ్యక్తం చేస్తున్నారు. అమ్మడి కెరీర్ ఖతమ్ అవుతుందని కొందరు నెటిజన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకూ ఆ యంగ్ బ్యూటీ ఎవరు.? ఆమె ప్రేమించిన సీనియర్ హీరో ఎవరు.? అనేది చూద్దాం. తెలుగులో ఎంతో మంది హాట్ బ్యూటీలు ఉన్నారు. ప్రస్తుతం దూసుకుపోతున్న యంగ్ హీరోయిన్స్ వారిలో నిధి అగర్వాల్ ఒకరు. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చింది ఈ వయ్యారి భామ. ఈ ముద్దుగుమ్మ తన అందంతో కుర్రకారును కట్టిపడేసింది. అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్య హీరోగా నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది నిధి. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత అక్కినేని అఖిల్ తో మజ్ను అనే సినిమా చేసింది. ఆ సినిమా కూడా నిరాశపరిచింది. దాంతో ఈ బ్యూటీకి ఇక అవకాశాలు రావడం కష్టమే అని అనుకున్నారు అంతా.. ఆతర్వాత డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో హిట్ అందుకుంది. ఇక ఈ సినిమాలో నటనతో పాటు గ్లామర్ పరంగాను ఆకట్టుకుంది. డబుల్ ఇస్మార్ట్ సినిమాలో నిధి అందాలకు కుర్రకారు ఫిదా అయ్యారు. ఈ సినిమా హిట్ అయినా కూడా నిధికి అంతగా ఆఫర్స్ రాలేదు. మహేష్ బాబు ఫ్యామిలీ నుంచి వచ్చిన హీరో అశోక్ గల్లా నటించిన హీరో అనే సినిమా చేసింది. ఇక ఇప్పుడు ఈ భామ వరుసగా రెండు భారీ సినిమాలు చేస్తోంది. కెరీర్ ఖతం అయ్యింది అని అనుకునేలోగా ఇద్దరూ బడా స్టార్స్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. నిధి అగర్వాల్ ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న హరిహరవీరమల్లు సినిమాలో హీరోయిన్ గా చేస్తోంది. అలాగే ప్రభాస్ మారుతి దర్శకత్వంలో వస్తున్న రాజా సాబ్ సినిమాలోనూ నటిస్తుంది. అయితే నిధి అగర్వాల్ తమిళ్ హీరో శింబుతో ప్రేమలో పడిందని ఆమధ్య వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అప్పట్లో నిధి ఆ రూమర్స్ ను కొట్టిపారేసింది. ఇప్పుడు మరోసారి నిధి శింబు ప్రేమాయణం గురించి గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవలే టి నగర్‌లోని శింబు ఇంటికి మకాం మార్చినట్టు సమాచారం. ప్రస్తుతం ఇరు కుటుంబాలను ఒప్పించే పనిలో ఉన్నారట. త్వరలోనే వీరి పెళ్ళికి గ్రీన్ సిగ్నల్ వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. శింబు గతంలో ఇద్దరు ముగ్గురు హీరోయిన్స్ తో లవ్ ఎఫర్స్ నడిపిన విషయం తెలిసిందే.. అయితే శింబుని పెళ్లి చేసుకుంటే కెరీర్ క్లోజ్ అవుతుందని కొందరు ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న ప్రభుదేవ

కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ప్రముఖ డ్యాన్స్ కొరియోగ్రాఫర్, దర్శకుడు ప్రభుదేవా దర్శించుకున్నారు. బుధవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ప్రభుదేవాకు టీటీడీ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో శేష వస్త్రంతో సత్కరించారు. స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటం అందజేశారు. ఆలయం వెలుపల ప్రభు దేవాను చూసేందుకు భక్తులు ఉత్సాహం చూపించారు. ఫొటోలు, సెల్ఫీల కోసం ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com